శ్రీ

చతురచంద్రహాసము.

అయిదంకముల నాటకము.

ఇది

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే

రచియింపఁబడి

మొదటి కూర్పు 3000 ప్రతులు.

మట్టే సుబ్బారావుగారిచే

ప్రకటింపఁబడియె

రాజమహేంద్రవరము.

1922

దీనివెల 0-[illegible]-0

ఈనాటకమున వచ్చుపాత్రలు.

హేమవర్మ — కుంతలదేశపురాజు

భాగురాయణుఁడు — కుంతలదేశపుమంత్రి — (ఇతనికి దుష్టబుద్ధియనిపేరు)

గ్రిసేనుఁడు — కుంతలదేశపు సేనాని

యంతుఁడు — మాళవదేశపు రాజుచేఁ బాధింపఁబడిన బ్రాహ్మణుఁడు

సుమంతుఁడు — పుళిందదేశపుమంత్రి

మదనుఁడు — భాగురాయణుని కొడుకు

ఇంద్రదత్తుఁడు — పుళింద దేశాధిపతి

చంద్రహాసుఁడు — పుళిందాధీశునిదత్తపుత్రుఁడు — కథానాయకుఁడు

సుందరుఁడు } భాగురాయణుని సేవకులు
శౌనకుఁడు }

దారాయణుఁడు — చంద్రహాసుని కంచుకి

భీముఁడు } కుంతలపురములోని కాళికాలయరక్షకులు
భైరవుఁడు }

గాలవుఁడు — కుంతలేశ్వరుని పురోహితుఁడు

స్త్రీలు.

విషయ — భాగురాయణుని కూఁతురు — కథానాయిక

కాంచనమాల — విషయచెలికత్తె

ఇంకను కంచుకి, సేవకులు, పౌరులుమున్నగువారు వచ్చెదరు.

చతురచంద్రహాసము.

నాంది.

. కనులం జూడక యున్న నెవ్వని శుభాకారంబు, నెవ్వాని మేన్
మనకేలన్ స్పృశియింపకున్న, వినకున్న న్నీనులంబోల్చి యె
వ్వని కంఠధ్వని, విశ్వమున్ గన ననిర్వాచ్యం బౌచుండున్నవాఁ
డని తోఁచున్నది, దానికిం దొరకఁడేఁ డావేల్పు మిమ్మేలుతన్.

. గీ. విబుధకోటికి బిజ్ఞేయ విషయ మగుచు
నమిత మోహాలతా చంద్రహాస మగుచు
భువన నిర్మితి నిరుపద్ధట బుద్ధి యగుచుఁ
గాలిలు నా పరవస్తువు కాచుమిమ్ము. 2

(నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించి సభకంకఁ జూచి)

సూ—

కలమే ఖడ్గము, శాస్త్రమే దళము, విజ్ఞానంబె శౌర్యంబు గా,
వల దజ్ఞానవిరోధి మండలము చేవందాఁకి తూలించి ని
శ్చల ధర్మంబులు ధాత్రినిల్పు కవితాసామ్రాజ్య పట్టాభిషి
క్తుల, విద్వన్నృపులం దృణీకృతమహాత్మేంద్రులం గొల్చెదన్. 2

(అ౦ పుష్పాంజలిఁ జల్లి, తెరవంకఁ జూచి)

సూత్ర—మారిషా! నీవొకసారి యిటు రమ్ము.

పారిపార్శ్వకుఁడు—(ప్రవేశించి) బావా! నా కిప్పు డేమి నియోగము?

సూత్ర—ఏమినియోగ మని యడుగుచున్నావా? ఈరాత్రి మన విూరంగస్థల
రూపకప్రయోగముఁ జేయఁ దలఁచినమాట మఱచితివా?

పారి—అవలేదు. రంగస్థలమున నంతయు సిద్ధముగ నున్నది. కాని బావా!
... మవేనిఁ చిరకాలమునుండి నా మనంబును బీడించుచున్న యొకసంశ
యమ్మడిగి తీర్చుకొనవలయు నని యున్నది.

సూత్రి—ఓ భీరుఁడా! ఆగ్రహముతోఁ బని యేమి? సంశయము నుడివింపుము.

పారి—ఇదిగో వినుము. మనము వేడుక దీర్చుకొనుట, ధనమార్జించ కొందుమా? దక్క యీనాటకములవలన నేమి ప్రయోజన మున్నది?

సూత్ర—(నవ్వి) ఓ వివేకదూరుఁడా! నాటకములవలన మనవంటి వి లకు వేడుక తీరుటయే ప్రధానప్రయోజన మైనను, దీనికంటె వేయిమడుంగు లైన ప్రయోజనము మఱొకటి కలదు. అది యే దనిన, లోకులకు ధర్మము శించుటయే.

పారి—ప్రాచీనకవినిర్మితము లగు కావ్యపురాణేతిహాసములఁ జదువుకొ ధర్మములు, లోకులకు సుబోధములు గావా?

సూత్రి—కావు. ఏమనిన,

తే. గీ. అతివినోదమిశ్రితములై నపుడె గాక
మదికి నెక్కవు పట్టి ధర్మములు ప్రజకుఁ
జేసె బూసిన మ్రింగింప నౌను గాదె
చేదుమందుల నేనియు స్వాదులట్లు.

మఱియు శ్రవ్యకావ్యములకు దృశ్యప్రబంధములకుఁ గలభేద మించుక చెప్పెద

మ. శ్రోత్రానందమె చేయు శ్రోతలకు సారంబైన గానంబు, స
త్కవి నిర్మించు మహాప్రబంధము లలంకారప్రపూర్ణంబులై
చెవికి, న్మమ్మదికిం, బ్రియంబులగు; వానిన్ దృశ్యకావ్యంబు
గ్గవకు, జీవులకు, మనంబునకు, నానందంబు గల్పించెడున్.

దృశ్యప్రబంధంబులందుఁ దక్కిన కావ్యములందుఁ గనఁబడని విశేషము మఱొ అది యే దనిన,

మ. ఇల నేదేశము నందొ, యేనగరినో, యేనాఁడొ జీవించు వా
రల చారిత్రము నేఁటి కేయు మన యీరంగస్థలంబందుఁ గ
న్నులకుం గట్టునటుల్ ప్రయుక్తమగు చుండుం గావున న్దత్కథ
ఫలితార్థంబులు ముద్రితంబు లగు నేవ స్వాటుఁ జిత్తంబులన్.

పారి—బావా! యుక్తియుక్తము లగు నీవచనములచే నాసంశయమ "ఏకక్రియాద్వ్యర్థకరీ" యనునట్లు నాటకప్రయోగము నటులకు వినోద టయే గాక, జనులకు ధర్మమార్గప్రదర్శక మై యుండును. ఇంకఁ బ్రస్తు తము. మనము ప్రయోగింపఁబోవు రూపకమున పే రేమి? తద్గ్రంథకర్త నామ ధే

సూత్రి—మారిషా! కృష్ణామండలాంతర్గత పీఠపురగ్రామీణుఁడు, ధ్రమండల మండనాయమాన రాజమహేంద్రవరనగర నివాసి, యారామదాసి

...దిక బ్రాహ్మణుఁడు, ఋగ్వేది, యాశ్వలాయనసూత్రుఁడు, కాశ్యపగోత్రుఁడు, చిలక ...ర్తి కులజుండు, పేరయార్యపౌత్రుండు, రత్నమసాధ్వికి వెంకన్నశర్మకుఁ బుత్రుండు, ...రాజపండ భద్రయార్యదౌహిత్రుండు, మల్లయమనీషిశిఖామణి మేనల్లుండు, సకల సజ్జన విధేయుండు నగు లక్ష్మీనృసింహభట్టారకునిచే నభినవముగా విరచింపఁబడిన ...తురచంద్రహాసనాటకమునుఁ బ్రయోగింపఁ దలఁచుకొన్నారము.

పారి—ఓహో! ప్రచండయాదవము, ప్రసన్నయాదవము, మొదలగు బహునాటకంబుల రచియించిన కవి కాఁడా యాతఁడు?

సూత్ర—అవు నాతఁడే.

పారి—అయ్యా! పుంభావసరస్వతు లని చెప్పఁదగిన కాళిదాస, భవభూతి ప్రముఖ ప్రాచీన విద్వత్కవిచంద్రులు రచియించిన రసవంతము లగుమహానాటకము లీనాఁటి యాంధ్రకవులచే నాంధ్రీకరింపఁబడి యుండగా, వానియం దేదే నొక్కటి ప్రయోగింపక మీ రీకవి నిర్మితమైన యభినవరూపకము నే యాడఁదలఁచుటకుఁ గారణమేమి?

సూత్ర—మారిషా! నీ ప్రశ్నమున కుత్తరము లేకపోలేదు.

తే. గీ. కాళిదాసాది గీర్వాణకవులు దృశ్య
కావ్యములఁ దొల్లి స్వకపోల కల్పితముగ
నల్లి రేకాని యేమూల మనుసరించి
వారు భాషాంతరమ్ములు పరపిరయ్య. 7

పారి—ఆమహాకవు లట్లే యీనాఁటి కవులును స్వకపోలకల్పితముగ దృశ్యప్రబంధములు నిర్మించియున్నా రనియా నీ వనుచున్నావు? జాజిపూవునకు గన్నేరు...కు భేదముండదా? ఈనాఁటివా రిట్లో యవస్థలఁబడి గ్రంథముల వ్రాసి రని... పురాతనకవికృతులయందలి సందర్భశుద్ధి, కల్పనాచమత్కృతి, శబ్దసౌష్ఠవము మున్నగు ఉత్తమగుణము లధునాతనప్రబంధముల నుండునా?

సూత్ర—ఉండవచ్చు, మానవచ్చు, దానికేమి. ప్రస్తుత మీవిషయము సిద్ధాంతీకరించుటకు లే వనియే యొప్పుకొందును. అయినను లోకమున కిట్టిగ్రంథములుం గూడ నుండవలయును. ఎట్లన్న,

తే. గీ. అధిక మతిమంతు లాకృతు లధిగమింత్రు
అల్పమేధావు లీకృతు లాదరింత్రు

చతురచంద్రహాసము.

అంటుమామిళ్ళు ధనవంతు లారగింప
జీడిమామిళ్లు పేద భక్షించుఁగాదె.

పారి—సరే. నీ వాదము నే నొప్పుకొంటిని. అప్రస్తుతవిషయసముద్రంబు బడి మన మిఁకఁ పురముం గొట్టుకొనిపోవుచుఁ బ్రకృతమును విడుచుచున్నాము. చ చంద్రహాస రూపకమువలన లోకమునకు వెల్లడి యగునీతులు ధర్మములు వినఁగ మన్నాఁడను.

సూత్ర—ఈకథార్ణవమునం దట్టినీతిరత్నము లనేకములు గలవు. చూడుఁ.

శా. స్వామిద్రోహము లోఁ దలంచుకొని యీర్ష్యాదురాగ్రహావిష్టుఁ డై,
నేమం బేమియు లేక కోరికలకు, న్నింద్యక్రియారంభుఁ డై
వ్యామోహంబున సాధులం జెఱుపఁగా యత్నించు క్రూరుం, డెదన్
బాము ల్పొందుచు దుష్టబుద్ధి పగిది న్నాశంబు నొందుం దుదిన్.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

చతురచంద్రహాసము

ప్రథమాంకము.

కుంతలపురము — మంత్రిమందిరము.

[అప్పుడు మంత్రి ప్రవేశించుచున్నాఁడు.]

మంత్రి — (తనలో) రాజోపజీవులలో మంత్రియే సర్వోత్కృష్టుఁడు. ఏలయన-

తే. గీ. మకుట మూఁదల నిడఁడన్న మాటెకాని
కనకసింహాసనము నెక్కఁ డనుటె కాని
సచివుఁడే యేలుచుండును క్ష్మాతలంబు
రాజు గుడిలోని మూల విరాట్టువోలు. 1

మంత్రులో, యర్చకులట్లు కోట లనియెడి కోవెలలందు నరదేవులను మంత్రతంత్ర ...ల బంధించి, కాలోచితముగఁ గార్యనివేదనము చేయుచు, నిత్యోత్సవంబులు, ...పభోగంబులు, కైంకర్యంబులు యథాసమయముగ నెఱపుచుఁ దత్ప్రసాదం స్వీకరించి, సకలైశ్వర్యంబులు వానితో సమానముగఁ దా రనుభవించుచుందురు. ...భావించుటకుఁ గారణ మేమన, రాజు,

తే. గీ. సోగకన్దోయి గల్గియుఁ జూడలేఁడు
వెడద వీనులు గల్గియు వినఁగలేఁడు
చేతులుండియు నొకపని చేయలేఁడు
పలుక నేర్చియు స్వేచ్ఛమై పలుకలేఁడు. 2

...యు, నాత్మగౌరవగోపనంబు నెపంబున,

చ. ధరణి విభుండు భూప్రజకు దర్శన మీయఁడు జాలకింపఁడే
మెయి, నిజకార్యనిశ్చయము మోపు నమాత్యుని మీఁద, మంత్రియే
నరపతికన్ను, వాఁడె జననాథునకుం జెవి, వాఁడె ధారుణీ
శ్వరుని భుజంబు, వాఁడె క్షితిపాలు శిరస్సు, మనస్సు నాతఁడే. 3

ఇంత మహాధికారము చేతనున్న దని యమాత్యుఁడు సైతము గర్వింపవలసినపని ఏలయన, సేవకుఁ డెప్పటికిని సేవకుఁడే. నృపాల మేఘంబులు కరుణాపాంగ వి ర్షంబు లెప్పుడు కురియ నప్పుడ మంత్రుల యధికారసస్యంబు జీవనరహితమై పోవు. వేయేల,

తే. గీ. సిరులఁ దుల తూఁగుచుండియు సేవకుండు
నృపుని బిట్టల్క కగ్గమై నిలుచు నేని
బెడును బూవులఁ గాయలఁ జెలఁగుచుండి
పిడుగుపాటున దగ్ధమౌ వృక్షమట్లు.

పూర్వపుణ్యవశమున నే నింతవఱకు రాజానుగ్రహంబునకుఁ బాత్రుఁడ నై నాశాస యాతని శాసనంబుగ, నామాట వాని మాటగ, మెలంగుచుంటి. ఎట్లు మెల నేను సేవకుఁడనే గదా! ఆనృపుని కనుసన్నల మెలఁగకలసినవాఁడనే గదా! గీచినగీటు దాటఁగూడనివాఁడనే కదా! హా! యెంతకష్టము. నిరంకుశ చం నుండ నై, యకుంఠిత ప్రజ్ఞానిలయుండ నై, భార్గవాంగిరస నీతికోవిదుండ నై, మాన మనీషా బలసంపన్నుండ నై, దిగంతవిశ్రాంతకీర్తి నైన నేను దుర్బలుండు దగ్ధుండు నగు నీరాజున కనుజీవుఁడనై బ్రతుకవలసివచ్చెఁ గదా. దీనికేమి? ఇంతె విశేష మనోవేదనకుం గారణము వేఱొండు గలదు.

మ. జనపాలాగ్రణి దర్శనంబుఁ బడయన్ సామంత-భూపాలకుల్
ధనము ల్లక్షలు కప్పము ల్గొనుచు రాఁ దత్సన్నిధి న్నేభయం
బునఁ జేదోయి మొగిడ్చి పేదలగు చూపు ల్జూచుచున్నిల్తుఁ గొ
ల్వున, నాసైన్యమె చాలు నాదు హృదయంబు న్గాల్పఁ జిచ్చుంబలె

కావున నిప్పటియట్లు పేరునకు మాత్రమె కాక సర్వవిధంబులఁ బ్రయత్నించి యీ దేశంబునకు నేను నిక్కమగు రాజుం గాఁగలతును.

ఆ. వె. నా మనోరథంబు నవరత్న మకుటంబు
నా చిరాభిలాష రాచఱికము
నాదు గమ్యభూమి నరనాయకునిగద్దె
నాకు మోక్షపదము లోకజయము.

మ. అతఁడే ధన్యుఁ డతండె పూరుషుఁడు పుణ్యాత్ముం డతండే యగుక్
క్షితి నెవ్వాఁడు కిరీటమూని తలపై, సింహాసనం బెక్కి, త
చ్చతురంభోనిధి మేఖలావలయిత క్ష్మామండలీపాలనా
యతభాగ్యస్ఫురుఁడై నృపుల్గొలువ హర్షాంభోధి నోలాడునో.

యదృష్టము నాకు లభించునే? నాకుటుంబము కుంతలరాజకుటుంబ మగునే? లు కైవారములు సేయ, మాగధులు వంశకీర్తనలు సలుప, వైతాళికులు కాల్యకృత్య ము విజ్ఞాపింప, ప్రగ్గడలు రాజకార్యములు నివేదింప, రాయబారులు వినయమున శము తెలియఁగింప, శ్రీమంతు లగుసామంతులు పాదాక్రాంతులై కొలువ, వేత్ర లు సాహోనినాదములతోఁ బరాకులు తెలుప, కొండవ యాఖండలుండునుంబోలె డిగద్దియ నెక్కి నిండుకొలువుండు భాగ్యము నాకుఁగాని నాకుమారుఁ డగుమదను గాని పట్టునే? ఏల పట్టక యుండును? కార్యములు ప్రయత్నసాధ్యములు.

తే. గీ. పురుషకారంబె చెలి ఫలంబులకు నెల్ల
పురుషకారంబె సిద్ధికి మొదటివిత్తు
పురుషకారంబె దైవంబు భూతలమునఁ
బురుషకారంబె కల్పించుఁ బూర్ణజయము. 8

షకారంబునందు దృఢవిశ్వాసముఁ గలవాఁడనగుటచేఁ గాదె పదునాలుగేండ్లక్రిందట శులు దిక్కుమాలిన యొక చక్కని కుఱ్ఱనిఁ గాంచి యతఁడు చక్రవర్తిలక్షణ ఁ డనియుఁ, దప్పక కుంతలంబున కధీశ్వరుఁ డగుననియుఁ జెప్ప నే నది పక నామార్గంబు నిష్కంటకము గావింపఁ దలంచి నరహంతకులఁ బిలిచి యా నికి నాఁటిరాత్రియే యమలోకవాససౌఖ్య మిప్పించితిని. నాటంగోలె నే నీవ్యవ ంబునం దగిలియుంటి. అదను నిమిత్తము వెదకుచుంటి. ఇంకఁ బ్రతీక్షించిన ము లేదు. రాజ్య మెట్లయిన గ్రహింపవలయు. ఏమి యుపాయము?

ఉ. చంపుదునా నృపాలకునిఁ? జంపితినా ప్రజ పైపవీపనిక్
జంపక యున్న రాజ్యరమ నా వశవర్తిని యౌట యెట్లు? ఆఁ!
చంపకగంధి యున్నయది చంపకనామక రాజపుత్రి, నే
నెంపెసలార నయ్యువిదఁ బెండిలి సేయుదు నాదుపట్టికిన్. 9

నకుఁ బుత్రసంతానము లేమింజేసి యీభూపాలుని పరోక్షమున నాపుత్రుఁడు లంబునకు రా జగును. కాని, రాజు చంపకను నా కుమారున కిచ్చి వివాహము యునా? దానికిం దగిన యెత్తులు నే పన్నఁజాలనా? జయంత సదృశుఁ డగు నా నునికన్న మంచి యల్లుఁ డీరాజునకు లభించునా?

[అప్పుడు కంచుకి ప్రవేశించుచున్నాఁడు.]

కంచు — దేవా! మాళవేంద్రుని పురోహితుఁ డగుజయంతుఁడు మీ దర్శనమును చున్నాఁడు.

మంత్రి—తత్క్షణము ప్రవేశపెట్టుము.

[అంతట జయంతుఁ డను బ్రాహ్మణుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

జయం—జయతు జయతు మహామంత్రీ.

మంత్రి—అనూచానున కభివాదము సేయుచున్నాఁడను.

జయం—మనోరథము సిద్ధించుఁగాక!

మంత్రి—దేవా! మీ పాదధూళిచే నాగృహమును పావనము చేయించి విశేషము వినఁగోరుచున్నాఁడను.

జయం—అమాత్యశేఖరా! అవధారు. మాళవేంద్రునకు వసంత, సల సమానసుందరుఁ డగు నందనుఁడు కలఁడు. అతఁ డిప్పుడు సంప్రాప్తయౌవనుఁ డ చేసి జనకుఁడు వాని గృహస్థాశ్రమంబునఁ బ్రవేశపెట్టం దలంచి యనురూపల ధన్య లగు కన్యలనిమిత్తము వెదకి యెందునుం గానక, మీ రాజునకు భువనమోహిని చంపక యను కూఁతురు కలదని విని యామెం దనకుమారుని కిప్పింపు మని నిన్ను నన్నుం బనిచె. ఇదె నా సందేశార్థము.

మంత్రి—(తనలో) ఆలస్యమున నన్యథీయము విషమగు నన్నలోకోక్తి య మగుచున్నదే. నా యుపేక్షకతమున రాజకన్య పరాధీన యగు నని తోఁచుచు అయినను బ్రస్తుతము కార్య మెంతవఱకు పాకమ్ము దప్పినదో కనుఁగొనియెద. (ప్ర ముగా) ఆర్యా! మీరు మహారాజుగారి దర్శనము చేసి వచ్చిరా?

జయం—లేదు. ముందె మిముఁ జూడ వచ్చితిని. ప్రథమమున సరుణదర్శనమ బిదప నినదర్శనము కదా.

మంత్రి—(తనలో) అదృష్టమా! నీవు నన్నిప్పటికి విడువలేదు. (నిట్టూ విడిచి) (ప్రకాశముగా) ఓమహీదేవ! నేను మిక్కిలి మందభాగ్యుఁడను. ఏమన

మ. సరిగానున్నది యున్నటు ల్పలుక రాజద్రోహినై పోదు, ట
క్కరినై నే నసృతంబు వల్కు చెడ లోకద్రోహినై పోదు, పా
మరుఁ డట్లూరక యుండునన్న నపు డాత్మద్రోహినై పోదు హా!
నరుఁ డంతఃకరణానువర్తి యయి యుండంజాలఁ డీ ధారుణిన్.

జయం—(ఆశ్చర్యముతో) అయ్యా! మీపలుకుల కర్థము తెలియకున్నది. ఇ విషాదమున కెడ మే మున్నది?

మంత్రి—అదృష్టహీనురా లగు మా రాజకన్యను మీ యువరాజు నిమిత్త గుటయే నాకు విషాదహేతువు.

జయం—(తెల్లబోయి) ఏమి? అదృష్టహీనురాలా?

తే. గీ. చక్కఁదన మున్నదఁట నెఱజాణతనము
కరము గలదఁట ; కలదఁట కల్కితనము
మంత్రి—ఎన్నితనము లుండిన మన కేమిఫలము
తలిరుఁబోఁడికి నైదువతనము కొఱఁత. 11

జయం—కటకటా! ఎంతకష్టము. ఈబాలిక సర్వమంగళ యని లోకు లనుచున్నారు.

మంత్రి—జనవాక్యమునకు సత్యమునకుఁ జాల దవ్వు. మాళవేంద్రుఁడు నాకుఁ ...ప్తుఁడు కావున వాని మేలుగోరి నేను సత్య మెఱింగించుచున్నాను. ఈబాలిక ...వాహిత యైన మూఁడు నెలలకు భర్తకు గొప్పగండము గల దని జ్యోతిషికులు నాకుఁ జెప్పిరి. ఈరహస్యము మీరాజునకుం దక్కఁ దదితరుల కెఱిఁగింపవలదు. ఎఱింగించిన నాతలమీఁదికి వచ్చును. మిత్రుని క్షేమ మెదఁగోరి నేను శిరచ్ఛేదమునకైన నొప్పుకొంటి.

జయం—(లేచి మంత్రిచేతులు పట్టుకొని) అమాత్యశేఖరా! నీవు మాపాలిఁటి ...బవు. మారాజునకు నీవు పుత్రభిక్షము పెట్టితివి. ఈరహస్యము మేము బయలు ...ము. నీ మేలు మఱవము. నాకు సెల వొసంగుము.

మంత్రి—మాళవేంద్రునకు నా వందనములఁ దెల్పుము. నా నమోవాకము ...ంపుము.

జయం—కల్యాణమస్తు. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

మంత్రి—(తనలో) నా మంత్రశక్తిచేత రాజకన్యకకు వచ్చిన మంచి సంబంధ...ల న్నిటి నిత్తెఱంగుననే చెడఁగొట్టెద. అంతట రాజు తనకుమారిక కనుకూల...ఁడు లభింపమింజేసి యామె నెట్టకేలకు నాకుమారునకే యిచ్చి వివాహముఁ జేసి...కలదు. లేదా యావజ్జీవ మామెను బ్రహ్మచారిణిగా నుంచవలయును.

[అప్పుడు కంచుకి ప్రవేశించుచున్నాఁడు.]

కంచు—దేవా! పుళిందరాజగు ఇంద్రదత్తుని వద్దనుండి సుమంతుఁడు వచ్చి యున్నాఁడు.

మంత్రి—సత్వరము రానిమ్ము.

కంచు—చిత్తము. (అని నిష్క్రమించును. అంతట సుమంతుఁడు ప్రవేశించు చున్నాఁడు.)

సుమం—(తనలో) మహాసముద్రముల గాంభీర్యమైన తెలియఁగ వచ్చును కాని, ...ంత్రుల హృదయమర్మముల నెఱుఁగరాదు. ఏమనిన,

తే. గీ. తరచి మనసొక్క విషయంబుఁ దలఁచు చుండఁ
బైకి నొక రహస్యవిషయంబుఁ బలుకుచుండుఁ
గ్రూరవక్రసంకలిత సరోవరములు
గడ్డఁ గప్పిన నూతులుఁ గద సచివులు.

అం దితఁ డలోకసామాన్య ప్రజ్ఞానిలయుండు. నీరు పల్లమునకుఁ బాఱు తె[illegible] నీయన బుద్ధి కౌటిల్యము మీఁదికి నవలీలం బోవు. అందుచేతనే గదా యీతనికి [illegible] మునుఁ దల్లిదండ్రులు పెట్టిన భాగురాయణ నామము మఱచి లోకులు దుష్టబుద్ధి [illegible] వ్యవహరించుచున్నారు. ఈతనియం దీనామము సార్థకము. ఎట్లన,

క. మాటలు తేనియ తేటలు
పాటిలు చెయిదములు పిడుగు పాటు, లితనితోఁ
గూటములు పులులతోఁ జెర
లాటలు, ఫణితోడి ముద్దు లాటలు దలఁపఁగ.

ఈతని దర్శనము చేసిన శోకబాధ. చేయకున్న శోకబాధ. అయినను మహా[illegible] నియోగమగుటచే నీకానుకలు సమర్పించి వచ్చెద. (అని సమీపించి ప్రకాశము[illegible] అమాత్యశేఖరా ! జయము జయము.

మంత్రి—(చూచి) ఓహో ! సుమంతుఁడా ? ఇటు గూర్చుండుము. నావి[illegible] నకుఁ జాలిందునకు సేమమా ?

సుమం—మీ యనుగ్రహమువలన.

మంత్రి—పులిందుఁ డిప్పు డేమినిమిత్తము నిన్ను మాకడ కంపెను ?

సుమం—మనోగతమైన దన కృతజ్ఞతను సాకారము చేసి మహారాజున[illegible] మీకును సమర్పింపు మని నన్నుం బుత్తెంచె. ఇవి రూపవంతములయిన యాతని [illegible] విశ్వాసములు. (అని యొకముత్యాలహారము, నొక రత్నహారము నిచ్చుచున్నాఁడు.)

మంత్రి—(పుచ్చుకొని) సుమంతా ! చంద్రదత్తుఁడు నాయెడఁ జూపిన గౌ[illegible] మునకు నే నేమియుఁ బ్రత్యుపకారముఁ జేయఁజాలను. అయినను,

తే. గీ. సహృదయుం డైన మీ ఱేని సుహృదయత్వ
మాకృతినిఁ దాల్చె ననవొప్పు హారములను
బ్రాణము పూర్వకముగ నాతఁ డిచ్చెఁ గాన
బ్రాణము సన్నిధి ధరియింతు నెల్లయప్పుడు.

సుమం—దేవా! ఇవియే గావు. ఆకావడి పెట్టెలలో నున్న యమూల్యవస్తువు
లు మీ నిమిత్తము తెచ్చిన కానుకలే. చిత్తగింతురు గాక.

మంత్రి—అవి మధ్యాహ్నము చూడవచ్చును. మహారాజుగారిని సందర్శిం
?

సుమం—కానుక లర్పించి యిప్పుడే రాజసన్నిధినుండి వచ్చినాఁడను.

మంత్రి—మంచిపనిఁ జేసితివి. కాని, సుమంతా! పులిందుఁ డేఁటేఁటఁ గుంత
లకు సమర్పింపవలసిన కప్పమే సరిగ నీయఁజాలకుండువాఁడు గదా యిప్పు డీ
ధనసంచయంబు లెట్లు లభించినవి?

సుమం—(తనలో) అయ్యో! ఈతఁడు విషమప్రశ్నల నడుగ నారంభించి
. మిత్రుఁ డని చెప్పరాదు. శత్రుఁ డని చెప్పకుండరాదు. అయిన నిట్లు చెప్పెద.
శముగా) దేవా! కలరుగదా కుంతలరాజ్యలక్ష్మికిఁ బ్రక్కలో బల్లెములట్లు
పల్లెలలో వసించు నాటవికు లగుకిరాతపతులు. ఆదురాత్ములు నీటిలోని మొసళ్ల
స్థానపుబలిమిచేతఁ గుంతలరాజసైన్యంబుల కజేయులై యింతకాలమునుండి
భూములకుఁ జాలసారు లుపద్రవకరు లగుట ప్రాఁతకథయే గదా. అపస్వతీయు
రు విశృంఖలవృత్తిం జెలరేగి మనసీమల నున్న పల్లియల జనంబుల గోధనంబుల
చి గృహములఁ బరశురామప్రీతిఁ గావించి లోకకంటకు లైరి. అది కారణం
బులిందరాజు నిజసైన్యంబులఁ బంపి యాగుండెగుల కండకావర మడంచి వారు
ద్ద హరించిన రత్నకనకవస్తు వాహనంబులఁ గైకొని స్వామి యగుకుంతలేశ్వరు
మాకు సాధనంబులె కానుకలుగాఁ బంచె.

మంత్రి—మేలు పులిందా! మేలు. నీకావించిన సాహసకృత్యము నీకానుకల
నెక్కుడు విలువ గలది. నీవిజయము మాకుం బ్రియము; మనయోధయులకు
రము; లోకోపకారము. సుమంతా! ఈఘనకార్యమును గుఱించి మీరాజును
కరించుటకు నే నొకసారి చందనావతికి రావలె నని యున్నది.

సుమం—(తనలో) ఈతని రాక మృత్యుదేవతాప్రవేశము గదా. ఇది సాగక
గాక. (ప్రకాశముగా) దేవా! పులిందుఁ డనుగ్రహింపఁబడును.

మంత్రి—సుమంతా! ఎంతధన మార్జించిన నేమి? ఎన్ని వైభవములున్న నేమి?
ము, పులిందునకు సంతానము లేదుకదా!

సుమం—దేవరవారు వినియుండలేదు కాఁబోలును. మారాజునకుఁ గుమారుఁడు
ను. ఈధన సంచయము లాకుమారుని బాహుబలార్జితములే.

మంత్రి—(ఆశ్చర్యముతో) ఏమి? కుమారుఁడు కలఁడా? ఎంతవయసువా
డే నెన్నఁ డెఱుఁగనే.

సుమం—పదునెనిమిదేండ్ల ప్రాయము కలవాఁడు.

మంత్రి—పదునెనిమిదేండ్లవాఁడా? పదునైదేండ్లక్రిందట నేను చందనా
బోయినపుడు మీరాజు సంతానహీనతకు నాకడ నిట్టువగచెను. ఇంతలో మీ
మేధావినీదేవి గొడ్డువీఁగి యొక్కసారి నాలుగేండ్లకొడుకును గనెనా యేమి?

సుమం—దేవా! అతఁడు కన్నకుమారుఁడు కాఁడు.

మంత్రి—ఔరసుఁడు కానిచో దత్తుఁడా? మీరాజు జ్ఞాతులలో దత్తుఁ
దగిన కుఱ్ఱఁడు లేఁడే?

సుమం—దత్తుఁడును గాఁడు.

మంత్రి—(నిందాగర్భముగా) అట్లయిన మీ రాకుమారరత్న మేవంశ
ముద్భవించెను? ఆకాశమునుండి యూడిపడెనా? భూమిలో మొలచెనా?

సుమం—అర్ధరాత్రమున నరణ్యములో దొరకెను.

మంత్రి—(సాక్షేపముగా) అర్ధరాత్రిమున, నరణ్యమున దొరకెనా? పా
మీకొఱ కాబాలుఁ డడవిలోఁ గనిపెట్టుకొని యుండెఁ గాఁబోలు. ఇది నమ్మద
యే చెప్పుచుంటివా?

సుమం—దేవా! ఇది సత్యము. మీ సమక్షమున నేఱు మనవిఁ జేయఁగల

మంత్రి—సత్యమే? సత్యమే? బాలకుఁడు దొరకి యెంతకాల మయినది

సుమం—పదునాలుగేండ్లయినది.

మంత్రి—(తనలో) వెనుక నే నాకుఱ్ఱనిఁ జంపఁబంపి యెంతకాలమయి
దునో? పదునాలుగేండ్లు కాలేదా? వాఁడు వీఁడయి యుండునా?

ఆ. వె. నమ్ముఁదగినబంట్లు నాపంపు ఘాతుకుల్
చెల్లియుండు నాఁటి చెనఁటికుఱ్ఱ
డైన నేమొకాని యనుమాన మదియుంచె
నిర్మల మ్మగునాడు నెమ్మనమున.

(ప్రకాశముగా) సుమంతా! దొరకినప్పుడు బాలుఁ డెంతవయసువాఁడు?

సుమం—నాలుగైదేండ్లవాఁడు.

మంత్రి—(తనలో) అప్పటికి వాఁడుఁగూడ నంతవయసువాఁడే కాఁ
మనసా! కలవరము నొందకుము. కథలఁ బోలినకథలు లోకమున నుండకపోవు. (ప్ర
శముగా) సుమంతా! అప్పుడు బాలుఁ డేస్థితిలో నుండెను? మీ కెట్లు దొరకెను?

సుమం—(తనలో) మారాజునకుఁ గుమారుఁడు దొరకఁడని విన్నది మొదలు శోకా
క్రాంతుఁడు కళవళము నొందుచున్నట్లు కనఁబడుచున్నాఁడు. మొగము వివర్ణమై
న నే మగునో కదా ! (అని ప్రకాశముగా) దేవా ! మారాజు వేఁట ముగించి
మున సపరివారంబుగ గుడారముల విడిసియుండ నడిరేయి జాలిఁగొలుపునట్టి
ని యేడుపు వినఁబడెను. అది విని యాయన కాగడాలు వేయించుకొని యాయి
న్న వైపునకుం జని కాగడాల వెలుఁగునకు వెలుఁగొసంగు దేదీప్యమానప్రభ
డిన మాటల కుత్తరంబైన నొసఁగలేని లేఁతప్రాయముతో, తనమేని నెత్తుటం
మున్న బాలునిఁ గాంచి యేమి ఘాత జరుగునో యని పరీక్షింప, మతిలేని బ్రహ్మ
వాని యలోకసామాన్యలావణ్యమునకుఁ దగనట్లు చేసిన యెడమకాలి యాఱవ
డాపరిహారార్థము పోలె ఖండింపఁబడిన ట్లూహింపనయ్యె.

మంత్రి—నఱకఁబడిన వ్రేలచ్చట నుండెనా ?

సుమం—పరిజనులు వెదకిరి గాని కానఁబడలేదు.

మంత్రి—(తనలో) అదురాత్ములు నా కానవాలుగఁ జూపినవ్రే లదియే
లు. నా తలఁచిన పనియై యుండదు. (ప్రకాశముగా) కథ మిక్కిలి చిత్రముగ
చేఁ దరిచి యడుగుచున్నాఁడను. అనంతర మేమి జరిగినది ?

సుమం—దేవా ! చిత్తగింపుఁడు. మారాజు సంతానహీనుం డగుటంజేసి ముద్దులు
ట్టు నక్కుమారుఁ గాంచి, పెన్నిధిఁగన్న పేదవడువున సంతసించి మఱునాఁడు
పతికిం బోయి యబ్బాలకునిఁ బెంచుకొనఁ దలఁచి జ్యోతిషికులకుఁ జూప
ప్రమాణ శుభలక్షణంబులఁ బరికించి వా రిట్లనిరి.

ఉ. “ అన్నియు రాజచిహ్నములె, యన్నియు మంగళ లక్షణంబులే
యన్నియు సుందరాంగములె, యన్నిటిమాటకు నేమికాని యా
కన్నులకే కరించి సిరి కాఁపురముండును వీని యింట నీ
చిన్నికుమారుఁ డీశు కృపచే ధరణీతలమెల్ల నేలెడుఁ జా.” 16

మంత్రి—(తనలో) ఈశు కృపచే ధరణీతల మెల్ల నేలునా ? అర్జునిఁ గూర్చి
వొల్లి యీవిధంబుననే జ్యోతిషికులు నా కెఱిఁగించిరి కదా—ఎవ నీ సామ్య
ఱకు వచ్చునో చూచెదము. (ప్రకాశముగా) సుమంతా ! అనంతర మే మైనది ?

సుమం—అనంతరము చంద్రదత్తభూపాలుఁడు వానికిఁ జంద్రహాసుఁ డని నామ
ఁ జేసి మేధావినీ దేవి కిచ్చి పెంచు మని చెప్పి నాఁటంగోలె నాతఁడే తనయుం
న్వాఁ దలఁచి, వానినె యువరాజుం జేసి, యెల్లవిద్యల నేర్పించి పుత్రవిన్యస్త
రుఁడై సుఖంబున నున్నాఁడు.

మంత్రి—యువరాజు పరిపాలనమున దేశ మె ట్లున్నది?

సుమం—ఇట్లున్నది—

ఆ. వె. నడుచు ధర్మ మిపుడు నాల్గుపాదములను
గాటకములు పూర్వకాల కథలు
జారచోర భీతి శబ్దావశేషంబు
స్వప్నగతము లీతిబాధ లచట.

దేవా! వేయేల? చంద్రహాసుఁడు జనులచే నిట్లు పరిగణింపఁ బడుచున్నాఁడు.

తే. గీ. ఆలమునయందు నభినవ శూలపాణి
సాధురక్షణ రెండవ చక్రపాణి
వైభవమ్మున మానవ వజ్రపాణి
ధర్మపరత మధ్యమలోక దండపాణి.

మంత్రి—(తనలో) అబ్బా! ఈస్తోత్రము వినఁజాలకున్నాఁడను. ఈతని కులు నూదు లట్లు నాకుఁ గర్ణకఠోరము లగుచున్నవి. ఇతని నింకఁ జంపివేయవల (అని ప్రకాశముగా) సుమంతా! చంద్రదత్తుని దయను నేను మఱవఁజాల ననుము. పుత్త్రిని ప్రజ్ఞావిశేషమునకు నేనును మహానందభరితుఁడ నైతి ననుము. అచిరకా వచ్చి తన యానందమున సగబాలు పంచుకొని యనుభవింతు ననుము. నీ వింకఁ జ

సుమం—మహాప్రసాదము. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

మంత్రి—(తనలో) ఏమీ? ఆకుమారుఁ డర్ధరాత్రమున నరణ్యమున లభించె నాలు గైదేండ్లవయసా? ఆఱువ్రేలు గలిగఁబడి యుండెనా? కథలకుఁ బోలిక లోకమున నుండవచ్చును గాని యిన్ని సామాన్యలక్షణము లుండుట యరిది. నేను ఘాతుకులచేతి కిచ్చి చంపఁబంపిన డింభకుఁడుగూడ నాలు గైదేండ్ల యీడువాఁడ చేతను, నృశంసకులు వాని నర్ధరాత్రమున నరణ్యమునకుఁ గొంపోవుటచేతను, బా డెగటార్చినందున కానవాలుగ ఘాతుకు లొకచిన్నవ్రేలు దెచ్చి నాకుఁ జూపుట ఖండితాంగుళి కానఁబడ లే దని సుమంతుఁడు పలుకుటచేతను, బుడుతని రూప విలాసంబులం బరికించి నాజ్యోతిషికు లెట్లు పలికిరో చంద్రదత్తుని కార్తాంతికులు నట్లే వచియించుటచేతను, సర్వవిధముల వాఁడు వీఁడయి యుండవచ్చు నని తో చున్నది. నీతిబాహ్యు లగుహంతకులచేత నేను వంచింపఁబడి యుండవచ్చును.

తే. గీ. నాలుగు వరాల లంచంబు నాకడఁ దిని
రేయి పసిబిడ్డ నుత్తుకఁ గోయఁదలఁచు

హంత్ర్పకులమున నీతుల కాసపడుట
వేఁపకాయలలోఁ దీపు వెదకికొనుట. 19

…నోరులకై ఘాతఁజేయువాని చేయి, యది దాల్బ్రకత్తి, తుల్యగుణవంత
…మన,

…. ఎవ రేమి ఘాతఁదలఁచిన
నవి పనిముల్లై యొనర్చు నాఘాత ; నెఱుం
గవు గద యంతఃకరణ
పరివృత్తి, మొదలె యెఱుఁగవు కృపాక్రోధములన్. 20

…డేమాయె. నాఁటి హంతలు కృపాళురై వానిని బ్రతికించిన బ్రతికింతురు
…జ్యోతిషికులు గ్రహచారంబులు గణియించి, ఫలంబులు గుణియించి యఖండ
…లాధిపత్యము వానికిఁ బ్రాపించు నని ధ్రువముగ వక్కాణించిన వక్కాణింతురు
…రు వక్కాణించుటయే కాదు. బ్రహ్మదేవుండు వాని లలాటభాగంబున విస్పష్టం
…ఁ డదృష్టవంతుం డని మూఁడుబంతులఁ దీర్చి వ్రాసిన వ్రాఁతయుఁగాక. నిజముగ
…హాసుండు నాఁటి బుడుతఁడే యైనపక్షమున విశ్వామిత్రుండునుం బోలె సఘట
…సమర్థుండై, రాజనీతినైపుణీ తృణీకృత శుక్రుండైన యీకుంతల రాజమంత్రి,
…ప వ్యర్థమగునట్లు, జ్యోతిషికుల మాటలు నిష్ఫలము లగునట్లు, బ్రహ్మవ్రాఁత
…మగునట్లు రహస్యోపాయంబున వానిం దుదముట్టించి తీరును. ఆకుఱ్ఱని మొగముఁ
…న నాహృదయము తత్తరపడుచున్నది. ఇప్పుడే మహారాజువద్దకుఁ బోయి
…ంకఁ గల్పించుకొని చందనావతి కరిగెద.

(అప్పుడు కంచుకి ప్రవేశించుచున్నాఁడు.)

…ంచు—దేవా ! మహారాజుగారు మిమ్ముం జూడఁగోరుచున్నారు.

…మంత్రి—(తనలో) రాజాజ్ఞయు నాతలంపును సమకూడినవి. ఇది శుభ నిమి
…(పైకి) ఇదె వచ్చుచున్నాఁడను. (ఇద్దఱు నిష్క్రమించుచున్నారు.)

…మందిరమునఁ గుంతలరాజగు హేమవర్మయుఁ, గాశ్మీరరాజపురోహితుం డగు
దేవశర్మయుఁ బీఠములమీఁదఁ గూర్చుండి ప్రవేశింతురు.]

…హేమ—ఆర్యా ! దేవశర్మా ! కాశ్మీరరాజునకుఁ గుమారు లెందఱు ?

…దేవ—హేమవర్మమహారాజా ! సింహదేవుఁ డొక్కఁడే.

(అప్పుడు కంచుకి ప్రవేశించి)

…ంచు—జయము జయము దేవా ! మంత్రిగారు దర్శనమును కోరుచున్నారు.

హేమ—సత్వరము ప్రవేశపెట్టుము.

కంచు—చిత్తము. (అని నిష్క్రమింప మంత్రి ప్రవేశించును.)

మంత్రి—జయము జయము మహారాజా! (అని పీఠముపయిఁ గూర్చు

హేమ—భాగురాయణా! ఆహితాగ్ని యగునీమహాత్ముఁడు
పురోహితుఁడు దేవశర్మ. అన్నపునికుమారుఁ డగుసింహదేవునకు మన చం
నిమ్మని యడుగ వచ్చె.

మంత్రి—(తనలో) ఆహా! మరల నొక గడ్డుపని వచ్చినదిగదా. వచ్చి
ఈయంతరాయములెల్ల నాబుద్ధిసువర్ణము మేలిమిఁ జూపఁదగిన గీటురాళ్లు.
ముగా) కుంతల కాశ్మీర కుటుంబముల కలయిక నాకుఁ బరమసంతోషము.
జాతకములఁ జూచి ముహూర్త మేర్పఱిచి వెనుకనుండి పంపవచ్చును.

హేమ—అవును. బ్రాహ్మణోత్తమా! సింహదేవుని జాతకము, వాని
నాకిచ్చి మీరు విజయము చేయుఁడు.

దేవ—చిత్తము. ఇదె జాతకము. ఇదె చిత్తరువు. ఇంక నే నరి
నిష్క్రమించుచున్నాఁడు.)

మంత్రి—(తనలో) మంత్రశక్తిచేత మఱియొక పిశాచమును వెడల
(ప్రకాశముగా) దేవా! జాతకముఁ జూడనిండు.

హేమ—జ్యోతిషమునందు నీకుఁబలె నాకుఁ బ్రవేశము లేదు. ఇది నీ
దగినది. (అని యిచ్చును.)

మంత్రి—(చూచుట నభినయించి) మహారాజా! మన మీగడియవఱ
వంతులము. జాతకముం జూడక వివాహము నిశ్చయించినచోఁ జాల ప్రమాదమ
వించి యుండును.

హేమ—(ఆశ్చర్యముతో) ఏమిప్రమాదము జరిగియుండును? జా
ట్లున్నది?

మంత్రి—ఏమని మనవిచేయుదును? చెప్ప నోరు రా కున్నది. అయిన
భక్తి యీరహస్యమును నాహృదయమున డాఁగనీయదు. సింహదేవుని జా
దాయస్థానమునఁ గ్రూరగ్రహ మున్నది. అందుచే నతఁ డల్పాయువుఁ డగుచున్నాఁడు

హేమ—భాగురాయణా! చాలు. కాశ్మీరరాజసంబంధము చాలు.
ప్రసంగము తలపెట్టకుము.

తే. గీ. దెసలు వెలిఁగింపఁ గల మహాతేజమున్న
సైఁప నలవికాని మహా ప్రతాపమున్న

నాయువు కొలంతవడు లేని నతఁడు వోవుఁ
జమురు లేని దీపమువోలె సత్వరంబ. 22

మంత్రి—(తనలో) జ్యోతిశ్శాస్త్రమా! నీ వడ్డుపడి నాయాపద నిప్పటికి గడవం
(ప్రకాశముగా) దేవా! ఈ ముదిమిలో బాలికావివాహవిషయికమైన చింత
మనంబున నుంచుకొనరాదు. ఎట్టియల్లుఁడు కావలయునో తెలిపి సంబంధ నిశ్చ
యము నా తలపై మోపుఁడు.

హేమ—అమాత్యా! ఇదిగోఁ జెప్పుచున్నాఁడ.

ఉ. అల్లునిఁ దెమ్ము నా కొకని యందము నెంచినఁ జందమామ మే
నల్లుని నేలువాని, బల మారసిచూడ విదేహరాజు పె
ద్దల్లునిఁబోలు వానిని, మహారసికత్వమునందుఁ గంసు చి
న్నల్లుని మీఱువాని, సిరి కంబుధియల్లునిఁ గేరువానినిన్. 23

మంత్రి—చిత్తము. (అని తనలో) ఈ లక్షణములన్నియు దాదాపుగ మా మద
నుఁ గన్పట్టుచున్నవి గదా.

హేమ—ఇది నీ వతిశీఘ్రమునఁ జేయవలయు. ఇట్లు నేను వేగిరపడుటకు
కారణములు కలవు. బాలిక వివాహయోగ్యమగు వయసుం బ్రాపించినది.
రాపరిపాలనక్లేశ మీముదిమిని మునుపటికన్న దుస్సహముగ నున్నది. ఇది నీ
నిది కాదు.

చ. మిడుతలదండు వచ్చిపడి మేయునొ పంటల, శత్రుసైన్యముల్
విడివడునో జగీష, నతివృష్టులు ముంచునొ నేల, క్షామ మే
బెడిదముగాఁ బ్రజం దుడిచిపెట్టునొ యంచుఁ గిరీటధారణం
బెడపక సేయు మూర్ఖము సుఖింపక వ్యాకుల భాజనంబగున్ 24

న్నా,

చ. చిరముగ నేలినాఁడ మహి సింగపుగద్దియ నెక్కి ధారుణీ
శ్వరులరిగాఁపులై కొలువ, సౌఖ్యములన్నియుఁ బొందినాఁడ, నీ
చరమదశ న్దపోవనులఁ జక్రిపదాంబుజచింతనంబునన్
జరుపఁ దలంచినాఁడ దివసంబుల నల్లునికిచ్చి రాజ్యమున్. 25

ఁ బుత్రసంతానహీనుండనగు నాకు హిమవంతునకుఁ జంద్రమౌళియు, క్షీర
కుఁ బురుషోత్తముండును లభియించినట్లు యిల్లఱికముండు నల్లుఁడు కావలయు..
తానవంతు లెంతయదృష్టవంతులో కదా.

తే. గీ. ప్రాణపదమైన సక్కటా ! యాఁడపిల్ల
పిలిచి యొక్కయ్యచేతిలోఁ బెట్టఁదగిన
యొరవుసొమ్మాటచేత నా కిపుడు మదినిఁ
గానవచ్చెడుఁ గొడుకులు లేని వెలితి.

మంత్రి—దేవా ! చంపకమాలినికి మదనునిఁ దెచ్చి కూర్చుమన్నఁ నీమనోరథసిద్ధిఁ జేయుదు. అనపత్యులు విచారింపవలయును గాని యేదో సంతాన వారు పుత్రులు లేరని చింతించుట యుచితము కాదు. మీకుఁ గొడుకైనఁ, గూఁతు జంపకమాలినియే. అదియునుగాక కడుపునంబుట్టిన బిడ్డలు స్త్రీలైనఁ బురు సమానులే.

తే. గీ. కూఁతు రుదయించి తెచ్చెడు కొఱఁతయేమి,
కొడుకు జనియింపఁ గల్గెడు గొప్పయేమి
యుభయులుం గన్నబిడ్డలే, యుదధిఁ బుట్టు
మౌక్తికము, వజ్రము నమూల్యమణులె కావె.

హేమ—పుత్రులు వంశపారంపర్యమును నిల్పి, నరకత్రాతలై సద్ కల్గింతురు.

మంత్రి—ఆవిషయముల దౌహిత్రులు పుత్రతుల్యులు. (తనలో) రాజపు వివాహప్రసంగమున శ్లేషోక్తిగ మా మదనునిమాట సూచించితినిగదా. వార్ధ దుర్బలమయిన యీయనమనస్సును క్రమమున మదనున కనుకూలముగాఁ ద్రిప్పెద.

[ఒక కంచుకి ప్రవేశించును.]

కంచు—(రాజుతో) దేవా ! సుమంతుఁడు చందనావతికిఁ దిరిగిపోవుట వేఁడుచున్నాఁడు.

హేమ—పోవచ్చును. అంపిన కానుకల నానందముతో నందుకొంటినని దునితోఁ జెప్పుమనుము.

కంచు—చిత్తము. (అని నిష్క్రమించును.)

మంత్రి—(తనలో) పులిందుని ప్రసంగమెత్తి, నాసంకల్పము కొనసాగి కిదియే సమయము. (అని ప్రకాశముగా) దేవా! చిత్తగించితిరిగదా, పులిందుఁడు వెలలేని కానుకలను.

హేమ—కానుకలకేమి కాని, మన్నెదొరలం గెలిచి యాతఁడు నాకు ముఁ జేసెను.

మంత్రి—ఈ విజయమును, మితిలేని యానందమునుఁ జూడ మనమే సా

పులిందుఁడే సార్వభౌముఁడుగా మాటిసట్లు కనఁబడుచున్నది. మీకెగాక, నాకుఁ
గొన్ని యమూల్యాభరణములయులుపా పంపెను. మనకంపిన ధనసంచయంబులే
మితిమీఱియుండఁ దాను దాఁచుకొనిన యర్థరాసు లెంతగానుండునో, ఇంతకు
మడుంగులైన నుండవచ్చు. పులిందుఁ డేఁటేఁట, మన కీయవలసిన కప్పము సరిగా
లేక యప్పులు జేసి, యెడనెడ నంతఃపురాంగనల నగలు కుదువఁ బెట్టి నానాబాధలు
బందువాఁడు. ఇప్పుడు నోరులేని మన్నెమూఁకల దోఁచుకొని తేరగాఁ దెచ్చిన
గుటంజేసి కావళ్ళతో దేవరవారికిని, మీబంటునకు నాకును గట్నములఁ బంపె.
ము పేరుపెట్టి సలిపిన యీ బందిపోటునకు దేవరవారు తన్ను దండింతురను
మున మిమ్ము, నన్నును బ్రసన్నులఁ జేసికొనుటకై కన్ను చెదరిపోవునట్లు ధన
లంపె. ఇవి మనకన్నులఁ గప్పుటకిచ్చిన లంచములుగాని కాన్కలు కావని నేఁ
చెద. అట్లైన కాకున్న,

శా. నానాఁట న్నృపు లప్పనంబులనుప న్నాకంట నేఁ జూడ నే
యేనాఁడైన నృపుం డెవండయిన ము న్నీరీతిఁ గావళ్ళతో
నానారత్నము లంపఁగాఁ గలిగనే, నా మా టటుండంగనిం
డేనాఁడైనను గంటిరే కనులతో నీవింత మీరేనియున్. 28

పాలుని దివాణంబున మానికంబులు మసిబొగ్గులట్లు, రవ్వలు గవ్వలట్లు, కెంపులు
సలట్లు వ్యవహరింపఁ బడుచున్నవని తోఁచుచున్నది.

తే. గీ. ఎన్ని ప్రాణము ల్దీసెనో, యెన్ని యిండ్లు
కూలఁద్రోసెనో, యెన్నాళ్ళు కొల్లఁగొనెనో
ఎన్ని వంశము ల్మాపెనో యీతఁ డకట!
ఎన్ని సేయక యీ సిరి యెట్లు గాంచు. 29

మనాగరికులైన యా కొండకాఁపు లెంత చిత్తక్షోభము నొందిరో, దిక్కుమాలి
తవిలపించిరో, యెవ్వఁ డెఱుఁగును. సార్వభౌములయిన దేవరవా రుపేక్షింప
రు పిల్లికింజిక్కిన చిలుకలభాతి పులిందుని దురాశాతుధకుఁ గబళంబులైరి. అన్యాశ
ర్జితములయిన యీధనములను నానందముతో నందుకొంటేనని. పులిందునకు సుమం
ముఖమున మీరంపిన సందేశము నాకెంతయుఁ గష్టముగ నున్నది. ఇందుకు దేవ
క్షమించుఁగాక.

తే. గీ. మనకు నంపిన యా మణుల్ మణులు గావు
బోయదొరల క్రొన్నెత్తురుబొట్లు గాని

నమ్రతనుఁ బంపు బంగారు నాణెములును
నాణెములు గావు ప్రజల ప్రాణములు గాని.

మఱియు,

క. ఈ ధనములు నరకమునకు
సాధనములు కైటభారి చరణాబ్జయుగా
రాధనములు గావించెడు
సాధులు మనబోంట్లు ముట్టఁజన దీధనముల్.

నాకుఁ బుళిందుఁడు సుమంతునిచేతఁ బంపిన మణిహారాద్యుపాయనంబుల దాల్పను. దేవరవారి ధనాగారమునఁ జేర్చెద. పాపకర్మార్జితంబులగు వి… విషంబులుంబోలె ననుభోక్తలం జెఱుచు.

హేమ—భాగురాయణా! పుళిందరాజు మన్నెదొరలయెడ నెఱపిన మధర్మమూలకమైనదా? అది మన కుపకారము కాదా?

మంత్రి—దేవా! అది శౌర్యమనుట శూరుల నవమానించుట. చూడుఁడ…

తే. గీ. చేవగలదని గర్వించి లావుదేరి
యవనిపతులను గిల్లి కయ్యములు దెచ్చి
పోరి, తద్రాజ్యసంపద లప్పడికి కొనుట
చౌర్యమగుఁ క్రౌర్యమగుఁ గాని శౌర్య మగునె.

హేమ—అట్లయినఁ జంద్రదత్తుఁడు చేసినదోసముల నిరూపింపుము.

మంత్రి—అవధరింతురుగాక! సార్వభౌములగు దేవరవారి యాజ్ఞ బడయ… మీ కరిగాఁపగు తాను, తన వలె నరిగాఁపులగు మన్నెదొరలను నిష్కారణంబుగ, … యంబుగ దండించి వారిదేశములు కొల్లఁగొనుట మీయనుజ్ఞఁ గొనక పుత్రస్వీకా… జేసికొనుట. చంద్రహాసుఁడను కొడుకు నీతఁడు పెంచుకొని పదునాలుగేండ్ల… నామాట యింతవఱకు మీచెవిం బడినదా? అతఁ డెంతకైన సాహసికుఁడే. కా… నట్లూరకుండునా?

శా. ప్రీతి న్నాకతిఁగింపఁడయ్యె నరె, నా పేరేమి యూరేమి త
న్మాతృస్థానము మీ దివాణముగదా మన్నించి తాఁ జెప్పెనే,
మీతో నేమియు, నేల చెప్పు? కడిమి న్మిన్నంటె వాఁ డుండఁగా
నీ తాటోటులు భక్తిలక్షణములా నే మీయెడ న్భూవరా!

వచ్చినంతకలగన్నప్పుడు పెందలకడ మేలుకొనవలయు నన్నట్లు పుళిందుని వి… మున మన మేమఱి యుండరాదు. ఏమనిన,

తే. గీ. నేఁడు సామంతనృపులను నిగ్రహించె
వెల్లి మనమీఁదికే యాతఁ డెత్తివచ్చుఁ
గొట్టకొన మారుఁగాల్చిన కొఱవి తమక
క్రమముగా మండి నడికొప్పుఁ గాల్పకున్నె. 34

ాముపిల్లను, రాచబిడ్డనుఁ దల యెత్తనీయరాదు. నాపలుకులు కొండెములు డీ. ఏలయన, పులిందుఁడు నాకు మిత్రుఁడుకాని శత్రుఁడు కాఁడు. మిత్రుని రములు మోపుట పాడియగునా యందురేమో, రాజభక్తిముందట మైత్రి మగదా. రాజభక్తిలేని మనసు తాయి. రాజభక్తిశూన్యుఁడగు మనుష్యుఁడు డు. రాజు ధాత్రి నవతరించిన భగవంతుఁడు. రాజు సాకారమైన ధర్మము. లలో మీరు—మీ యెదుట స్తోత్రములుం చేయఁగూడదు కాని—రఘు, దిలీప హరిశ్చంద్రప్రముఖ పూర్వరాజర్షుల మఱపించి యేలెడు ధర్మమూర్తులు. ఎవఁ మీయెడలఁ గృతఘ్నుఁడగుట నరకమునకు మెట్టుగట్టుట. వేయేల? నా నిశ్చయ డు.

శా. ఏద్రోహంబయినన్ క్షమింపఁదగుగా నెంతే కృపాదృష్టి రా
జద్రోహంబును మాత్ర మెన్నఁడును నే సైరింపఁగాఁ జాల, స్వా
మిద్రోహంబునుఁ బోలు పాతకము భూమింగాన, మేతాదృశుల్
క్షుద్రుల్, మైత్రికి భాజనంబునకు యోగ్యుల్గారు మాబోఁట్లకున్. 35

హేమ—నీయుక్తులవలన నతఁడపరాధియని తోఁచెడిని. కర్తవ్య ముపదేశింపుము.

మంత్రి—మీ సెలవగునేని నేను జందనావతికిఁ బోయి స్థితిగతుల స్వయముగఁ ర్తవ్యము నివేదించెద.

హేమ—సరే. అట్లుచేయుము. నీవు వచ్చునంతకు మాకడ మదనునిఁ గార్యమునకు నిల్పుము. (అని రాజు నిష్క్రమించును.)

మంత్రి—(తనలో) అమ్మయ్య! ఇప్పటికొకప్రయత్నమునఁ గృతకృత్యుఁడనైతిని.

తే. గీ. మాయమార్గంబు లనియెడు మళ్ళలోనఁ
బురుషకారబీజంబులఁ బోసినాఁడ
నో యదృష్టమేఘమ! యిట్టి యుఱిమించనక
కురియఁగదె సహాయవృష్టిఁ గోర్కె పండ. 35

ర ప్రభావమే యతివృత్తముగాఁగల జగన్నాటకమునందు నేనుఁ గథానాయ నాఁడఁదలఁచిన యంతర్నాటకమునందుఁ బ్రథమాంకము ముగిసినది. ఇంక ంకమునందుఁ బ్రవేశించుటకు నేను నిష్క్రమింపవచ్చును.

——— (అని నిష్క్రమించుచున్నాఁడు.)

చతురచంద్రహాసము.

ద్వితీయాంకము.

—:(O):—

[అంతట మందరుఁడను సేవకుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మంద—(తనలో) తే. గీ. ఏఱువలె నిరంతరమునుఁ బాఱుచుండు
గాలివోలె నెల్లప్పుడుఁ గదలుచుండు
ధరణిరీతి రేల్బవలునుఁ దిరుగుచుండు
క్షణము విశ్రాంతి నెఱుఁగఁడు గద భట

నూతిలో జెల యూరినట్లు యజమానుని మనస్సులో, సేవక
పను లెడతెగక యూరుచునే యుండును. సేవకులు, నోరు జ్ఞానముఁగలమను
యెద్దులు మొదలగు జంతువులట్లై, భారమని వగవక, నొప్పియని మొఱ
సేయవలయును. ఎవరిఁ గొలిచినైన మెప్పు వడయవచ్చునుగాని దుష్టబుద్ధి
నాము వొందిన యీ భాగురాయణ మంత్రిని మెప్పించుట కష్టము. క్షణ
నన్నుఁ బిలిచి, దేవమిహిరుఁడను తన జోస్యునిఁ బిలువుమని యానతిచ్చె
బిలిచి వచ్చినతోడనే సేనాపతియగు సుగ్రసేనునిం బిలువుమనియె. ఆయనం
దనకూఁతు పరిచారికయగు కాంచనమాలం దోడ్కొని రమ్మనియె. ఆమె
దో వెదకి తీసికొనిపోవలయు. అందఱు మనుష్యులవంటి కరచరణములే
యినుఁపచేతులు నినుఁప కాళ్ళుం గావుకదా. అందుచే నా యలసట
నొక్క నిముస మీ చెట్టుక్రిందఁ గూర్చుండి, పిదపఁ గాంచనమాలం బిలువ
(అని చతికిలఁబడి ముందుకుఁజూచి) అమ్మయ్య! నా యదృష్టము మంచిది.
నేపు నాకు వినోదముగాఁ బ్రొద్దు జరగుటకు నా తోడిసేవకుఁడగు శౌనకుఁ
చున్నాఁడు.

[అంతట శౌనకుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

శౌన—(తనలో) హరిహరీ! నా పాపకర్మ మేమోకాని యెన్ని దా
నెన్ని శాంతులుచేసిన నా గ్రహచారస్థితి బాగుపడినది కాదుగదా. గొప్ప

ఁ దీసికొనిపోయి నాకుఁగల పీడలఁ దొలఁగించునట్టి పుణ్యాత్ముఁ డెవఁ
ఁడా ? దీనికై నే నెవ్వరి నాశ్రయింతు. (అని నలుదెసలఁ జూచి) ఇదిగో
రుఁడు కొండముచ్చులాగున నిచ్చటనే కూర్చున్నాఁడు. ఈతని నాలోచన
(అని వానికడకుఁ బోవుచున్నాఁడు.)

ంద—శౌనకా ! నీవేదో యాలోచించుచున్నట్లున్నావే?

న—మందరా ! నాతండ్రీ ! నాగ్రహచారస్థితి బొత్తిగ బాగుండలేదు.
న లేచినది మొదలు రాత్రి పండుకొనువఱకు యజమానునిచేతఁ దల వాఁచు
ట్లేకద. మాటిమాటికిఁ బొరపాట్లేకద. ప్రతినిముసము దొడ్డ పగులునట్లు
లేకద. అనుక్షణము తల చిల్లిపడునట్లు మొట్టికాయలేకద. ఈ యుపద్రవ
ప్పుకొనుటకు గట్టి గ్రహశాంతిఁ జేయవలయును. అది చేయింపఁగల గొప్ప
వనినైన నాకుఁ జూపఁగలవా ? నీ విమ్మన్నంత డబ్బుపోపసప్పో చేసి యా
మర్పించుకొనియెద.

ంద—ఎవరో జోస్యుఁ డెందుకు ? నేనును జ్యోతిశ్శాస్త్రములోఁ గొంచెము
టినవాఁడనే. నీకుఁ గావలసినది నేనే చెప్పఁగలను. ఏ మడిగెదవో యడు

న—ఇదిగో నడుగు చున్నాఁడను. నాజాతకమునుఁ జూచి, రోగములు,
నులు, రాసులు, దశలు, ఫలములు, గ్రహశాంతివిధానములుఁ జెప్పవల

ంద—జాతకము చూడనక్కఱలేదు. నీజన్మనక్షత్రముఁ జెప్పినం జాలును.
యే చెప్పవచ్చును.

న—నాజన్మనక్షత్రము ధనిష్ఠ.

ంద—ఓహో ! ధనిష్ఠా పంచకములోఁ బుట్టితివా ? సరే. జాతకప్రభావము
నీకు శాశ్వతమైన రోగము మంత్రిగారి నియోగము. తప్పుచేసినప్పుడు దండప్ర
.జీతము విఱుగఁగోయుటచేత నప్పుడప్పుడు ధనవియోగము. తక్కిన యోగము
ములే. నీగ్రహములు మంత్రిగారి యాగ్రహములు, నిగ్రహములు. అనుగ్రహములు
రాశి పూటపూటకుఁ బెద్ద కుంభరాశి. దానితోఁ దఱుచుగ మీనరాశి చేరు
. దశలు దుర్దశలు. అవస్థలు దురవస్థలు. ఫలములు నిష్ఫలములు. నీజాతకము
ణములు చీఁకటి కోణములు. నీ జాతకచక్రము మనసులో వేసికొనిచూడఁగా
ముగా నున్నది.

శౌన—ఔరా! ఎంత సరిగాఁ జెప్పితివిరా. ప్రస్తుతము నా జాతకము, చెప్పినట్లే మిక్కిలి పాడుగా నున్నది. జ్యోతిశ్శాస్త్రములో నీవెంత గొప్పవాఁడవు ఇంతవాఁడవని యెన్నఁడెఱుఁగనే. ఇదివఱ కెందరో జోస్యులు నాగ్రహచా జెప్పిరికాని యింతచక్కగాఁ జెప్పినవారులేరు. ఒక జోస్యుఁడు నాకు శని డన్నాఁడు. ఏలినాటిశని యఁట. ఇప్పుడు నాకు శని యెన్నింట నున్నాఁడు?

మంద—ఎన్నింట ననఁగేల? అన్నింట నున్నాఁడు. ఆ జోస్యుఁడు దున్న శని చాలఁడన్నాఁడా? ఇంక నెక్కువ శని కావలయునా? నీకన్న కెక్కువగా నున్నాఁడు శని! నీది యేలినాటిశని కాదు. అలినోటిశని; బిడ్డల ఏమన, నింటనున్న బియ్యము, కందులు మొదలగునవి కమ్మఁగ నీయాలుబిడ్డ కుండ గ్రహచారములు చెప్పి టక్కరిబ్రాహ్మణుని యొడిలోఁ బోయుచుందువు

శౌన—బ్రాహ్మణుల కిచ్చినదానములు వ్యర్థముగాఁబోవు. ఎప్పటికైన ములు చక్కఁబడును. నీ పుల్లవిఱుపుమాటల కేమిగాని, నాజాతకము నాలుగైదే యోగించుననియు, నాకు వాహనప్రాప్తి గలుగుననియు నొకజోస్యుఁడు చెప్పె అది నిజమేమో చూడ.

మంద—అట్లుచెప్పిన జోస్యునకు నీ వేమిచ్చితివి?

శౌన—నా వెండికడియము లమ్మి యొకవరహా సామ్మాయనచేతిలోఁ

మంద—అయ్యో! నిష్కారణముగా సొమ్ము పాడుచేసితివి. సొమ్ము కొనకుండ నీ మాట నేనే చెప్పియుందును. ఏది యబద్ధమైనఁగావచ్చునుగాని యీ యబద్ధము కాదు. నీకిప్పు డెఱువదిరెండేండ్లున్నవికదా. ఇఁక నాలుగైదేండ్లలో వాహనయోగము పట్టవచ్చును. ఏకుకట్లపల్లకిలో నిన్నుఁ బండుకొనఁబెట్టి మే ఱము "హోంహోం, హోంహోం" అని మోసికొనిపోవుదుము. అప్పుడీ యూరికి ణమున రెండుపుట్లకట్టెతో నొక్క వెలుఁగు వెలుఁగుదువు. నీ కాయోగము ప యిఁక మంత్రిగారికి నీదర్శనమే కాదు. ఒకరికొలువు నీవు చేయనక్కఱలేదు.

శౌన—చదువుకొన్న వాళ్ళకున్న తెగులేయిది. సరిగాఁజెప్పక యడ్డదిడ్డము వేళాకోళముగాను మాటలాడుదురు. నీ యెగతాళి కట్టిపెట్టి నాకు శని డు విఱుగడయయిపోవునో చెప్పు.

మంద—నీ కొంపకు నీవే శని. నీ శని నీతోనే పోవును.

శౌన—ఛీ! ఇఁక నీతో మాటలాడఁగూడదు. మొదట తిన్నగఁ జెప్పితి యిప్పు డెగతాళి మొదలుపెట్టితివి. (అని పోఁబోవును.)

మంద—(చేయిపట్టుకొని యాఁపి) తాతా! నే నొక్కమాట చెప్పెద విన

, శకున, సాముద్రిక, జ్యోతిశ్శాస్త్రములు బూటకములు. బ్రాహ్మణులకు బ్రతుకఁ
వులు. బాపనవాండ్రు శాస్త్రముల యాధారమున మూర్ఖుల జెల్లించుకొని డబ్బులా
ందురు. వసిష్ఠునికన్న గొప్పజోస్యుఁడెవఁడు ? శ్రీరామపట్టాభిషేకమున కాయన
ముహూర్త మెంత చక్కఁగా యోగించినదో యెఱుఁగవా? ఇట్టివనేకములు కలవు.
జోస్యులమాటనమ్మి చెడక, యున్న డబ్బు నీయాలుబిడ్డలకే పెట్టికొనుము. నీ
టులకు నీ తెలివితక్కువయే కారణముకాని గ్రహచారము కాదు. అప్పుడప్పు
డు తంభోట్లశకునములవలె జోస్యులపలుకులు కొన్ని చెప్పినట్లు జరుగును. వానిం
నము మోసపోఁగూడదు.

శౌన — ఓరినాస్తికుఁడా! నీ చదువు తగులఁబెట్ట. ఇదియా నీ చదువు? రాజుగా
మంత్రిగారికి జ్యోతిశ్శాస్త్రమం దెంతో నమ్మకము. వారికంటెను గొప్పవాఁడవా?
కే మిడిమిడిజ్ఞానము పనికిరాదందురు. బ్రాహ్మణులమాట లబద్ధములైనచో వారు
ట్లు గ్రహణము తెలపట్టుచున్నవి? తెలియనివాఁడవు తెలియనట్లుండక యీ
ము లెందుకురా ? పార్వతీశాపమున నెప్పుడైన నొకటిరెండుసంగతులు, చెప్పి
జరగకపోవచ్చునుగాని శాస్త్రమే యబద్ధమా? ఛీ! పశువా! నీ మొగముచూడఁ
దు. శాస్త్రమును, బ్రాహ్మణులను దూషించినందుకు నీపాపము నిన్నే కొట్టును.
కోపగించి పోవుచున్నాఁడు.)

మంద — (తనలో) ఆహాహా! మూర్ఖులఁ బ్రబోధింపఁ బ్రయత్నించుట యిసుక
రఁజేయఁ బ్రయత్నించుట. మంత్రిగారికి జ్యోతిశ్శాస్త్రమునందు నమ్మిక మెండు.
ట్లుపలికితినని యీనిర్భాగ్యుఁ డాయనతోఁ జెప్పినా, నా కూడు పడిపోవును.
దుట నన్నప్పుడు శౌనకుఁడు సాహసించి మంత్రిగారితో నామీఁదఁ గొండెములు
లేఁడు. అందుచేత నే నిప్పుడేపోయి కాంచనమాలం బిలిచి, మంత్రిసన్నిధినుండె
అని నిష్క్రమించుచున్నాఁడు.)

ఇదివిష్కంభము.

రంగము:— మంత్రిమందిరములో నొకగది.

[అప్పుడు మంత్రి ప్రవేశించుచున్నాఁడు]

మంత్రి — (తనలో) ఆహాహా! అనృతమహత్త్వ మెక్కుఁడు కొనియాడఁ
దు:

చ. అనితరలంఘ్యమైన విపదంబుధి దాఁటఁగ నావ యేది, భీ
జనమునందు వజ్రకవచం బెది, మిత్రమ దేది పేదకున్

ధనికిఁ, గృపాణికన్న నిశితంబగు నాయుధమేది శత్రుసా
ధనముల యందు, నట్టియనృతంబునకు న్బదివేల దండముల్.

ఏదానికి మంత్రులు మొదలగు లౌకికుల మనస్సులు వాసభవనంబులో, యే
నికి వణిజుల నాలుకలు స్వేచ్ఛగా గమనాగమనముల కనుకూలంబగు రాచబాటలో
యెయ్యది రాజులకు బలంబులనెల్ల మించిన మూలబలంబో, యెయ్యది రాజనీతి
బాహిణమో, యెయ్యది ఖడ్గాది సాధనంబులుంబలెను, నారాయణాది మహాస్త్రంబులు
బలెను స్థలకాల పరిజ్ఞానముఁ గలిగి ప్రయోగించువాని కౌశలంబునుఁబట్టి యమోఘ
విజయంబు సంఘటించునో, యేదాని ప్రయోగవిధానంబునం గుశలతలేమి హరిశ్చంద్ర
నకుఁ జండాలసేవయు, బలికిఁ బ్రవిష్టప సామ్రాజ్యభ్రష్టతయు, దశరథున కకాలమ
ణంబును సంభవించెనో, యెద్దానియందుఁ బ్రయోగ నైపుణ్యము కుదురుటచే యుధి
రునకు ద్రోణాచార్య మరణ మూలకంబుగను శ్రీకృష్ణునకు హంస డిచిక వినాశన మూ
లకంబుగను మనోరథసిద్ధి చేకూరెనో, యట్టి యసత్యము జగజ్జేయమై, ఫల ప్రదాయ
కమై వర్ధిల్లుఁగాక! ఇతరదేవతలుపాసించువారికివరములీనవచ్చు.మానవచ్చు. కానియనృత
వత సమర్థముగా నుపాసింపఁబడునేని వరము ప్రసాదింపక పోదు. యథావిధిగా సేవిం
పనేరని వారి నీ దేవత యెదురు తిరిగి, నెత్తియడంచి చెఱుచును. చిన్ననాటనుండియు
నాకుఁ దోడునీడయై యుండి యిప్పటికిని వశవర్తినియై మెలంగుచుఁ గార్యసిద్ధిఁ జేయు
చున్న దీ దేవతయేకదా. నేఁడు నావాక్కునునిలిచి పులిందునిపైఁ గుంతలేంద్రున కాగ్ర
హంబుఁ జెప్పించి చందనావతీపుర ప్రయాణమునకు నాకు రాజానుజ్ఞ నిప్పించిన దీ దేవ
తయేకదా. ఓ జగదుపకారిణి! ఓ జగన్మోహిని! ఓ యాపద్బాంధవి! ఓవిశ్వవ్యాపిని!

చ. మనుజులు సత్యమే యని భ్రమంపడ మోహన మైనమూర్తి దా
ల్చి, నరునినాల్కకుఁ న్వేగటు సేయక ద్రాక్షలువోలెఁ దియ్య నై
ధనములు గూర్తు, సౌఖ్యములఁ దార్తు, విపత్తు హరింప నేర్తు వో
యనృతమ! నీవు చేసెడిసహాయము తల్లియుఁ జేయలేదుఁ గా. 2

నీవు సర్వదా మాకు జయమొనఁగూర్తువుగాక!

[అప్పుడు మందరుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మంద—జయము జయము దేవా! దర్శనార్థము దేవమిహిరులవారు వచ్చినారు.

మంత్రి—తత్క్షణము వానిం దోడ్కొనిరమ్ము.

మంద—చిత్తము (అని పోయి తోడ్కొని వచ్చి) స్వామీ! వీరె వచ్చినారు.

మంత్రి—ఆర్యా! ప్రణామము చేయుచున్నాఁడను. ఆ పీఠ మలంకరింపుఁడు.

మంత్రి! ద్వారముకడ నుండుము.

మంద—చిత్తము. (అని నిష్క్రమించును)

దేవ—మనోరథసిద్ధిరస్తు! (అని కూర్చుండును)

మంత్రి—ఆర్యా! రెండవజాతక మనుకూలముగఁ గుదిరినదా!

దేవ—ఆహా! నిర్దుష్టముగాఁ గుదిరినది. మీరు సంకల్పసిద్ధులు.

మంత్రి—దైవజ్ఞసార్వభౌమా! ఇది మీ హృదయశుద్ధిగాని నాసంకల్పసిద్ధి కాదు. ఎట్లన జంతుస్వభావవేది భయంకరములగు సింహవ్యాఘ్రాదిక్రూరసత్వంబుల మచ్చికఁ జేసి యవి తనచెప్పిన యాట లాడునట్లు, తన నిలిపినచోట నిలుచునట్లు చేయు విధమున మీబోఁటి దైవవిదులు గ్రహములను వశపఱచుకొని యవి మీ నిలిపిన సెలవుల నుండునట్లు, మీ చెప్పిన ఫలము లొసంగునట్లు చేయఁగలరు. మఱియు,

తే. గీ. ఉన్న ఫలములఁ గనిపెట్టి యున్నయట్లు
వ్రాయ నేర్చెద రితర దైవజ్ఞులెల్ల
లేనిఫలములు తోఁచిన లీల వ్రాసి
వ్రాసినట్టుల జరపించువారు మీరు. 3

క్రొత్తజాతకమునుఁ జూడ నామనస్సు తత్తఱపడుచున్నది. ఏదీ యిటు తెండు!

దేవ—ఇదిగో మీ మదనుని నిజమైన జాతకము. అతఁడు శ్రీముఖ సంవత్సరాషాఢ బహుళశమం దేకాదశీ సోమవార ముదయమునఁ బునర్వసు నక్షత్ర ద్వితీయ చరణయుక్త కన్యాలగ్నమునం దుదయించెను. ఈ జాతకఫలములు సామాన్యములు.

మంత్రి—ఆ జాతకము నే నెఱుఁగుదును. క్రొత్తజాతకమునుఁ జూడ వలతు.

దేవ—ఇది మీయాజ్ఞాప్రకారము నేను సృష్టించిన క్రొత్తజాతకము. దీనింబట్టి మదనుని జన్మము శ్రీముఖ సంవత్సరచైత్రబహుళ పంచమీ శుక్రవారము మధ్యాహ్న సమయమందు మృగశిరో నక్షత్ర ద్వితీయచరణయుక్త కర్కాటక లగ్నమందు.

మంత్రి—(తొందరతో) ఫలములు చెప్పుఁడు. ఫలములు చెప్పుఁడు.

దేవ—చెప్పుచున్నాఁడను వినుఁడు. ఈజాతకమునందు నాల్గ్రహములుచ్చస్థితి యందున్నవి. కేంద్రాధిపతులకును, కోణాధిపతులకును, బరస్పరసంబంధములున్నవి. ధన రాజ్యాధి పతులకుఁ బరివర్తనమున్నది. ఈఫలములన్నియు మీ రెఱిఁగినవే. ఈ జాతకున కఖండ భూమండలాధిపత్యము చేకూఱును. రాజసూయము చేసి సార్వభౌముఁ డగును.

మంత్రి—ధన్యోస్మి! ధన్యోస్మి! ఆర్యా! జాతక మెంత నేర్పుతో మార్చితిరయ్యా!

దేవ—అమాత్యశిరోమణీ! నాకిదియే ప్రథమప్రయత్నము కాదు. నాచేయి జాతకములమార్పుటయం దారితేఱినదే. నాఁడు మీపినతండ్రి, ప్రథమకళత్ర వియోగియైనపు డేఁబది యేండ్లు దాఁటినందునఁ దనకుఁ బడుచుకన్యనిచ్చి యెవ్వరు పెండ్లిచేయకను

భయంబున ముప్పదిరెండేండ్ల వయసుండునట్లు తనజాతకమును మార్పుమని న
ప్రార్థింప నే నవలీలగా నట్లు వ్రాసియిచ్చితిని. ఇప్పుడున్న మీపినతల్లి నే వ్రాసిన
కముఁబట్టి పెండ్లి సేయఁబడినదియే. పాప మాయన వివాహానంతరము కొద్దికాలము
నే స్వర్గస్థుఁడయినను మృతినొందు వఱకు నాయందుఁ బుత్త్రప్రేమ గలిగియుండెను.

మంత్రి—అవును. వినియుంటిని. అందుచేత నే నాతనయుని జాతకము మార
ని మిమ్ము బ్రార్థించితిని. మిహిరవంశమునకును మాకుటుంబమునకును సంబంధము నిన్న
దా! నేఁటిదా? మాపితృపితామహులకు మీ పితృపితామహు లాశ్రితులై, మిత్త్రు
ర్వకార్యములఁ దోడ్పడుచు వచ్చిరి. ఎంతెంత రహస్యములు మీపెద్దల చెవులం
నవి కడుపులలో జీర్ణములగుచు వచ్చె నేకాని వెలికివచ్చి యెఱుంగవు. ఆహా! రహ
ములు వెలిపుచ్చుట మీ యింటనొంటలేదుగదా. అట్టిసుగుణ సంపదగల వేదస్వ
పుల కులదీపకులగు మిమ్ము మఱియొక యర్థముఁ బ్రార్థించెద. ఈవఱకు నాకొనర్చి
లునకే నా మేనిచర్మము గోసి యిచ్చినను మీఋణము తీఱదు.

దేవ—దేవా! నన్నింత పొగడవలయునా? నన్నుఁ బోషించుభారము మీ
మీపనుపులు శిరసావహించిచేయువిధి నాది.

మంత్రి—ఆర్యా! అవధరింపుఁడు. మన మహారాజుగారికి నిజతపఃఫలమని చె
దగిన పుత్త్రిక చంపకమాలిని కలదుగదా. జనకుఁడామెనిమిత్త మనుకూలవరుని వె
చు రాజకుమారుల జాతకములన్నియుఁ బరీక్షింప నుద్యుక్తుఁడయియున్నాఁడు. అ
నదైవజ్ఞులగుటంజేసి, మహారాజుగారు జాతకపరీక్షయందు మిమ్మే నియోగింతురు.
ప్పు డేసందర్భముననో యిప్పుడు మీరు నిర్మించిన మా మదనుని క్రొత్తజాతకమును
హారాజుగారికిఁ జూపి గ్రహముల యుచ్చస్థితియు, జాతకప్రభావంబును వేయి నో
బొగడి, యిన్ని యుత్కృష్టగ్రహములు మఱియొక జాతకమునఁ గూడియుండుట య
దియని నొక్కి వక్కాణించి, యాయనమనసు విఱిచి యావిభుండు తనముద్దు కూఁతు
పుత్త్రునకిచ్చునట్లు, రాజ్యంబు నావంశంబున నిలుచునట్లు, మీరువ్రాసిన జాతకము
లమగునట్లు, కడుచమత్కృతితో, బుద్ధిసూక్ష్మతతోఁ సమయమెఱిఁగి చేయవలయు.
మహోపకారమునకుఁ బ్రత్యుపకారము చేయఁగలనని గర్వోక్తులు పలుకఁజాలను
నా సలుపఁ దలఁచిన దించుక వినుఁడు. మహారాజుగారిచెత, రాఁబోవు సూర్యగ్ర
ణమునాఁడు మూఁడగ్రహారములు పుత్త్రపౌత్త్రపారంపర్యము జరగునట్లు మీకిప్పించె
మీయెత్తు ధనము కుప్పవోసి నే నిచ్చెద. ఇఁక గుఱ్ఱములు పల్లకులు కావలసినన్నిక
పరోపకారపరాయణులగు మీరు కార్యసంఘటనమునం దెట్టి బహుమానముల కాస
రని నే నెఱుంగుదును. మాకుటుంబముమీఁదనున్న యభిమానముచేత నే మీరు చే
దురు. వేయి చెప్పనేల. కార్యభార మిఁక మీదే.

దేవ—అమాత్యమణీ ! నీ సంకల్పము నిశ్చయముగా నెఱవేఱినదని నమ్మము.
ండగు నీ కుమారునిఁగూర్చి యొకఁడు ప్రశంసింప వలయునా?

ఉ. మదనుఁడు, రూపరేఖ మహిమంబున నాకృతిఁ దాల్చివచ్చె న
మ్మదనుఁడు, తేజమందు నసమానుఁడు, యోగ్యత నద్వితీయుఁడౌఁ,
జనువుల పోఁడిమిం దలఁప క్ష్మాస్థలిపై మగరూపుఁగొన్న శా
రదగద, వాని కేమిటి కొఱంత నృపాలుని యల్లుఁడౌటకున్. 4

మంత్రి—నాకొడుకగుటయే కొఱంత. దూరపుఁగొండలు నునుపన్న ట్లితరరాజ
లు యోగ్యులట్లు కనపడుదురు.

దేవ—సరే. నా ప్రయత్నమువలన దగ్గఱకొండకే నునుపులగుఁగాక! ఇఁక నాకు
ంగుఁడు. (అని లేచుచున్నాఁడు)

మంత్రి—చిత్తము. ఇది మీ కార్యము గాని నాకార్యము గాదు.

దేవ—(నిష్క్రమించుచున్నాఁడు.)

మంత్రి—(తనలో) నేను జందనావతికిఁ బోవులోపలఁ జేయఁదలపెట్టిన కార్య
నొకటి రైనదికదా. తక్కినవికూడ నిట్లే నెఱవేఱునా! ఏల నెఱవేఱకుండు.
కక్షుతితీయున్న మనుష్యులు ప్రపంచమునం దున్నంతకాలము కార్యసాధనము
నిదే. పరమనిష్ఠాగరిష్ఠుఁడని, వేదాంతియని పేరువడిన యీ బ్రాహ్మణునిచేత నా
మను, మైత్రి, విశ్వాసము మున్నగునవి చేయింపఁగలనో లేనో చెప్పలేను గాని,
ద్రోహములు తప్పక చేయించితీరుదని ధైర్యముతోఁ జెప్పఁగలను. ఏలయన,

తే. గీ. ఆత్మశుద్ధిమహాగ్నికి నంబుదంబు
విమలనియమభూజమునకు వేరువిత్తు
ఆస యనియెడు బెబ్బులి కామిషంబు
లంచ మది ఘటింపని పనుల్గలుగ వెందు.

నుఁగాక,

క. మంచితనంబులు నీతులు
సంచిత వేదాంతబోధ లాచారంబుల్
కాంచనరాశియు, రూకల
సంచులు కంటఁబడువఱకె జనులకు నిలుచున్

మందరుఁడు—(ప్రవేశించి) దేవా! ఉగ్రసేనులు దయచేసినారు.

మంత్రి—(చూచి) మిత్రమా ! ఉగ్రసేనా ! రమ్ము. మందరా ! ద్వారముకడ
ము.

ఉగ్ర—(ప్రవేశించి) అమాత్యా! జయము జయము. నన్నుఁ బిలిపించి వెఱుఁగఁ గోరుచున్నాఁడను.

తే. గీ. దండు విడియరు కద శత్రుధరణివిభులు
తిరుగఁ బడలేదు కద ప్రజలెత్తుగువమీఱి
పల్లియల దోఁచుకొనరుగాఁ బందికాండ్రు
మంగళంబే కదా మన మనుజపతికి.

మంత్రి—ఆహా! మహారాజునకు మంగళమే. ఏతొందఱలు లేవు. సిం యడవిలో నేనుఁగుల భీతి యుండునా?

సీ. ఎవ్వాని భుజయుగం బీ రాజ్యలక్ష్మికిఁ బెట్టని వజ్రంపుఁ జుట్టుగోడ
ఎవనికత్తి యరాతినృపకోటికిని వేల్పుఁ దలిరుఁబోండ్లనుగూర్చు తా
ఎవనిశంఖధ్వని యెదిరిమూఁకల నెల్ల యముని సన్నిధికి రం డనెడు పి
ఎవనిసంగరభూమి మృత్యుదేవత వచ్చి విందారగించెడు మందిరంబు
వింట నెవ్వఁ డమ్ములు గూర్చ మింట నపుడె
విరులదండలు గూర్తురు వేల్పుఁ జెలులు
హతనృపాలకంఠంబులయం దమర్ప
నట్టి యుగ్రసేనుఁడు గల్గ నలఁతి కలదె.

ఎదుట స్తోత్రము చేయఁగూడదు కాని, సత్యమే పలుకవలసివచ్చెనా, జ్యవ్యాపార ముగ్రసేనుని సాయములేక యొక్కపూట జరగదని నేను ఘంటా జెప్పఁగలను.

ఉగ్ర—ఈ రాజ్యమను నావను సరిగ నడుపునట్టి చుక్కాని యమాత్య యణుఁ డొక్కఁడే. మాదృశులగు నియోగు లలంకారార్థమే.

మంత్రి—నా రాజనీతియు నా మంత్రశక్తియు, నస్తమిత సమస్తవిరో ధినీజాలంబగు నీ కరవాలంబుచాటున నొదిగి యుండవలసినదే. నా మున్న గు కులు దివాణమునకు జీతములదండుగ నిమిత్తమే. దాని కేమి. ప్రస్తుతము వినుము నుజ్ఞను బడసి కార్యాంతరము మీఁద నేను జందవావతికిఁ బోవుచున్నాఁడను. న్యముతో నీవు నన్ననుసరించి రావలయును.

ఉగ్ర—దేవర యాజ్ఞాప్రకారము వచ్చువాఁడ.

మంత్రి—ఇది రాజసేవ. నాకు నీవొక్క యుపకారము సేయవలయును.

ఉగ్ర—ఉపకారమా? సూర్యునకు దీపము కావలయునా?

మంత్రి—ఆ యుపమానము సరికాదు. నా పలుకులు వినుము. కలదుగదా
...య యను కూఁతురు. వేదాంతవిమర్శవిచారము చేయుచుండ నాకుఁబుత్రికా
...వ్యనని శుభవార్త తెలియుటంజేసి యామెకు బ్రహ్మవిమర్శ యను పేరు
. ఆమె యిప్పుడు సంప్రాప్తయౌవన యైనది. ఎంతెంత చక్కదనంపుటిక్కల
...తిమూడ నొల్లని రాజనందనులు నా బిడ్డ నిమ్మని కోరుజాచి స్వయముగ
..., సందేశముమీఁద సందేశమంపి యూఁ ప్రార్థించుచున్నారు.

ఉగ్ర—పండున్నప్పుడు చిలుకలు మూఁగవా ?

మంత్రి—బాలిక విద్యావతియు, యుక్తవయస్కయు, సదసద్వివేకశాలినియు
జేసి వరనిర్ణయవిషయమున స్వాతంత్ర్య మామెకే యిచ్చితిని. ఏలయన,

ఉ. ఎవ్వని మెచ్చునో సతి యెవ్వనికిన్ హృదయంబు నిచ్చునో
యవ్వరుఁ గూర్పఁగావలయు సంతియకాని తదన్య గూర్చుచో
వవ్వనజాక్షికి న్మతికి హాయిగఁ గాఁపుర మెప్పుడెప్పుడున్
మవ్వఁపు గమ్మసంపఁగికి మైత్రి ఘటిల్లునె తేఁటితోడుతన్

ఉగ్ర—ఆమె స్వాతంత్ర్యము నుపయోగించుకొని తగు వరు నెన్నుకొనినదా ?

మంత్రి—ఎన్నుకొనినది. కాని, పురుషుడు దుర్లభుఁడు.

ఉగ్రి—పురుషుఁడు దుర్లభుఁడా ?

క. ఎవఁడా యద్భుతహీనుం
డెవఁడా బాలిశుఁడు విరసుఁ డెవ్వఁడు, సిరి రాఁ
దివురఁగ మోఁకా లొడ్డెను
నవనీతుఁడు కలఁడె నామె తది నిక్కముగాన్.

...ము! తే. గీ. చూచి మోహింగఁడు కాఁబోలు సుదతి నెన్నఁ
డతఁడు ; చూచెనా వలదంట కతని తరమె
యతఁడు వలదన్నఁ గామఁ డేమగును ? కాముఁ
డూరకున్నను విరితూపు లూరకున్నె ?

...ర్లభుఁ డెవఁడో యెందున్నవాఁడో తెలుపుదురేని నే నెట్టిశ్రమకైన నోర్చి
సులభునిఁజేసి మీకడకుఁ దోడ్తెచ్చెద.

మంత్రి—(చిఱునవ్వుతో) నీవు దూర మేగ నక్కఱలేదు., అతఁడీపురమున నే
...ఁడు.

ఉగ్ర—ఈపురమున నే యున్నాఁడా ? ఆ మహాత్ము నే నెఱుఁగుదునా ?

మంత్రి—నిన్ను నీ వెఱుఁగుదువేని వానిఁగూడ నెఱుఁగుదువు.

ఉగ్ర—అతఁ డిప్పటికి నా మనో్గోచరుఁడు కాలేదు. ఇప్పు డె
వాఁడు?

మంత్రి—(నవ్వుచు) ఇప్పుడు నా సమక్షమునందె యున్నాఁడు.

ఉగ్ర—(తనలో) ఏమి? ఆ యదృష్టవంతుఁడను నేనే యగుదునా? (పైకి) మీ సమక్షమున నున్న యతఁడు దుర్లభుఁడు కాఁడు.

మంత్రి—ఉగ్రసేనా! ఇఁక సందిగ్ధవచనములతోఁ బ్రయోజనమేమి విను. మా విషయ యొక్క నాఁడు సాయంకాలమున మేడమీఁది గవాక్ష ద్వారి వెడలు నిన్నుఁ జూచెనఁట. చూచి, నీ నామధేయాదులు చెలిమిక విని వలవంతం దగిలెనఁట. తగిలిననాటంగోలె యిట్లున్నదని సఖులు నాకెఱ

శా. నీ నామంబె జపించు, నీ సొగసె వర్ణించు న్బవల్ రేలు, నీ
జ్ఞానంబే కొనియాడు నీ జయములే శ్లాఘించు, నీ గాథలే
వేనోళ్ళం గయివారము ల్సలుపు, నీ విక్రాంతియే మెచ్చు, నే
భూనాథు న్దలపెట్టనీయదఁట, యీ మోహం బదేమో కదా.

అందుచే నీ వా బాలికం జేపట్టి యామెను నాకును మనోరథసిద్ధిఁ జేయఁ
చుచున్నాఁడ.

ఉగ్ర—(లేచి సంతోషముతో) ధన్యోస్మి! ధన్యోస్మి! దీనికి మీరు ప్రార్థింప వలయునా? మీ కల్లుఁడ నగుటకన్న నాకు మహాభాగ్యము కలదె నాకు బహుతపఃఫలము. బహుజన్మసుకృతఫలము. కోటానకోటులు ధనము స్వ చేసినను, మహీమండలంబంతయు నోలిగా నిచ్చినను నే కన్యాలలామహ స్తంబ ఫంబో, యా సుందరి నా కప్రయత్నముగ లభింప నున్నది. చిరకాలము యీ మోహనాంగిపై వలపు నిలిపి, నా కామె నిమ్మని యొకటి రెండుసారులు డుగఁదలఁచి యు లబ్ధమనోరథుండఁ గాకపోవుదు నేమో యనుచు నూరక ఇపుడు నా భాగ్యము పండె. జన్మము ధన్యమయ్యె. కులము వన్నెకెక్కె. నేను మీ దాసుఁడ.

క. మెలఁగెద నీ కనుసన్నల
నిలిపెద నీ యాన మాళి, నీ చరణములేఁ
గొలిచెద, నిఁక నా ప్రాణం
బులు నీవవి, నా శరీరమును నీ యదియే.

మంత్రి—(తనలో) నా త్రాగించిన మోహ్యరసము వీని తలకెక్కినది. క
తిరుగకుండ మఱియొక రసము గ్రుక్కెడు త్రాగించెద. (ప్రకాశముగా) ఆయ

! నా తలపై నున్న మహాభారమును దింపితివి. ఇప్పుడున్న నీ ప్రథమకళత్రము నే
హిషిగ, సహధర్మచారిణిగఁ జూచుకొనవచ్చు. నాకూఁతురు నీకు ద్వితీయ
మెలంగుటకుఁ జింతింపదు. అది యటుండనిమ్ము. నీకు మతియొక శుభ
ంచెద. పులిందుని సింహాసనభ్రష్టునిఁ జేయుటకే నే నిపుడు చందనావతికిఁబోవుట.
ాజ్యమునకు ని న్నభిషిక్తుంజేసి యా సింహాసనము మీఁద నిన్నుఁ గూర్చుండఁబెట్ట
ని నేను సంకల్పించితిని. నా యల్లుఁడ వైన పిదపఁగూడ మునుపటియట్లు
మ్యుఁడవై యుందువా? ఇఁకమీఁద నీవు విమయామనోహరుండవై, పులింద
శ్వరుండవై, కుంతలరాజసైన్యాధిపతివై, బుధజనగేయమానకీర్తివై యుందువు.
ఉగ్ర—ఆహా! సుఖముగాని, దుఃఖముగాని యొంటిగ రాదను నార్యోక్తి
.

తే. గీ. చిలుకలట్టులు గుంపుగుంపులుగ వచ్చి
సురుచిరానంద మొనగూర్చు శుభములెల్ల
మలసితోఁడేళ్ళగతి మందమందలగుచుఁ
జేరి కష్టముల్ ప్రజల హింసించి పోవు.

నుసన్నానందమునుఁ బట్టఁజాలకున్నది. మీ ముదల యయ్యోనేనిఁ జందనా
తీసికొని పోవలసిన సైన్యము నాయత్తము జేసెద.
మంత్రి—అట్లేచేయుము. పయనము రేపుదయము.
ఉగ్ర—చిత్తము. (తనలో) అయ్యో! పౌర్వాపర్యములు బాగుగ విచారిం
మంత్రిమాటల కుబ్బి, విమయాసౌందర్యము తలంపునంబాఱఁ బరవశుఁడనై సంతాన
. దౌర్భాగ్యరాలు, బరమపతివ్రతయు నగు భార్యయుండ వేఱొక్కభార్యఁబరిగ్రి
నొప్పుకొంటి. ఎంత యనుకూలవతియయిన నంగనకు సవతిమత్సరముండుట సహ
ఈ వార్త నామె చెవి నెట్లువేయుదును? అది విని యామె బిట్టువగవకున్నె!
త్రముల కేమి? మంత్రితోడి బాంధవ్యము, మహైశ్వర్యము, రాజ్యాధి
, విశేషించి కవవిలాసవతీపాణిగ్రహణము గలుగుచుండ నాఁడుదాని మగపులకు
ంబులకు వెఱచి యాసంపదలు చెడఁగొట్టుకొందునా?
తే. గీ. గొప్పలాభము ల్చాల చేకూఱునపుడు
స్వల్పనష్టము త్తలఁపున నిల్పరాదు
పికుగు లొకటి రెం డెప్పుడో పమనఁటంచు
వాన వలదంచుఁ గోరెదువారు కలరె.
(అని నిష్క్రమించుచున్నాఁడు.)

మంత్రి—(తనలో) ఆహా! కాంతాకనకంబులు, మోహపిశాచము కని ప్రపం
చ విడిచిన కవలపిల్లలుగదా! ఎరవుఁబడనిజంతువులు, కాంతాకనకంబులకు లోఁగని మను
ష్యులుగలుగుట యరిది. ఎల్లవస్తువులకుం బలెఁ బ్రయోజనముంబట్టి మనుష్యులకును
గలదు. ఎల్లజంతువులకుంబలె మనుష్యులకు వెరగలదు.

తే. గీ. ఒకఁడు డబ్బు కక్కుఱితిచే నొదిగియుండు
నొకఁడు స్త్రీలోలతను విధేయుఁడయి మెలఁగు
నొక్కఁడు ముఖస్తుతులచేత నుబ్బి లోఁగు
నొక్కఁ డధికార మెరఁజూప నూరకుండు.

ఉగ్రసేనునియొద్ద నీ నాలుగు కక్కుఱుతు లున్నట్లు కనఁబడుచున్నవి. ఉ
చేతనే నా కార్యసిద్ధి కానున్నది. ఈతని లోఁ బఱచుకొనుట యత్యావశ్యకము
యన నా కార్యసిద్ధి యీతని చేతిలోనుండుటచేత శ్వేతమిహిరుఁడు నిర్మించిన క
జాతకమును నమ్మి, రాజు చంపకమాలినిని నాపుత్రునకిచ్చి పెండ్లి చేసినను నృ
పరోక్షమున మా మదనుఁడు గద్దెనెక్కవలసివచ్చినప్పుడు ప్రజలు సామంతులు వ
బునఁ దిరుగఁ బడవచ్చు. అప్పు డుగ్రసేనుఁడే యీ కలఁత లడఁపవలసిన
ఒకవేళ రాజు తనకూఁతును మఱియొక రాజనందనునకిచ్చి వివాహము సేయ
రాజమరణానంతర మల్లునిఁ బాఱఁదోలి సింహాసనముమీఁద మదనునిఁ ప్ర
సంకల్పించినవాఁడనుగావున నప్పుడును గార్యభార ముగ్రసేనునిదే. విషయకం
గట్టఁబోవు మంగళసూత్రముచేత నీతఁ డీకార్యమునకు బద్ధుఁ డగును. కాని,
యుగ్రసేనుని వరించునా? ఏలయన, నాతనివద్ద,

మ. జవరాండ్ర న్వలవంత ముంచెడు మహాసౌందర్యమా లేదు, లేఁ
త వయస్సా నెఱసున్న, సద్గుణములా తద్వంశమందే లభిం
పవు, మా బాలికయో, వివేకగుణసంపద్రాశి, సంప్రాప్తయౌ
క్తవయోరూప, వరించునె ట్లతని, హా! కర్తవ్యమే మీయెడన్?

కర్తవ్యమున కేమున్నది?

తే. గీ. వినయమును విద్యయునుఁ గల్గు బిడ్డ విషయ
దాని పితృభక్తి వర్ణింపఁ దరమె కాదు
కాన నామాట మన్నించుఁ, గాకయున్న
బలిమి నేనియుఁ గావింపవలయుఁ బెండ్లి.

బలిమిని వివాహము గావించినచో బాలిక యావజ్జీవము సౌఖ్యమునకు
మనఃఖేద మొందదా? ఆ! పొందిన నేమి? మొదట నన్యోన్యానురాగమున వరిం

...రులు వివాహానంతరము పొత్తులు సెడి దుఃఖభాజనములైనవా రెందఱులేరు ?
...మునుఁగాక,

మ. ధరణీమండల మండనాయిత మహోద్యత్కుంతలశ్లాఘ్యధురం
ధరభాగ్యం బానగూడు కాలమిదె ప్రాప్తంబయ్యె, నద్దాని ముం
దర నీ బాలిక సౌఖ్యమెంత ? మతి మోదంబెంత ? నే నిత్తు రా
జ్యామా దేవికిఁ బుత్రికాసుఖబలిన్ సంకల్ప మీడేఱఁగాన్.

...ల్లు పొత్తులు సెడెనేని, వానినే వలచి మా బాలిక వలవంతపా లగుచున్నదని నే ...నునితోఁ బలికిన పలుకు లసత్యములని యుగ్రసేనుఁడు తెలిసికొనునే మీకదా ! ...దేదో పన్నుగడ పన్ని యుగ్రసేనుని మనస్సునకు నచ్చునట్లు పలుకలేవా ? అంత ...మేలవచ్చు ? ఈ నడుమ నేను జందనావతినుండి వచ్చునపుడు కాంచనమాలచేత ...మనను మెత్తఁబడి యుగ్రసేనునియందుఁ దగులుకొనునట్లు నయమున భయమునఁ ...చెద.

[అప్పుడు కాంచనమాల ప్రవేశించుచున్నది.]

కాంచ—జయము జయము దేవా !

మంత్రి—(చూచి) కాంచనమాలా ! వచ్చితివా ?

కాంచ—అమ్మాయిజడ సగమల్లి వచ్చితిని. ఏమి సెలవు ?

మంత్రి—నేను జందనావతికి రాజకార్యప్రసక్తిని రేపుదయము పోవుచు ...డ. అది యటవీస్థలమగుట నెమిలిపింఛములు, చమరీవాలములు, లేడిపిల్లలు, ...కొమ్ములు, పులిగోళ్లు, పునుఁగుఁబిల్లులు, మొదలగు మనోజ్ఞవస్తువులలో నీకును, ...మకు నేవి కావలయునో వినఁగోరుచున్నాఁడ. నీవును నాకు బిడ్డవంటి బిడ్డవే. ...ం బెంచినట్లే నిన్ను నీచేతులఁ బెంచితి. నీమనోరథంబుఁ దీర్చుటయే నాకుఁ బ్రథమ ...ర్యము.

కాంచ—దేవరవారి కంత యనుగ్రహ ముండుటచేతనే నేనింత వర్ధిల్లుచున్న ...ను.

మంత్రి—నీ యోగ్యతకుం దగిన యాదరము మేము చేయుటయే లేదు.

కాంచ—దేవా ! దేవరవారు చందనావతి కరుగుట రాజకార్యమే ముఖ్య ...ణమైనను బుత్రికావరాన్వేషణముంగూడ మీమనసులో నొకమూల నిలుపవలయు ...కోరుచున్న దాసను.

మంత్రి—(నవ్వుచు) ఓ వెఱ్ఱిదాన ! రాతిగనులలో రత్నములు దొరకవు. కోయ ...కల కసికిపట్టుగు కొండలలో, నడవులలోఁ బెండ్లికొడుకులు లభింతురా ? వరో

న్వేషణమునఁగానే జ్ఞప్తికివచ్చినది. బిడ్డ యెవ్వనిమీఁదనైన మనసు నిలిపినదేమో
గలవా? ఈవిషయము నీకన్న నెఱిఁగినవా రుండరు.

తే. గీ. అంతిపురినుండు కాంతల యభిమతములు
ప్రతిఫలించునద్దంబులై పరిఢవిల్లు
తెలివిగల్గిన చెలిమికత్తెల మనసులు;
చెలు లెఱుఁగని రహస్యము ల్గలవె! సతికి.

కాంచ—ఆమె యిప్పటి కెవ్వనిమీఁదను మనసునిలిపినట్లు తోఁపదు.

మంత్రి—కాంచనమాలా! పుత్రికావివాహవిషయము తలఁచుకొనినపుడెల్ల గుండె ఝల్లుమనుచుండును. ఏమనఁ బోరుగూరిలోనున్న యే రాజనందనుని లోనో పెట్టి నేను బిడ్డనెడబాసి యుండవలయునని. విషయనువిడిచి నేను, నన్ను విషయయు నుండఁజాలము. అదికారణంబుగఁ బుత్రిక నీపట్టణమునందే నా సమ నందే నిరంతరముండువాని కెవ్వనికైన నిచ్చి వివాహము సేయవలెనని యున్నది.

కాంచ—ఈ పట్టణమునఁ దగిన వరుఁ డెవ్వఁ డున్నాఁడు?

మంత్రి—లేకేమి? ఒక రిద్ద రున్నారు. సేనాపతియగు నుగ్రసేనుని నె డైనఁ జూచితివా?

కాంచ—(నవ్వుచు) విషయ నాతనికిచ్చుట కాకిముక్కున దొండపండు గ జాజిపూవులదండ దున్నపోతు మెడ వేయుట.

మంత్రి—ఏమి? జాజిపూవులదండ దున్నపోతు మెడ వేయుటా? ఇష్టము యిట్లనెదవుకాని వాని కేమికొఱఁత?

తే. గీ. మనసు కుదురు నేనిఁ గురూపి మన్మథుండు
కుదరకుండిన వలరాజు కొండముచ్చు
మన మనోభావనలె కాని మందయాన!
మంచిచెడ్డలు లేవు సు మ్మెంచిచూడ.

ఉగ్రసేనుని చక్కఁదనము కూడ గొందఱు రాచకన్నియల వలపించినదే. అత సర్వలక్షణసంపన్నుఁడు. ఒకవేళ బాలిక యాతనిని వేఱుగాఁ దలంచినను నీ వా లక్షణంబుల ననయంబు వర్ణించి, బాగుగ యామె మన సాతని యందు లగ్నం బగున చేసి నాకుఁ బుత్రికావియోగదుఃఖము తప్పింపవలయు. ఆ వర్ణించుటలో,

మ. హనుమానుం డనుమా భుజాబలమునం, దాయోధనక్రీడలం
దనుమానం బణుమాత్ర మూనఁ డనుమా, యా దేవతాచార్యుఁడే

యనుమా బుద్ధికి, నాదిశేషుఁ డనుమా యత్యంత వాక్ప్రౌఢిమం
బున, నా నిర్జరసార్వభౌముఁ డనుమా భోగంబులం దన్నిటన్.

...ంగనకు వీరపత్ని, వీరమాత యగుటకన్న నపేక్షణీయము వేఱొండు లేదనుము. ...చెట్టఁబట్టు నేని బిడ్డకీ రెండును సమకూడుననుము. నీ వెన్ని చెప్పినను నా మె వినకున్న ...మిత్తముగ నే నుని కేలుఁ బట్టుమనుము. తండ్రిమాట నిలుపఁదలఁచి గాంధారి యంధు ...పెండ్లియాడెననుము. భీష్ముఁడు పితృసౌఖ్యము ప్రధానముగఁ జేసికొని స్వసౌఖ్యంబు ...ంపఁ డయ్యెననుము. రఘురాముఁడు పితృవాక్యపాలనమునకై వనవాసమున కరిగె ...ను. తనమీఁది మమతచేత నే నింతగా నొక్కి చెప్పవలసివచ్చెననుము. కాంచన ...! బిడ్డకును నీకును నొక్కటియే గావునఁ గార్యసిద్ధి నీవు చెప్పుటలో ...ది. బిడ్డమీఁద జనకునకున్నంత ప్రేమ, బిడ్డకు జనకునిమీఁదనుండుట సహజము ... కాని నీ సహాయమున నిప్పుడది సహజము కావచ్చు. నా హృదయశల్యము నీవే ...కవలయును. చందనావతి నుండి నేను వచ్చులోన నీవామెను వివాహమునకు సిద్ధ ...యవలయును. నా బిడ్డ చెలికత్తెలలో యోగ్యతకు, గురుజనగౌరవమునకు, దాని ... ప్రేమకుఁ బేరువడినదానవు కావున నిన్నీ పనియందు నియోగించితిని. విషయము ... నీవును, నిన్ను విడిచి విషయము నుండఁజాలరు కావున నీకుఁగూడ నీయూర నే ...కాలమైన సంబంధము విచారించి యుంచితిని. అది నీ యదృష్టమువలన లభించినది. ... దిరిగివచ్చినపిదప నీ వెఱుఁగఁగలవు.

కాంచ—(సిగ్గునఁ దలవంచుకొని) దేవా! అమ్మాయి సదసద్వివేకశాలిని. మా ...పురమనస్సు లొక్కటియే యనుమాట నిజమే కాని యీవిషయములో నామాటయే ...సేయునని ధైర్యముతోఁ బలుకఁజాల. అయినను సర్వవిధములఁ గార్యసిద్ధికి నా ...ము లేకుండఁ బ్రయత్నించెద. తనయాస్నేహమే కాని స్వలాభపరాయణత యింతే ... లేదు కావున మీసంకల్పము నెఱవేఱవచ్చును.

మంత్రి—సరే. నీవింకఁ బొమ్ము.

కాంచ—చిత్తము. (నిష్క్రమించుచున్నది.)

మంత్రి—(తనలో) బాలికాసఖీజనమందుఁ గాంచనమాలయే మెత్తని మనస్సు ... తక్కినవాండ్రు దేవతలకుఁ బంచాంగము చెప్పువారు. అదియునుంగాక బిడ్డకు దీని ...పై విశ్వాసము మెండు. ఇదియు నా పన్నినవలలోఁ బడినది. ఈ లక్షణములం ...జూడ నామనోరథసిద్ధి సమీపమునకు వచ్చినట్లు తోఁచుచున్నది. ఇంక మదనున ...ప్రయాణసన్నాహ మెఱిఁగించి, చెప్పవలసిననీతులను జెప్పి నావచ్చువఱకు రాజు ...గానిఁ బ్రతిష్ఠించెద. (పైకి) ఓరీ! యెవఁడక్కడ? మదనుఁ డెక్కడ నున్నాఁడు?

మందరుఁడు—(ప్రవేశించి) దేవా! అబ్బాయిగారు గ్రంథాలయములో న...
పిలుచుకొనివత్తునా?

మంత్రి—అక్కఱలేదు. నేనే వచ్చెదను. దారి జూపుము.

మంద—దేవా! యిటు యిటు (అని కొంతదూరము నడచి యిద్దఱు ... శించుచున్నారు.)

[అంతటఁ జేతఁ బుస్తకము పుచ్చుకొని చదువుచుఁ బీఠముపైఁ గూర్చుండి మ...
ప్రవేశించును.]

మంద—(గదినిఁ బ్రవేశించి) కుమారా! ఇదె నాయనగారు నీ నిమిత్తము... యున్నారు.

మద—(లేచి పుస్తకము మూసి తొట్రుపాటుతో) నాయనా! ప్రణ... చేయుచున్నాఁడను.

మంత్రి—కళ్యాణమస్తు!

మంద—దేవా! నేనుపోయి ద్వారముకడ నుండెద. (అని నిష్క్రమించు...)

మంత్రి—కుమారా! నీ వెల్లప్పుడు గ్రంథకీటకమువలెఁ బుస్తకముల నే... యించి యుండెదవుగాని, లౌకికవ్యాపారములయందు నీబుద్ధిఁ జొనుపవేమి! ... ముగిసినపిదపఁగూడ గ్రంథముల గొడవ యేల?

మంద—నాయనా! వివేకి యావజ్జీవము విద్యార్థియే. విద్యకు సమాప్తి ... అయ్యది పరబ్రహ్మంబునుం బోలె, దేశకాలవస్తువులచేత నపరిచ్ఛేద్యంబై యనా... యనంతంబై తెలయు.

మంత్రి—అట్లయిన మనుష్యుఁ డెల్లప్పుడు గురుకులవాసము సేయవలసిన...

మద—కాదు. గురుకులవాసము కొంతకాలమే. గురుబోధ తల్లిపాల... తల్లిపాలు విడిచి నరుఁ డాహారమును స్వయముగఁ దెచ్చుకొని దేహపోషణము... కొన్నట్లు గురుకులంబు విడిచియు మనస్సున కాహారమైన విద్యను సంపాదింప... ఎట్లన.

మ. తనపూర్వుల్ గణియించి యిచ్చిన ధన మాధారంబుగా నెంతో నే
ర్పున వాణిజ్యము సల్పి లక్షధనంబుంగూర్చు బేహారి నాఁ
ఘనులో పూర్వులు వ్రాసియిచ్చిన మహాగ్రంథంబు లాధారముల్
గ నమ్ముండార్జన సేయఁగా వలయు విజ్ఞానార్థ మెంతేనియున్.

తండ్రీ! వేయుమాటలేల? పుస్తకమువంటి మిత్రము మఱియొకటి లేదు.

మంత్రి—ఈ మిత్రమును విడిచి యింక లోకవ్యవహారములోఁ బ్రవేశించుట ...డు ?

మద—అవసరమైనపుడు.

మంత్రి—ఇదిగో నవసరము వచ్చినది వినుము. మహారాజుగారి యాజ్ఞాప్రకా...నేను జందనావతికి రేపుదయము పోవుదు. నేను వచ్చువఱకు నీవు మంత్రిత్వము ...లయునని రాజుగారి యాదేశము.

మద—రాజ్యతంత్రమున కపరిచితుఁడనగు నేను మంత్రిత్వ మెట్లు సేయఁ...?

మంత్రి—నా యుపదేశబలమున.

మద—సావధానుఁడనయి యున్నాఁడను. ఉపదేశింపుఁడు.

మంత్రి—నా యుపదేశము నీకు రాజనీతివేదమునం బ్రవేశము కలిగించు ...త్రీమంత్రి మగుఁగాక !

తే. గీ. క్షితివిభునిచెంత కన్యుని జేరనీకు
మతని నొరులతో నెపుడు మాటాడనీకు
మాతఁ డేమడిగిన నిన్నె యడుగవలయుఁ
జెప్పఁదగు నుత్తరము నీవె చెప్పవలయు.

...ది మనయధికారము స్థిరముగా నిలుపుకొనుటకుఁ బ్రథమోపాయము. స్వతంత్రా...ణపరులగు దురాత్ములు కొందఱు నేను లేని యెడను గనిపెట్టి రాజుతోఁ గొండె... చెప్పఁ జూతురు. అట్టి పురుషసర్పములకీ యుపాయ మిాశ్వరవేరు. మఱియు,

తే. గీ. పంజరస్థితశుకమట్లు పార్థివుండు
మంత్రి నేర్పిన పలుకులె మఱల ననుచు
నొరులఁ జూడక కోటలో నుండవలయు
భూవిభుఁడు మంత్రిచేతి కీల్బొమ్మగాదె ?

...రా జెవ్వరికేమి ప్రత్యుత్తరము లిచ్చినను మంత్రి యాతనికి చెవిలోఁబోసిన వాక్యా...మే నోట వెలువడవలయు. ఇది రాజువిషయము. ఇఁకఁ బ్రజావిషయమై మంత్రి ...వలసినది చెప్పెద వినుము.

... వట్టిమాటల నాస పుట్టింపవలయును శూన్యత క్రియలలోఁ జూపవలయు
నేఁటేఁటఁ బన్నులు హెచ్చింపవలయును బ్రజలేద్వఁ గృప నటింపఁగవలయుఁ
బ్రజల పత్రికాపారిఁ జైకి మెచ్చవలయు నదనువచ్చినయప్పు డడఁపవలయు
విద్యాభిమానంబు వెలికిఁ జూపవలయు శాస్త్రవిద్యాబోధ చంపవలయుఁ

తే. గీ. ప్రజల విశ్వాసమే రాష్ట్రబలమటంచు
నమ్మినటులుండి, జనులను నమ్మకుండ,
ఖడ్గమునె నమ్మి యేలుట కార్యమగును
ఖడ్గనీతి మించిన నీతి గలుగ దెందు.

మద—తండ్రీ! లౌకికవ్యాపారముల బ్రవేశించుట యింద్రజాలవిద్య శించుట.

మంత్రి—అవును. మంత్రి యింద్రజాలికుని వంటివాడే. ఎట్లన,

క. ఇరువురు నైపుణ్యము తమ, యఱచేతుల జూపనేర్తు, రధికంబుగ ని
ర్వ్యరకుండు వాక్యలాఘవ, కరలాఘవశక్తి జనుల గనుగ్రాముటకుఁ

మద—ఇది నాబోంట్లకు దురవగాహమేమోయని భయపడుచున్నాడను.

మంత్రి—అట్లు కనబడును గాని నిజముగా దురవగాహము కాదు. మనుజ దురవగాహమగు విషయము లోకముననే లేదు. లోకవ్యవహారమునం దొక ప్రవేశించితివా, మనుజరక్తము చవిగొన్న పులివలెనే దానిని విడువుమన్నను విడ

మద—మీ యాజ్ఞాప్రకార మెట్లో నే నీపదునైదు దినములు రాజసన్నిధి కార్యము నడపెద.

మంత్రి—కుమారా! మంత్రియగుటకు నీ మన సొప్పుకున్నదిగదా. పోనీ, నగుట కిష్టమున్నదా?

మద—నాయనా! మంత్రిత్వమునకే యనర్హుడనని నేను భయపడుచ రాజత్వమునకుం దగుదునా?

మంత్రి—తగ కేమి? గద్దె నెక్కించితిమా, పిండిబొమ్మ రాజ్యము చేయగ పరిపాలనాక్లేశము మంత్రిదిగాని రాజుది కాదు.

మద—నేను దాని కనర్హుడ. అది యటుండనిండు. అసంభవములు నస ములునగు విషయములంగూర్చి మనకీ వితర్కమేల? నేను రాజ్యమున కాసప యాకాశపద్మము నందుకొనం జేయిజాచుట.

మంత్రి—ఇది యసంభవము కాదు; యసాధ్యము కాదు.

మద—ఎట్లు సాధ్యమో వాదముకొఱకు విన గోరుచున్నాడను.

మంత్రి—రాజపుత్రికయగు చంపకమాలినిని నీవు వివాహమాడుటవలన.

మద—(చెవులుమూసికొని) హా! ఎంతకష్ట మెంతకష్టము.

తే. గీ. అన్నయని పిల్చె నామె న న్జిన్ననాట
విషయరయును నాకై నేడును బిలుచుకొందు

రక్కసిచెల్లెండ్రవరుస నట్లగుట సిద్ధి
తలఁపరానివారియు నిల్పఁ దగని తలఁపు.

మంత్రి.—(నవ్వుచు)

క. ఎక్కడివావులు మదనా! యెక్కడి వరుసలివి యేల యీ జేలతనం
బక్కలికి యెట్టిచెల్లెలు, నెక్కడి సోదరుఁడ వామె కీవును జెపుమా.

సోదరులకు, నక్క చెల్లెండ్ర సంతానమునకు, నన్నదమ్ముల బిడ్డలకు సోదరభావములు చెల్లునుగాని పూర్వబాంధవములు లేనివారికిఁ జెల్లవు. ఇవి పిలుచుకొనుటకైన సంకేతములుగాని యర్థముగల వావులుగావు. అందుచే నీవామెను మఱఁదలా యని పిలిచిన మఱఁదలగును. చెల్లెలాయని పిలిచినఁ జెల్లెలగును.

మద—అయ్యో! మీ రెన్ని చెప్పిన నా యంతరాత్మ నన్నిందు కొడంబడకున్నది.

మంత్రి—(నిందాగర్భముగా) అంతరాత్మ యొడంబడనీయదేమి? ఈయంతరాత్మలు దేశమునఁ గ్రొత్తగా దిగినవి. మాచిన్నవాఁడు మాగురువు లంతరాత్మ లున్నవని మాకెన్నఁడుఁ జెప్పలేదు. మే మింతవఱకు నెఱుఁగము. ఈనాఁటి యుపాధ్యాయులు పూర్వములేని యంతరాత్మలు, గింతరాత్మలు తెచ్చిపెట్టి విద్యార్థుల మతులు చెఱచి వారిని బాడుసేయుచున్నారు. ఆభ్రష్టులలో నీ వొకఁడవు. నాబోధ నీ తలకెక్కదని నే మొదటనే యనుకొంటిని. ఏలయన,

మ. తమితో నొజ్జలయొద్ద నేర్చుకొను గ్రంథజ్ఞానమే కాని ని
త్యము లోకానుభవంబునం గలుగు భవ్యజ్ఞాన మొక్కింత గ
ల్గమి విద్యార్థులు తామె సత్యనిరతుల్ సద్ధర్మసంచారు లం
చు మది న్గర్వము దాల్చి లౌకికు సతోషుంబోలె గర్హించుచున్.

మద—తండ్రీ! కోపపడకు. నీకు జడిసి నేనందు కొప్పుకొందు ననుము. రాజా నాకీయనిచో—

మంత్రి—ఈయనిచో, రాజమరణానంతర మల్లుని బాఱఁదోలి నిన్ను గద్దె నెక్కించెద.

మద—అయ్యో! ఇది రాజద్రోహముకాదా?

మంత్రి—రాజద్రోహములేదు, గీజద్రోహములేదు. ఈనీతులు తడవిన రాజ్యము పోవును. రాజ్యసంపాదనము చేసినవారిలో రాజద్రోహము సేయనివారెవరు? ఈసింహవర్మమహారాజుముత్తాతయగు చిత్రభానుఁడు వెనుకటి వంశపురాజులలోఁ గడపటి వానియొద్ద సేనాపతిగ నుండి యా రాజుం జంపి గద్దె నెక్కె.

ప్రపంచమున బలహీనములు నశించుటయు బలవత్తరమైనవి మిగులుటయు, తువులయందు సహజము.

> మ. వనరాశి న్మెను చేపబ్రమింగుఁ జెలు చేప న్బట్టి, వన్యంబులో
> ఘనసత్వంబులు స్వల్పజంతు వితతి న్గారించి భక్షించు, భూ
> జనులంచు న్బలియుండు దుర్బలుని నాశంబందఁగాఁ జేయు, శా
> స్త్ర నిషిద్ధం బనరాదు నూ ప్రకృతిధర్మం బిట్టిదే యారయన్.

రాజు మింటనుండి యూడిపడఁడు. సకలజంతువులకు స్వబలతేజోదర కలిమి స్వజాతి జంతువులపై నధికారము కలుగును గాని యది యొకఁడిచ్చునది, డు పుచ్చుకొనునది కాదు. అట్లె కావున్న,

> సీ. మేఁకపోతునకీక మృగరాజబిరుదంబు పెంచి సింహంబున కెవ్వఁడిచ్చె
> గబ్బిలంబునకీక ఖగసార్వభౌమత నవ్వైనతేయున కెవ్వఁడిచ్చె
> వానపామునకీక ఫణివల్లభత్వంబు నాదిశేషున కెవ్వఁ డరసియిచ్చె
> మట్టగిడసకీక మత్స్యనాథత్వంబు నాతిమింగిలమున కేతఁడిచ్చె
> గీ. ధైర్యసారమిచ్చె, దర్పసంపదయిచ్చెఁ
> జండతేజమిచ్చె, శక్తియిచ్చెఁ
> గాక యిచ్చెనే యొకఁడు పట్టముఁగట్టి
> మంచి మార్గమందు, మదన! చెపుము.

మద—నాయనా! రెండుతరములనుండి మన మీ కుంతలరాజుల సొమ్ము దునకు రాజకుటుంబము నెడఁ జూపవలసిన కృతజ్ఞత యిదియే? మన కెంత కాంతయున్నను జంపకమాలిని మొగమైనఁ జూడవలదా? ఆమె మనవిషయమ కదా. ఎంతటి రాజనీతిజ్ఞోత్తములకైన ధర్మభీతి యుండవలదా?

మంత్రి—(కోపముతో) ఏమి? మనము కుంతలరాజులసొమ్ము తింటిమా? నప్పుడు కుంతలరాజులు సొమ్ము వెంటఁదెచ్చిరా? మనము తినుచున్నది ప్రజలసొమ్ము రాజుసొమ్ముకాదు. జాలి దౌర్బల్యచిహ్నము. కృతజ్ఞత యప్రయోజకప్రసంగము. భీతి భీరువుల ప్రచారము. కటకటా! సింగము కడుపునఁ జెవులపిల్లి పుట్టినది ఈవిషయమున నీప్రవర్తనము కనకవర్షము కురియుచుండ గొడుగు వేసికొని మందభాగ్యుని చరిత్రము స్మరణకుఁ దెచ్చుచున్నది. ఓమూర్ఖుఁడా!

> శా. నీచత్వంబున నన్న దమ్ములను, దండ్రిం దల్లి హింసించిరే
> ప్మాచక్రంబు మహీతలేంద్ర తనయు ల్సాధించి చేకొందు రా

భూచక్రం బకలీల నీదు సిగలోఁ బూవాడిపోకుండఁగా
నీ చేతం బడుచుండ వద్దనుటకు న్నీకెట్లు నోరాడెనో.

జ్యపదమన నెట్టిదో నీ వెఱుఁగవు. చూడు.

సీ. ధనరత్న కనక వాహనముఖ్య సర్వసంపదల కాస్పదము సామ్రాజ్యపదము
వైభవంబుల నెల్ల వర్షించు చల్లని ప్రావృడంబుదము సామ్రాజ్యపదము
రాజహంసలు విహారము లొనర్చెడు వినిర్మలమహాహ్రదము సామ్రాజ్యపదము
శ్రితజనంబుల కెల్ల జీవనంబుల నిచ్చి బ్రతికించు నదము సామ్రాజ్యపదము
తే. గీ. మహిత కళ్యాణపదము సామ్రాజ్యపదము
మాద్రి లేనట్టి పదము సామ్రాజ్యపదము
మాట లింక వేయు నేల కుమార ! వినుము
మహిని దేవేంద్రపదము సామ్రాజ్యపదము.

నన్యసాధ్యంబు, బహుతపఃఫలసంచితంబునగు నట్టి సామ్రాజ్యంబు నీకుఁ నేని దండితారాతిమండలుండవై రెండవ యాఖండలుండునుంబోలె వెలయు దువు. అప్పుడు,

సీ. నీరాజితంబౌను నీ పాదయుగళంబు మనుజేంద్ర కోటీర మణులచేత
నిర్వహింపంబడు నీ శాసనంబులు నరపాలపుత్రమండలము చేత
నృత్యంబు లొనరించు నీకీర్తిలక్ష్మి దిగ్దంతిదంతాగ్రరంగములమీఁదఁ
బ్రతివాద మొనరించు బ్రహ్మాండకుహరంబు తతభవత్పటహాభాంకృతుల చేత
తే. గీ. మండితంబగు నీ మహామందిరంబు, దాసచేటవిలాసినీతతుల చేత
కష్టపడుదువె బంగారు గద్దెనెక్కి, చేఁదు మేయుదె రాజ్యంబు స్వీకరించి.

దనా ! దీపమున్నప్పుడె యిల్లు చక్కఁబెట్టుకొనవలయునన్నట్లు నే నుండగా నే బాగుపడు మార్గముల నరయవలయు. నాయనంతరము నీ మొగముఁ జూచువా నుండరు.

మద— (తనలో) ఈయన రాజ్యకాంక్షచే నెట్టి యకృత్యమైనఁ జేయ నుద్యు డై యున్నాఁడు. ఈయనకు నాకు నెన్నఁటికిని సరిపడదు. రాజపుత్రి నాకుఁ జెల్లెలి వి యగుటచే నెన్నఁటి కామెం బరిగ్రహింపనొల్ల. రాజ్య మంతకుమున్నె నా రలేదు. ఈయన చెప్పిన కుయుక్తులఁ బ్రతిహతములు చేయఁగలను. కాని యిది యముకాదు. వాదించినకొలఁది నీయన యున్మత్తుఁడ ట్లగును. కావున ప్రస్తుతమీ నను శాంతవచనముల నుపశమింపఁజేసి ముందుముందు మంచిమార్గమునకుం దెచ్చి యన చేతనే రాజపుత్రీ వివాహము వలదనిపించెదను. (ప్రకాశముగా) నాయనా!

మీరు చందనావతినుండి వచ్చినపిదప మనమీ విషయము మరల ముచ్చటించి మీ మువచ్చినట్లు చేయుదము.

మంత్రి—(సంతోషముతోఁ దనలో) ఇప్పటికి వీని తిక్క తిరిగిన ట్లున్నది. కాశముగా) వత్సా! పితృవిధేయుఁడవై చిరంజీవివై యుండుము. అఖిలకళ్యాణము కలుఁగాక! ప్రయాణము సేయునపుడు మార్గమధ్యంబుననుండియు నవ్వలఁ జందనా నుండియు నీ వనుసరింపవలసిన పద్ధతుల వ్రాసి పంపుచుండెద. ఆప్రకారము నీ మత్తుండవై నడుచుకొనుచుండవలయును.

మద—అక్షరాల మీరువ్రాసినట్లు చేయుదును.

మంత్రి—సరే. నీ విఁకఁ బొమ్ము.

మద—చిత్తము (అని నిష్క్రమించును.)

మంత్రి—(తనలో) బిరుసుతలకల యీ బుడుతని నే డంబఱచునప్పు గృత్యాద్యవస్థయైనది. ఎగురవైచినప్పుడు క్రిందఁ బడనివస్తువు, నాతోఁ బ్రసంగిం పిదప భంగపడని మనుజుఁడు నుండుట యింతవఱకు నే నెఱుఁగను. ఇక్కడి క యేర్పాటులు నేను సంకల్పించిన ట్లయినవి. ఇఁక నచిరకాలములోనే,

తే. గీ. భాగురాయణరాహువు పట్టుకొనఁగ, సంభవించును జంద్రహాసగ్రహణము
ప్రబలపాళిందవంశప్రపంచమెల్ల, గాఢదుఃఖాంధకార మగ్నంబుగాఁగ.

ఈసరికి నేను గథాకలాపము చక్కఁగా వినిపించి కుంతలరంగంబున నా కంబున రెం డంకంబు లాడితిని. చందనావతీపురరంగంబున మూఁడవయంక ప్రయోగించుటకుఁ బ్రస్తుతము నిష్క్రమించెద. (అని నిష్క్రమించును.)

ఇది ద్వితీయాంకము.

చతురచంద్రహాసము.

తృతీయాంకము.

—:(O):—

స్థలము;—చందనావతీపురమందలి రాజవీధి.

[అంతట నొకపురుషుండు ప్రవేశించుచున్నాఁడు.]

పురు—(తనలో) సౌఖ్యపడవలెనన్న నెక్కడ నుండుట కలవాటుపడిన జంతు నే యుండవలెను. పరస్థల వాసము సకల జంతువులకు బాధకరమే.

ఆ. వె. నీటఁదిరుగు మొసలి బైట వచ్చినఁ జచ్చు
బయటఁ దిరుగు ప్రాణి నీటఁజచ్చు
నొక్క నగరవాసి యొండుచో శ్రమఁగాంచు
స్వస్థలంబు ప్రియము జంతు తతికి. 1

చేతనే యీప్రవాసమున మా చుట్టములు నా కన్ని యుపచారములు చేసినను సంతుష్టుఁడను కాక మాయూరుమీఁద మాయింటిమీఁద మనసునిలిపి యచ్చట మీఁద నున్న ట్లుంటిని. ఇప్పుడు మా చందనావతిఁ జేరుటచే నా కేనుఁగు బల లము వచ్చినట్లున్నది. (అని కొంచెము నడచి యిట్టటుఁ జూచి) ఏమిది. నగర ము నీవిధముగా నలంకరింపఁబడినది? ఏమో కాని పురజనులు—

పచ్చిగెలలతోడ తెచ్చి యనంటులు ప్రతిగృహాంగణమందు పాతినారు
అన్నియిండ్లకు మామి డాకుతోరణములు కనులపండువుగాఁగఁ గట్టినారు
అలసూర్యకిరణంబు లవనిపైఁ బడకుండ విరివిగాఁ బందిళ్లు వేసినారు
ఆకాశ మండలం బంట మేడలమీఁద నెత్తుగా టెక్కెంబు లెత్తినారు
తే. గీ. వెల్ల గోడల కెల్లను వేసినారు
పసపు గుమ్మంబులన్నిటఁ బూసినారు
జలము వీథుల నెల్లెడఁ జల్లినారు
వింతముగ్గు ముంగిలులందు బెట్టినారు. 2

ఇవి పండుగదినములు కావుగదా! ఈ యుత్సవమున కేదికారణము చె
రాజగృహమందే దేని కళ్యాణము కాలేదుగదా. చంద్రహాస కుమారునకు వివా
యుండునా? నేను వెళ్లునప్పటి కట్టిమాటలు పుట్టినట్టు లేదు. అదిగో నెవరో
వచ్చుచున్నారు. ఈ మహోత్సవకారణ మీతని నడిగెద. (అని కొంతనడిచి
ఇతఁ డెవ్వఁడో విదేశస్థుఁడులా గున్నాఁడు. విదేశస్థుఁడు మాత్ర మడిగినమాట
రముఁ జెప్పఁడా! (అని సమీపమునకుఁ బోవును.)

[అంతట మందరుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మంద—(తనలో) వెనుక మంత్రిగారితో నీ పురమునకు వచ్చిన ముసలి
'చందనావతీపురమున నీవు చూడఁదగిన దేమియు లేదు. అది బొమ్మచెముడు డొ
తోను, బోడి గోడలతోను నిండిన పల్లెటూ' రని నాతోఁ జెప్పిరి. వారి మ
కేవల మబద్ధములుకదా! ఈ పురము వైభవమున మా కుంతలనగరమును మించియు
ఎంత చూచినను మనసు తీరకున్నది. ఇంకం జూచెదగాక. (అని నడచును.)

పురు—అయ్యా! మీ దేయూరు?

మంద—మా యూరుజోలి నీ కేల? నీకుఁ గావలసిన దేమో యడుగుము.

పురు—ఈ యుత్సవకారణ మేమో యెఱుఁగుదువా?

మంద—ఎఱుఁగుదు. మహామంత్రియైన భాగురాయణుఁడు కుంతలపురమ
యిచ్చటికి విజయము చేసెను. ఆయనను సన్మానించుటకు చంద్రహాసకుమారుఁడు
యీఁ బురమంతయు శృంగారింపఁజేసిరి. నే నా మహామంత్రి పరిజనులలో నొ
డను. నా పేరు మందరుఁడు. నీ దీ యూరు కాదా?

పురు—అయ్యా! నా దీ యూరే! కారణాంతరమున మా చుట్టములం
నేను విదర్భకుఁ బోయి వచ్చుచుంటిని. అందుచే నమాత్య భాగురాయణునిరా
నెఱుంగను. మంత్రిగారి పరిజనుఁడవైన నీకు స్వాగతము. మీ ప్రభువుగా రి
కెన్ని దినము లుందురు?

మంద—నాలుగైదు దినము లుందురు.

పురు—అట్లయిన నే నా మహాత్ముని దర్శనముఁ జేసి ధన్యుఁడ నయ్యెద.

మంద—అట్లే చేయవచ్చు. (అని యిద్దఱు నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.

రంగము. 1.

భాగురాయణుని విడిదియింట నొకగది.

[అంతట మంత్రియైన భాగురాయణుఁడు ప్రవేశించుచున్నాఁడు]

మంత్రి—(తనలో) ఏమియును సందేహము లేదు.

తే. గీ. ముద్దులను మూట గట్టు నెమ్మొగమువాఁడు
కలువ రేకులే యనఁదగు కనులవాఁడు
భవ్యగుణముల కిరవైన వాఁడునైన
నేటి వీఁడు నిశ్చయముగ నాఁటివాఁడు. 3

రాత్ములైన హంతకులు నన్ను వంచించిరనుట నిర్వివాదాంశము. పదునాలుగేండ్ల
జూచినదియైనను వీనిమూర్తి సర్వవిధముల నా కానవాలు పట్టఁదగినదియై
ది. ఈ చంద్రహాసహాతకుని ప్రజ్ఞా విశేషముచేత నే గదా పాలిందవంశ మింత
డినది. ఈదురాత్ముని ప్రయత్నమున నేగదా పూర్వము చూచునప్పుడు రోతపుట్టఁ
చందనావతి యిప్పుడు కుంతలంబును వెక్కిరించున ట్లున్నది.

తే. గీ. పాడు దొడ్లెల్ల చక్కని మేడలయ్యె
బయలు లన్నియు నుద్యాన వనములయ్యె
నిఱుకుసందులు వెడదలౌ తెరవులయ్యె
నాల్గు గుడిసెల పల్లియు నగరమయ్యె.

రాశియైన యీడింభకుఁ డచిరకాలంబున కుంతలంబు నాక్రమింపకున్నె!
మా మదనుని రాజ్యసుఖము భుజింపనిచ్చునే.

శా. ఏరీతిన్ రుచియించు నన్నము మన స్సేరీతి నిశ్చింతమౌ
నేరీతిన్ సుఖనిద్రఁగల్గు నిఁక నేయి న్నాకు నాబిడ్డకుం
గూరాగ్రేసరుఁడై వినీతుఁడయి దుష్టుండై మహీపాలకాం
తారాభీలదవాగ్నియై పగతుఁడుండం బ్రక్కలో బల్లెమై. 5

మాటలేల—

ఆ. వె. నిప్పుకొండచెంత నిలయంబు గట్టుట
పాముపుట్టప్రక్క పండుకొనుట
చంద్రహాసనృపతి సవిధభూములనుండ
ధరణి నన్యుఁడేలఁ దలఁచుకొనుట. 6

తల యెత్తనిచ్చితిమా వీరుఁడు బొమ్మచెముఁడువలెనే పెచ్చుపెరిఁగి కేలయ
నాశ్రయించును. పిల్లయని త్రాచుబామును, శైబ్యాళినిఁ జంపక విడువరాదు.
గదాయని నిష్పార్వక మానరాదు. శుభలక్షణములన్నియుం బట్టిచూడఁ జంద
డు జ్యోస్యులు చెప్పినట్లు మహీమండల మంతయుఁ బాలించునట్లుఁ దోఁచెడి
వున నీతఁ డవశ్యము వధ్యుఁడు. ఈతని నెట్లు వధింతు.

తే. గీ. ప్రబల దుస్తంత్ర సాయక బాణములకు
ననిశ మక్షయ తూణీరమై చెలంగు
నట్టి నాబుద్ధి నిప్పుడే నాశ్రయింతు
నదె యమోఘమగా విజయంబు నమరఁ జేయు.

[అంతట పులిందరాజగు నింద్రదత్తుఁడు చంద్రహాసుఁడుఁ బ్రవేశించుచున్నా

మంత్రి—మిత్రమా! ఇంద్రదత్తా! మాకు నీవు మఱువరాని యుపచారము
తివి. చాలు చాలు! మంత్రినైన నాటంగోలె నే నిట్టి సన్మాన మెన్నఁడు
యెఱుఁగ. నాకే గాదు. కుంతలేంద్రునకైన నిట్టి సన్మాన మెన్నఁడు జరిగియు
నీకుమారుఁడు చంద్రహాసుఁడు నీవును నావిషయమునఁ బడిన శ్రమకు నేను మీ
మెప్పటికిం దీర్పఁజాలను.

చంద్ర—దేవా! మా మీఁది దయచేత మీరు సంతుష్టులు కాకల
యైరిగాని మా సపర్యలవలనఁ గాదు.

తే. గీ. నరులు దేవతార్చనవిధుల్ సలుపువేళ
నతఁడు సృజియించు పూవులే యతనికిత్తు
రట్లె మును మీరు మాకిచ్చి నట్టి సిరుల
మరల నర్పించితిమి గాక మావికలవె.

ఇంద్ర—మీకు మాయెడఁగల యనుగ్రహముచేత నణుమాత్రమైన మా
చారము మహామేరువట్లగపడుచున్నది. ఈ యనుగ్రహమే యిఁకముందును
జూపవలయునని వేఁడుచున్నాను. నన్నుం బెంచిన మీ చల్లని చూపులే చంద్ర
మీఁదఁగూడ ప్రసరించుగాక!

మ. ఇతఁడే యావ ప్రాణమై వెలయు నా; కీతండె నా వంశ సం
తతి నెల్లప్పుడు ధాత్రి నిల్పెడు నిదానం; బీతఁడే నాదు దుః
ఖతమఃపుంజము బాపు భాస్కరుఁడు; నాకందోయి జాబిల్లి నా
వ్రతము ల్పండిన పంట; నాదుకులదీపంబో సుహృద్రత్నమా!

మంత్రి—ఇతఁడే నీమనోరథంబని నే నెఱుంగుదు. నీకును నాకును శరీరం భేదంబులుగాని యాత్మ యొక్కటేఁగదా! అందుచేత నాకును నీ పుత్త్రుం ప్రాణమే. నీవు మిక్కిలి యదృష్టవంతుఁడవు. చంద్రహాసునివంటి కొడుకు దృష్టవంతునకు లభించును? చూడు.

నిరుపమానం బగునిజభుజాబలముచే మస్తరించినవాఁడు మన్నెదొరల
జనసమ్మతం బైనసత్పాలనముచేత విస్తరించినవాఁడు విమలయశము
క్రూరభూపాలనిర్మూలనం బొనరించి కుస్తరించినవాఁడు క్షోణిదేవిఁ
దనవర్తనముచేత ధారుణీజనులందుఁ బ్రస్తరించినవాఁడు రాజభక్తి
నిస్తరించినవాఁడు నిర్నిద్రశక్తి
వైరిపీడాసముద్రంబు పార్థివేంద్ర
వన్నెకెక్కను బాలిందవంశ మిపుడు
కొడుకు కనఁగ నిశ్చయముగ నీకొడుకె కొడుకు. 11

ఇంద్ర—మిత్త్రమా! నీయనుగ్రహాశీర్వాదములె వీని నింతవానిఁ జేసినవి.

మంత్రి—ఇంద్రదత్తా! ఇతఁడు నీకుఁ బదునాలుగేండ్లక్రిందట వనాంతరమున కెఁగదా!

ఇంద్ర—ఔను! అరణ్యమున నర్ధరాత్రమున నిక్షేపమువలె నీబిడ్డ దొరకెను.

మంత్రి—చంద్రహాసా! ఆయరణ్యమునకు నిన్నుఁ దోడ్కొనిపోయి హింసించి వ్వారో యెఱుఁగుదువా?

చంద్ర—అయ్యా! ఆవిషయము నా కంతగా జ్ఞాపకము లేదు. ఎవరో బాధిం నే నేడ్చినట్లు నన్నొయన తీసికొనిపోయినట్లు స్వల్పముగ జ్ఞాపక మున్నది.

మంత్రి—మిత్త్రమ! ప్రపంచమున నెంతటిదురాత్ములైన నుందురు. వికసించని లె జ్ఞానసముద్భవము లేనివాని ముద్దులు మూటగట్టుసుకుమారుని నాలుగేండ్ల ని నట్టడవిలో హింసింపఁ బంపినవారును హింసింప వచ్చినవారును బెబ్బులి ములుగల వింతమానవులో రాక్షసులో గాని సామాన్యమానవులు గారు.

ఇంద్ర—మిత్త్రమ! ఇతనిని వా రేల హింసింపఁ దలఁచిరో కారణ మూహింపఁ న్నాను. ఇతనికడ నగలు లేవు. నాణెములు లేవు.

మంత్రి—ఆదురాత్ములు తమదుష్ప్రారంభములు కొనసాగుటకై యేక్షుద్రదేవత నరబలి యిచ్చుటకై యెత్తికొనిపోయి యీబాలుని నర్పింపఁ దలఁచిరేమొ.

ఇంద్ర—అయి యుండవచ్చును. కాని వా రభీష్టసిద్ధి యేల చేసికొనలేదో?

మంత్రి—అద్భుతశౌర్యము చక్కఁదనము జూచి రాక్షసకంటక
లమునకులు కరఁగఁగలేరో!

ఇంద్ర—అట్లే తప్పక నైయుండవచ్చును. ఆహంతలలో నెవఁడో జా
వాఁ డుండియుండును.

మంత్రి—(తనలో) నామీఁద వీరి కించుకైనను ననుమానము లేదు.
కుఁడు కుంతలంబున నుండుటే యొవరికిం దెలియదు. వీఁడు సన్నానవాలు
లఁడు. ఇంక నా వల పన్ని యీబాలుం జేఁపం బట్టవచ్చును. (ప్రకాశముగ) అట్టి
గండము పిన్ననాఁటఁ గడచినందున నితఁడు చిరంజీవి యై పులిందరాజకులపా
పార్వణచంద్రుఁడై కులయానందప్రదాయకుఁడై సత్ప్రథవర్తియై వర్ధిల్లఁగాక

ఇంద్ర—అమాత్యభాగురాయణునియాశీర్వాద మమోఘ మగుఁగాక!

చంద్ర—మీయనుగ్రహపాత్ర మైతిని గావున నేను ధన్యుఁడను.

మంత్రి—నీ వింకను ధన్యుఁడ వగుదువు.

ఇంద్ర—మిత్రమ! అది యెట్లు?

మంత్రి—రాజా! కుంతలేశ్వరుఁడు భుజబలతులితకుమారుం డగునీకు
చక్కఁదనంబును శౌర్యగాంభీర్యాదిగుణగణంబును శ్రవణానందముగ విని మ
ర్యాయమన్మథుఁ డగునాతనిమూర్తి గని శ్రవణంబులవలె నేత్రంబులనుగూడ
లు చేసికొనవలె నని తలంచి చంద్రహాసుం దనకడకుఁ బంపు మని వ్రాసి వ
చె. ఒక్కనిముసమైన మన మాలస్యము చేయరాదు. చంద్రహాసు నెపుడు చూ
పుడు చూతు నని యమ్మహీశునిహృదయము తత్తఱపడుచున్నది.

ఇంద్ర—అమాత్యా! నీవు వెండియుఁ గుంతలంబునకుఁ బోవునప్పుడు వీ
వెంటఁ గొనిపోవచ్చును.

మంత్రి—అట్లు కాదు. నే నింతలోఁ గుంతలంబున కరుగను. క్రొత్తగా
డుకుచే నిర్జితులైనమన్నదొరలను బిలిపించి యీకముందు వారు కుంతలేంద్రునకు
మముగఁ గప్పంబులు గట్టి బుద్ధిమంతులై యుండునట్లొడంబఱచికొని యిచ్చోట
వను. మహారాజుగారిమన సీయాలస్యమున కోర్వదు. ఈక్షణమున నీకుమారుఁ
లయు. రాజులచిత్తవృత్తులు నీ వెఱుఁగవా! తలఁచినప్పుడే కార్యంబులు కా
వని వారు కోరుదురు గదా! రాజుమనస్సు వర్షకాలనిశాసమయచంద్రమండ
క్షణ మాగ్రహమేఘచ్ఛన్నమై యుత్తరక్షణమునఁ బ్రసన్నమై చల్లఁదనము
చుండును.

ఆ. వె. అవనినాథునాజ్ఞ యనియెడు సుడిగాలి
యెట్లు త్రిప్పి కొట్టు నట్లె తిరుగ
కలసినట్టియల్పవస్తువులే సుమీ
మాదృశు లగుబంట్లు మాట లేల. 12

కావున నీనియాజ్ఞ యవిలంఘనీయము. ఇప్పుడె పయనము చేసి నీకొడుకు
పుము.

ఇంద్ర—అయ్యో! ఇతనిఁ బాసి నే నొక్కనిముసమైన నుండఁ జాల. తల్లి
నిముస మైన నీతనివియోగము సహింపదు. కావున నేనును నాభార్యయు నీనిని
టఁ బెట్టుకొని యరుగున ట్లనుగ్రహింపుము.

మంత్రి—ఇంద్రదత్తా! ఎంత వెలవు! తలిదండ్రులు వెంటఁ గొనిపోవుటకు నీకు
రుఁడు స్తన్యపానము సేయుశిశువు గాఁడు. అభ్యస్తసమస్తశస్త్రనికాయుఁడు, దండి
రాతిమండలుఁడు, సకలవిద్యాపారంగతుఁడు నగుప్రోడ; వానినిమిత్త మింత విచారిం
నేల? రాజదర్శనముఁ జేసి నాల్గుదినములలో మరల నీకడకు వచ్చును. చూడు—

సీ. నీకుమారుఁడు భూప! యాకుమారుఁడె సుమీ సాహసంబులచేత శక్తిచేత
నీకుమారుండు రమాకుమారుఁడు సుమీ సుకుమారతలచేత సొగసుచేత
నీకుమారుఁడు యశోదాకుమారుఁడు సుమీ విజ్ఞానములచేత విద్దెచేత
నీకుమారుఁడు నృపా నాకుమారుఁడు సుమీ మనబంధములచేత మైత్రిచేత
జంకుఁ బొందనేల సందియం పడనేల
రాజునొద్దఁ గడుసురక్షితుండు
నీతనూభవుండు నృపదర్శనముఁ జేసి
చెక్కుచెదరకుండఁ జేరు నిటకు. 13

కావలయు నేని గొంతపరివార మిచ్చి పంపుము.

ఇంద్ర—ఇంతనిరవకాశంబుగా మహారాజుగారికి బాలకుం జూడవలసినయవసర
మి గలిగెనో?

మంత్రి—అది నే నెట్లెఱుఁగుదును? రాజాజ్ఞ. నేను రాజాజ్ఞావాహుఁడ ని
త్త్రిమె యెఱుఁగుము. నీకుమారుం జూచుటకే యని నేఁ దలంచెద. ఈసందర్శనము
త నీకుమారున కేమికల్యాణములు చేకురునో యెవరు చెప్పఁగలరు? తొల్లి దశరథుఁడు
రాబులకొడుకు లైనరామలక్ష్మణులను గాధేయునివెంట నంపుట కెంతయు సంశయిం
ను. కాని, తుదకు వారినిర్గమన మెంతశుభహేతు వయ్యెనో యెఱుఁగవా? (తనలో)
కరణమే దీనికి సాఁగలకల్యాణము. విధి లేక దీనినాశీర్వదించి శుభములగునని చెప్పవలసె.

చంద్ర—(తనలో) నాయనగారు నిర్హేతుకముగ విషాదాయత్తచిత్తుల
న్నారు. వారు సెల విచ్చినచో ననాయాసముగఁ బోయి వత్తు.

ఇంద్ర—అమాత్యా!

చ. ఎఱుఁగుదు నాకుమారకుఁ డహీనభుజాబలదర్పితుం డఁటం
చెఱుఁగుదుఁ గుంతలేంద్రుకడ నెట్టియపాయముఁ బుట్టదంచు ని
ట్లెఱిఁగియుఁ బ్రేమబంధ మొకయించుకయే న్వదలింపలేక యి
ట్లతిమతి నొందఁ జొచ్చె మది యక్కట దుస్సహముల్ వియోగముల్

మఱియు—

తే. గీ. నాదుగృహదీప మైనయీనందనుండు
గృహము నెడఁబాసి యున్న నయ్యహములందు
వేవెలుంగులదోర మింట వెలుఁగుచున్నఁ
జిమ్మచీఁకటుల్ నాయిలు గ్రమ్మి యుండు.

మంత్రి—ఇంద్రదత్తా! ఏమి యీమోహము! ప్రపంచమునఁ గుమారుఁడు నీ
కొక్కనికే లేఁడు. మేమును బుత్త్రవంతులమే. పుత్రస్నేహ మెట్టిదియొ మేమును
డొక యెఱుఁగుదుము. నాకుమారుని రూపజితమదనుని మదనుని విడచి యడవులు
డలు నేరులు దాఁటి యింతిదవ్వు నేను రాలేదా? మేము పుత్త్రప్రేమలేనివారమ
నీ వొక్కఁడవే పుత్త్రప్రేమచవి నెఱిఁగినవాఁడవు? రాజకార్యపరతంత్రు లైనప్పు
దారపుత్త్రులను విడచి చిరకాల ముండవలసివచ్చు. ఆలుబిడ్డలం గౌఁగిలించుకొని యి
నుండుట కాపురుషలక్షణము గాని యుదాత్తపురుషలక్షణము గాదు. ఒకానొకప్పు
ప్రియబంధువులతో మనకు శాశ్వతవియోగమే సంభవింపవచ్చును. బంధుసంయోగ
యోగములు సూర్యచంద్రోదయాస్తమయములవలెఁ గలుగుచుండును. బంధుసమాగమమ
సంతోషమును వియోగమున విషాదము నొందుట వీరపురుషోచితము గాదు. కావున
డియు వితండవాదము లేక కుమారునిఁ బయనము సేయుము. చంద్రహాసా! రాజద
నమున కరుగుట నీ కిష్టమా?

చంద్ర—నాయనగారిసెల వయ్యెనేని నే ననాయాసముగఁ బోయి వచ్చెద.

మంత్రి—అట్లైన నిటు వినుము. కతిపయపరివారమును వెంటఁగొని కుంతలంబు
కరిగి ముందుగ నాకుమారుఁ డగుమదనుం జూడుము. ఇదే నాకుమారునకు నేన
వ్రాసినజాబు. ఈజా బతని కిమ్ము. ఈలేఖం జూచికొని యాతఁడు నీ కుచితసపర్యల
గావించి రాజదర్శనంబుఁ జేయించు. మాపిట నీవు స్వర్గంబునం దున్న ట్లుందువు. ఈవ
ధ్యాహ్నమే పయనమై పోవలయును.

చంద్ర—(జాబునందుకొని) చిత్తము! అట్లు చేసెద. రాజదర్శనంబును మదనునితో సఖ్యంబును నను రెండులాభములు నాకు మీయనుగ్రహంబునం గలుగుచున్నవి. మీ రుండఁగనే నేను మరలి వచ్చెద.

మంత్రి—మంచిది. (తనలో) ఇఁక మరలి వచ్చు టెక్కడిది? పునర్జన్మమెత్తిన మరలి వచ్చుట. (అని నిష్క్రమించును.)

ఇంద్ర—కుమారా!

తే. గీ. మన్నెమూఁకలపై కెత్తివచ్చినపుడు
వేఁటతమి మహాటవులకు వెడలినపుడు
నిన్ను విడిచియుంటిని గాని చిన్నయన్న
యింతయలసట గలుగలే దెన్నఁ డరయ. 16

చంద్ర—నాయనా! దూరప్రయాణ మగుటచే నీమనస్సు క్లేశము నొందుచున్నది.

ఇంద్ర—వత్సా! అదే కాదు. అమాత్యభాగురాయణుఁడు నిన్నుఁ బనుచుటచేత సంచలన మొందుచున్నది. మంత్రులే దుష్కార్యపరతంత్రులు. అందు దుష్టబుద్ధి సార్థక నామధేయము వహించినయీభాగురాయణుఁడు,

క. తలఁచిన తెఱఁగునఁ బలుకఁడు
పలికినచందమున నొక్కపని సేయఁడు నూ
పులమాయలగని యీతని
తల తలలను మార్చి కొత్తతల లిడుఁ ద్రుటిలోన్ 17

తే. గీ. ఈమహామంత్రినాలుక యెల్లయపుడు
సత్యవాక్యదేవతకు శ్మశానభూమి
యన్నృతవల్లిక మొలిచినయాలవాల
మెల్ల బూటకంబులకును దల్లియిల్లు. 18

ఇంద్ర—అగుఁగాక! రాజదర్శనలోలసుఁడ వై పోవుచుంటివా కితనివలన నపాయ మున్నదే?

చంద్ర—కుమారా! అట్లనకుము.

తే. గీ. దూరమం దుండి యేనియు దుర్జనుండు
చేయఁ దలఁచినయపకృతి చేయఁగలఁడు
ఒక్కయూ రంటుకొనఁగ వేఱొక్కయూరు
వానిలుప్తైలు తగిలి దగ్ధంబు గాదె. 19

అందుచేత నితనిని విశ్వసింపరాదు. ఏలయన,

సీ. మెసవువంటకమందు విసము పెట్టించును నిప్పులు దరికొల్పు నిలయ
గూఢ్రహంతలచేతఁ గుత్తుకఁ గోయించు నిద్రలోఁ ద్రోయించు నీటి
దారులు గొట్టించు దండిదొంగలచేతఁ బాఁతుపెట్టించును బ్రతికియు
గొప్పనేరము లెంచి కొరత నేయించును బిచ్చునఁ బడఁ ద్రొబ్బ
నితఁడు సేయనిపనులులే వెందుఁ, గాన
గుడుచువేళల నిం దుండు నడచువేళ
నిదురవోయెడువేళల నిలుచువేళ
మిగుల జాగరూకుఁడ వై మెలఁగుమన్న.

చంద్ర—ఇతఁ డపకారము చేయు నని నీ కేల యనుమానము గలుగ

ఇంద్రి—అతనిహృదయమున నే మున్నదో మన మెఱుఁగఁ జాలము. ర్యచరిత్రమే యనుమానకారణము.

చంద్రి—నేను మిక్కిలి జాగరూకుఁడనై యుండెద. నాకు సెల వి

ఇంద్రి—(కౌఁగిలించుకొని) నాయనా! దేవతలు, గృహదేవతలు, భూ నిన్ను రక్షింతురుగాక !

తే. గీ. నీదుచిఱునవ్వుపేరి వెన్నెలలు లేని
నాఁడు ఘోరకాంతారంబు నాగృహంబు
తేనె లొలుకునీపలుకులు లేనినాఁడు
చిలుక లేనిపంజర మిల్లు చిన్నియన్న.

చంద్రి—అంతిపురమున కరిగి యమ్మగారితోఁ జెప్పి పోయెద.

(ఇద్దఱు నిష్క్రమింతురు

రంగము 2

మంత్రివిడిదియిల్లు.

[అప్పుడు మంత్రియు సేనాపతి యగునుగ్రసేనుఁడును బ్రవేశించుచున్నా

మంత్రి—ఉగ్రసేనా ! ఇంద్రదత్తుఁ డిప్పుడు వచ్చునా? జాముర కాత రమ్మని పనుచుటచేత నేదోపనిపము పన్ని యిప్పుడు రాక రేపుదయ వని వర్తమాన మంపునా?

ఉగ్ర—అమాత్యభాగురాయణునియాజ్ఞ నుల్లంఘించుట దెబ్బలినోట

ని యతఁ డెఱుఁగఁడా? కుబుస మూడ్చినకోడెత్రాఁచు నెవ్వఁడు పడం
బ్రునా?

మంత్రి—ఔను! మందబుద్ధు లైన యిప్పు డతఁడు రానియెడల,

తే. గీ. భస్మపటలంబు గావింతుఁ బట్టణంబుఁ
గోట నేలమట్టముజేతు ఘ్రాఁటలోఁగఁ
బౌరు లందఱ నఱకింతుఁ బరవసమునఁ
జర్మ మొలిపింతు నీశోనిజనము లడల. 23

ఉగ్ర—ఈపాటికి బయలుదేరి వచ్చుచుండును.

మంత్రి—ఉగ్రసేనా! అతఁడు వచ్చినతోడనే నీ వెదుర్కొని సగౌరవముగఁ నాసీనుం జేసి యేదో నెపమున నతనిచేతిఖడ్గముం దీసికొనవలయు. కోఱ లూడి వలె నాయుధహీనుఁడు కూరుఁడయ్యు విక్రమింపలేఁడు. ఆయుధ మూడఁ బె తరువాత నే నొకసన్నఁ జేసెద. అది యానవాలుగ మనగదులలో డాగి యుండు లాతనిపైఁబడి బంధింపవలయు. జోదులతో నీ వట్లు చెప్పి యెక్కడ నుండవల రక్కడ నుండఁ బనిచితివా?

ఉగ్ర—అవు! దేవరవారియాజ్ఞాప్రకారము సకలప్రయత్నములం జేసితి. సైని రాత్రి నిదురవోవకుండ నాయుధపాణులై యుండునట్లు శాసించితి.

మంత్రి—ఇంద్రదత్తుఁ డిక్కడ బద్ధుఁడు కాఁగానే నాసంరక్షణము నిమిత్తము డఁ గొంతసేనను నిలిపి తక్కినసైన్యముతో నీవు కోటఁ జొచ్చి యంతిపురంబు గారము ముందుగా దోఁచుకొని పిమ్మట నగర మంతయుఁ గొల్ల వెట్టవలయు. ఒ పౌరిపుల్ల లైన మిగులకుఁడ ద్రవ్య మంతయు దోఁచి తెమ్ము. దయాదాక్షిణ్యములు చూపని కడ్డువచ్చినవారిని శిశువు లనక స్త్రీ లనక బాలు రనక వృద్ధు లనక వీని వాలముల కెరఁ జేయుఁడు. జాలి దుర్బలలక్షణము. ఇంద్రదత్తునిరాణి యైనమే నినిగూడ మీ రించుకేనియు గౌరవింపక యామె మేనఁ దాల్చినసగలు గూడ దోఁ చి రావలయు. ధనరాసుల నతఁడు భూమిలోఁ బాఁతుపెట్టినయెడలఁ బాఁతును వలసిన దని దాసదాసీజనంబులం బట్టి యడుగుఁడు. వా రవి చూపకున్న దంతం గొట్టియు శూలంబులం బొడిచియు వేఁడిచమురు మేనఁ బోసియు సాముదము డిపినగుడ్డలు కాలుసేతులకుం జుట్టి నిప్పు దరికొల్పియు నానావిధచిత్రహింసలు వారివలన నిక్షేపంబు లున్నస్థానంబు లఱసి గోతులు త్రవ్వి పాఁతులు వెల్లగించి బు గ్రహింపుఁడు, వా రెంతకుం జెప్పకున్న వారిం జంపి యి ల్లంతయుం ద్రవ్వఁ

డు. పిమ్మట నగరమంతయుఁ గొల్లబెట్టుఁడు. నగరముఁ గొల్లబెట్టుట కిదియే మం
సమయము. పగలు కొల్లబెట్టినపక్షమున జనులు జాగ్రత్తపడి తమయర్థంబులు
కొందురు.

ఉగ్ర—మీయాజ్ఞ సత్వరాల జరిపెద.

తే. గీ. బంటులట్లు పౌరులనెల్ల గంతు లిడఁగ
నవఁటిబొందలఁ గ్రియ నరు లవనిఁ గూలఁ
బచ్చినెత్తురు వర్షంబుపగిదిఁ గురియఁ
జూచి యీయుగ్రసేను మెచ్చుదువు నీవ.

మంత్రి—పాలిందుఁ డొంటిగ రాక కొంతపరివారమును వెంటఁ బెట్టుకొని
సతి సమేతుఁడై వచ్చు నని తోఁచెడిని.

ఉగ్ర—ఏదో వ్యాజమున నిరువురికైదువులు దీసికొని యిరువుర నొక్క
నే జేయుదము.

మంత్రి—(తనలో) ఇప్పు డొకసారి యుగ్రసేనుని రాజ్యాశాపాశములచేఁ
ధించి యుబ్బఁజేయవలయు. (ప్రకాశముగ) ఉగ్రసేన! ఈప్రయత్నమంతయు నీప
షేకమహోత్సవమునకుఁ జేయుజతనములు సుమీ!

ఉ. ఎంతయదృష్టవంతుఁడవో హీనకులుం డగునింద్రదత్తభూ
కాంతుఁ, బులిందరాజ్యరమ గాఢముగా మదిలోన రోసి దు
ర్దాంతభుజద్వయాగ్రశపరాజితవైరిమహాధవుణ్ రమా
కాంతపదాబ్జభక్తు నినుఁ గాంతునిఁగా వరియించె మెచ్చవన్.

సిరి గ్రుడ్డి దగుటచేత నిట్టివంద్యప్రజ్ఞుని వరియించె. ఇది యామెకుఁ బ్రాయికమె.

క. వరియించుఁ గులహీనుని
వరియించుఁ గుణవిహీను వరియించును దు
ష్కరునిఁ భీరునిఁ గ్రూరుని
సిరి గ్రుడ్డిది గాకయున్నఁ జేయునె యిట్టుల్.

నేఁటికాలమున కామె గుణవంతునిఁ గూర్చి మేలుపడుచున్నది. నీయదృష్టముచేత,

తే. గీ. తనువు నొవ్వకుండ ధనువుఁ దాల్పకయుండ
సాయకంబుఁ దొడిగి యేయకుండఁ
నెత్తు చెదరకుండఁ జెలువంబు చెడకుండ
సుక్షేమమున రాజ్య మబ్బె నీకు.

ఉగ్ర—అయ్యా! రాజ్యలక్ష్మీపాణిగ్రహణమునకుఁగాని విషయాకరపీడనమున కైనని మీయనుగ్రహమే కారణము.

మంత్రి—ఇంద్రదత్తబంధనము, ధనసంచయగ్రహణముఁ జేసి కృతకృత్యుఁడనై యీయదినములలో నేను రాజసన్నిధి కరిగెదను. నీ విచ్చటనే యుండి పుళిందదేశముఁ బాలించుచుండుము. మీఁద నెల్లశుభములు రాఁగలవు.

[అపుడు కంచుకి ప్రవేశించుచున్నాఁడు.]

కంచు—దేవా! జయము. జయము. సేనాపతిసమన్వితుఁడై పుళిందరాజు వచ్చియున్నాఁడు.

మంత్రి—యథోచితముగాఁ బ్రవేశ పెట్టుము.

కంచు—చిత్తము. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

మంత్రి—ఉగ్రసేన! ఆయుధహీనుం జేయువఱకు సామవాక్యములే ప్రయోగింపవలయునుమా!

తే॥ గీ॥ మృదుకచోగుంభనలచేత మెత్తబఱచి
పిదప బంధింపవలయు నీపృథివిపతిని,
మొదల సాగస్వరం బూఁది బుజ్జగించి
యకల నహితుండికుఁడు పాము నడఁచుఁ గాదె. 27

[అపుడింద్రదత్తుఁడు నతని సేనాపతి యగువజ్రబాహుఁడును బ్రవేశించుచున్నారు.]

ఉగ్ర—పుళిందరాజునకు స్వాగతము!

ఇంద్ర—అమాత్యభాగురాయణున కభివాదనము సేయుచున్నాను.

వజ్ర—మీయుభయులకు విజయ మగుఁగాక!

మంత్రి—రాత్రి ప్రొద్దు పోయినపిదప నిన్ను రావించి నిద్రాభంగముఁ గలిగించుట నాకు విచారకరముగా నున్నది.

ఇంద్ర—కుంతలసార్వభౌమ మహామంత్రి యగు నమాత్యభాగురాయణుఁడే నన్నుఁ గోల్పోయినప్పుడు నానిద్రాభంగ మెంత!

వజ్ర—రాజకార్యములు నిద్రింపవ్వగఁ దోలును.

ఇంద్ర—విచ్చుకత్తులు బూని మందిరంబుల రక్షించుచుండు భటులం జూచి నిద్రాదేవి జడిసి పాఱిపోయి రమ్మని యాదరంబునం బిలుచువఱకు రాదు.

ఉగ్ర—కత్తు లనుటచేత జ్ఞప్తికి వచ్చినది. చందనావతీపురమునఁ గత్తులు మిక్కిలి ప్రశస్తమైనవి జేయుదురఁట నిజమా?

వజ్ర—రాజధాని యగుకుంతలపురంబున నున్న పనివాండ్రకంటె మాచందనావతి వారు ప్రత్యేక నేర్పరులు లేరుగాని మంచికత్తులు చేయువారు గలరు.

ఉగ్ర—నాకును నమాత్యభాగురాయణునకును జెలిమియొకకత్తి గావలె యింపఁగలరా ?

వజ్ర—ఆహా ! మేము చేయించెడిదేమి ! మీయాజ్ఞయే చేయించును.

మంత్రి—చేయించుట కాలస్య మగునేమో ?

ఇంద్ర—అట్లయిన మాయిరువురకత్తులు మీరు కానుకగా గ్రహింపుఁడు. క్రొత్తవి మరలఁ జేయించుకొనియెదము.

మంత్రి—అయ్యో ! మీకు హస్తాలంకారములై యరాతిప్రాణానల కాలభ ములై రత్నఖచితములై యత్యంతప్రియములైన ఖడ్గములను మీహస్తములనుండి గ్రహి ట మీకుఁ గష్టముగా నుండునేమో యని సందేహించుచున్నాను.

ఉగ్ర—అట్టిసందేహములు మీయెడల వారి కుండవు.

ఇంద్ర—పరమసంతోషమున నాఖడ్గము నమాత్యభాగురాయణునకు సమర్ చున్నాఁడను.

వజ్ర—కుంతలసేనాపతికి నాకరవాల మిదె కానుకగా నిచ్చుచున్నాఁడన

మంత్రి—ఇంద్రదత్త! ఈఖడ్గము మనమనోమాలిన్యములను ఛేదించుఁగాక.

ఇంద్ర—అవి యిప్పుడు లేవు. ముందుఁ బుట్టవు.

మంత్రి—ఉగ్రసేన ! ఈరెండుఖడ్గముల నతిశ్రద్ధతో నీవు సంరక్షింపుము. లమున కరిగినపిదప నాఖడ్గము నాకప్పగింపుము.

ఉగ్ర—చిత్తము.(అని ఖడ్గములదాఁచుచున్నాఁడు.)

ఇంద్ర—మిత్రమ ! రేయి యింత ప్రొద్దుపోయినపిదప నన్ను రావించినక మేమి ?

మంత్రి—మహారాజుగారు కొన్నివిషయములు నిన్నడిగి వానికి నీ వేమి త్తర మిచ్చెదవో తెలిసికొని రమ్మనెను. అవి పరమరహస్యములు. అన్యులు విన కావు.

వజ్ర—దేవా ! నే నావలకుఁ బోయెదను.

ఉగ్ర—దేవరవారిసెల వైనప్పుడు వచ్చెద. (అని యిరువురు నిష్క్రమింతు

ఇంద్ర—మహారాజుగారిపలుకులు వినఁ గోరుచున్నాఁడ.

మంత్రి—ఇంద్రదత్త! కొంతకాలమునుండి కుంతలసార్వభౌమునియెడ నీవ త్తేలుభఁగిగా నన్న దని మహారాజుగారికే తోఁచినది. అగర్వము నీకుఁ దగునా !

మ. నిను లోకం బెటులంటిధన్యుఁ డనినన్ నీ కెంతయైశ్వర్య ముం
డిన నీసందనుఁ డెంచి కూరుఁ డయినన్ నీ వెంతసత్కీర్తిఁ గాం

చిన సామంతనృపాలకుండవె కదా శ్రీకుంతలక్షోణినా
థున కారాజును బూరికైనఁ గొన వీద్రోహంబు సామాన్యమే!

ఇంద్ర—(ఆశ్చర్యముతో) మిత్రమ! ఎంతమాట! నేను మహారాజును బూ గొనుటలేదా? మనోవాక్కాయకర్మముల నే నెన్నఁడు సార్వభౌమునిమన ముఁ దలఁపలేదు. దుష్టనరసర్పములు కొనిచెవి చెంతఁ జేరి కొండెపువిసము బోసి టచేత మహారాజుగారిమన స్సట్లు చెడియుండవచ్చును. ఆమహారాజుమనస్సు మైనప్పుడు నీవైన దానిని సరిజేయవలదే?

ఉ. కుంతలరాజపుంగవునకున్ సరిగా నరిగాపు లైనసా
మంతనృపాలకుల్ గలరు మాన్యు లనేకులు, వారిలోన నే
నెంతటిభక్తియుక్తుఁడనొ యెంతవిధేయుఁడనో వసుంధరా
కాంతుఁ డెఱుంగఁ డొక్కొ చిరకాలపుమంత్రివి నీ వెఱుంగవో.

మంత్రి—నీయవిధేయతకు నిదర్శనములు గనఁబడుచుండఁగా నేను మహారాజు పక్షమున నేమని మనవి జేయుదును?

ఇంద్ర—అట్లైన నానిదర్శనము లేవో వినఁ గోరుచున్నాఁడ.

మంత్రి—అందు మొదటి దిది—నీవలెనే సామంతులై విధేయులైన యాటవిక లను మహారాజుగారియాజ్ఞ బడయకుండ బాధించితివి.

మ. అరిగాపుల్ చిరకాలమిత్రులును మాయామర్మముల్ లేనిపా
మరు లాభాగ్యవిహీను లాజకులఁ గొంపల్ దోఁచియుం గాల్చియున్
హరిణంబుల్వలె వేఁటలాడియును నీ వంతంబు నొందించి తె
వ్వరు ని న్నాపని సేయఁగాఁ బనిచిరో వాక్రువ్వుమీ యుక్తిచెన్.

ఇంద్ర—ఇంతేగదా నా నేరము?

మంత్రి—మఱి యొండు గలదు విను—

మ. అవనీనాథుఁ డెఱుంగకుండఁగ రహస్యప్రక్రియన్ బెంచుకొం
టివి నీ వొక్క కుమారుఁ బూర్వపరిపాటిం దప్పి య ట్లేల జే
యవలెన్ గుంతలభూమిపాలకుఁ డనూయాగ్రస్తుఁ డై నీతనూ
భవునిన్ గారియువెట్టు నంచు మదిలో భావించితేఁ జెప్పుమా.

ఇంద్ర—అయ్యో! నావిన్నపముఁ జిత్తగింపుఁడు. కొండరాజులు నాచిన్న నా ండియు మీరాజ్యపుసరిహద్దులలో నుండి సామంతనృపాలకులదేశంబులం బడి గృ మక్షేత్రంబులు దోఁచుకొని ప్రజలకుఁ గలిగించినయలజడి యింతింత యనరాదు ! ఈవిషయములు సామంతరాజులు మీకు విన్నవింప మీరు పలుమాఱు లాకొం

దుర్భరమూఁకలను మీయిచ్చవచ్చిన తెఱంగున మర్దించి బుద్ధి చెప్పి కుంతలేంద్రు
ధేయులుగఁ జేయుఁ డని నాతో స్వయముగాఁ జెప్పుటయే గాక యెన్నో సార
ర్తమాన మంపిరి. మునొక్కసారి కుంతలసైన్యంబుల వారిపైకి మీరు పంపితిరి
యా సేనలు కొండదొరలదాడి కోర్వలేక పరాజయము నొందెను. ఆమాట మీ
నిది కాదు. ఆదురాత్ములు గావించుపీడలు సహింపలేక మున్ను మీరు పలుసారు
రిని దండింపవలసిన దని చెప్పియుండుటచే మేము వారిపోగరడంచి వారివలన
గ్రహించినయర్థంబుల మీకును ఁజనికిని గానుక బంపితిని. ఈయాటవికులం గెలి
తలేంద్రునకు మేము మహోపకారముఁ జేసితిమి గాని యపకారముఁ జేయలేదు. ఆ
త్ములు మాయామర్మములు లేనిమూర్ఖు లని మీ రిప్పుడు జాలినొందుచుండిరి గా
రు గావించుదుర్నయంబులు గన్నులారఁ జూచిన మీ రిట్లనరు. వారు నేల మంగ
నం బెట్టి వేఁచిరి. రాచబాట లరికట్టిరి. స్త్రీలం జెఱఁ బెట్టిరి. వారిచేఁ జిక్కిన
భాగ్యులను వారు దేవతలకు బలియొసంగిరి. ఇండ్లు దోఁచికొని కాల్చిరి. ఇండ్లు
కొన్నప్పుడు ద్రవ్యముఁ జూపు మని గృహయజమానులను జిత్రహింసలు జేసి వా
దుట వారిపసిబిడ్డలను దుత్తునియలుగా నఱికియుఁ జిచ్చునం బడవైచియు నతిఘా
త్యములు జేసిరి. అట్టిదుష్టులు మీమెప్పులకు మీప్రశంసలకుఁ బాత్రము లగుట
మిక్కిలి యక్కజముఁ గలిగించుచున్నది. ఇంక నాపుత్రస్వీకారవిషయమై యొ
మాట చెప్పెదను. సామంతనృపాలకులు పుత్త్రస్వీకృతిఁ జేసికొన్నప్పుడు సార్వ
నియనుజ్ఞఁ బడయుట యాచారము గాదు. నే నొక్కఁడనె గాదు. ఇదివఱ కెం
సామంతులు కొడుకులం బెంచుకొనిరి. వారు మీయనుజ్ఞఁ బడయలేదు. ఏల బడ
దని మీ రడుగలేదు. ఈధర్మసూత్రములు నానిమిత్తమై నిర్మింపఁబడిన వని తో
చున్నది.

మంత్రి—ఏమేమీ ! కుంతలసార్వభౌమునకు నీవు మహోపకారముఁ జే
గా! నీవంటిమందప్రజ్ఞానిసహాయ మపేక్షించుటకు మహారా జంత దుర్బలస్థితిలో లే
పరితాపలవదుర్విదగ్ధుం డగుచంద్రహాసకుమారునిం జూచియు శౌర్యహీను లైన
టవిక రాజులం జంపి పడసినవిజయంబులం దలంచియు గర్వోన్మత్తచిత్తుఁడ వై నీ
రిమును సార్వభౌమునియంతరమును నెఱుంగక యథేచ్ఛముగఁ బల్కుచున్న వాఁ
పుత్రస్వీకారసమయమున రాజాజ్ఞఁ బడయుట యాచారము కాదో? ఈధర్మసూత్రవ
నీనిమిత్తమె నిర్మించితిమా ? ఉగ్రసేనా ! చూచెద వేమి ?

[అపు డుగ్రసేనుఁడు భటులఁ బ్రవేశించుచున్నారు.]

ఉగ్ర—ఇంద్రదత్త! నీ విప్పుడు చెఱలో నున్నవాఁడ వని తెలిసికొనుము.

[కొందఱుభటు లింద్రదత్తునిచేతులు వెనుకఁ గట్టుచున్నారు]

ఇంద్ర—నన్నేల మీరు చెఱఁ బెట్టుచున్నారు?

మంత్రి—రాజద్రోహమునకు.

ఇంద్ర—రాజద్రోహమా! అది మాయింటికుక్క కయినను లేదు. మహారాజు మంత్రుల మను పేరువెట్టుకొని దుస్తంత్రంబులం బన్ని యానృపాలసింహముల నిజ వాగురలం బడఁద్రోచి వారిమనస్సులు విఱిచి ప్రజలకును వారికిని విరోధములు దేశమునందు శాంతి నెలకొల్పుటకు మాఱు నలజడిఁ గలిగించునట్టి దుష్టపరిపా రాజద్రోహులు, దేశద్రోహులు నగుదురు గాని మావంటివారు గారు.

మంత్రి—ఏమీ! మేమే రాజద్రోహులమా? జాగ్రత్త! నాలుకఁ గోయించి ద్రెవ్వ జేయించి, చేతులు ఖండించి చిత్రవధ జేయించెద.

ఇంద్ర—ఇది నీకుఁ గ్రొత్తపని కాదు. పరమేష్ఠి విషూచిమశూచిమొదలగు మ వ్యాధులను సృజించినట్లే జననాశనమునకై యొకానొకప్పుడు నీవంటిదురాచారులను సృజించుచుండును. నీచిత్రవధలు మాకు భయజనకములు గావు. ఏలయన.—

మ. నినుఁ గొండాడినపాతకంబునకు ఖండింపం దగుఁ గాల్క, నీ
కు నమస్కార మొనర్చుదోసమునకుం గోయం దగుం గేలు, వం
గి నతుల్ నీ కొనరించుహేతువున శిక్షింపం దగుం శీర్షముం,
దనదుష్కర్మఫలంబులం గుడుచకుండ న్వచ్చునే యేరికిన్. 32

మఱియు,

తే. గీ. జంతువులజీవనస్థితి జాగరణము
కాలధర్మంబు నొందుట గాఢనిద్ర
మేల్కొనుట పునర్జన్మంబు, మృత్యు వనిన
వెఱపు గల్గదు సుమ్మి వివేకులకును. 33

గ్రంథమునకు మొదట నీ వాడినప్రియభాషణంబులు పీఠికలు గాఁబోలు. ఈ కంబునకుఁ జంద్రహాసప్రేమణము పూర్వరంగము గాఁబోలు! ఖడ్గగ్రహణము న గాఁబోలు! ఆహా! గొప్పకుశీలవుఁడవు. ఓహో! ఏమిప్రేమ నభినయించి హృదయమున నెంత విస మున్నది! నిరాయుధుం జేసి బద్ధుం జేయుట నిలువెల్లఁ డలు గలనీవంటిపంద కుచితమైనపని. శూరుఁడవైన, సత్కులజాతుఁడవైన, నభి కము నీహృదయంబున నున్న నాకరవాలము నా కిచ్చి బంధింపుము. ఛీ! అడుఁది కన్న సౌభాగ్యరాలు, సర్పములు, బెబ్బులులు మొదలగుదుష్టజంతువులను గ్రార్య

మున నీతోఁ బోల్చుట వాని నవమానించుట. నీతివిహీనుఁడ వైననీవు మహా
త్ముఁడ వయ్యు నాకంటె కొక్కుపురుషులాగునఁ గనఁబడుచున్నాఁడవు.

మంత్రి—ఉగ్రసేన! పరాభవగ్రహావిష్టుఁడై యొడ లెఱుంగక ప్రే
లీదురాత్ముని నావలగదిలో బంధింపుము. సింహశార్దూలాదిఘాతుకజంతువులను
ప్రయోగములచే సాధించుట ధర్మవిరుద్ధము కాదు.

ఉగ్ర—అది యెన్నఁడు ధర్మవిరుద్ధము గాదు. మీవంటివారు ధర్మ
చేయుదురా?

ఇంద్ర—నీముఖసందర్శనము మహాపాతకహేతువు. కావున న న్నా
గొంపోవుట నా కుపకారము.

ఉగ్ర—నీ కుపకారము సేయుటే మా సంకల్పము. రా.

ఇంద్ర—ఇదె వచ్చుచున్నాను. పద. పద. (తనలో) అహాహా! ఐ
లెంత చంచలములు!

> గీ. క్షణముక్రిందట నొకమహీకాంతుఁడ నయి
> యపుడె కారాగృహంబున కతిథి నైతి
> క్షణములో నెండ క్షణములో గాలివాన
> కలిమిలేములు కావడికడవ లరయ.

ఆహా! ఈదురాత్ముఁడు మా చంద్రహాసున కేమియొగ్గు దలఁచి కుంతలంబు
నో గదా! నావిషాద మతనియాపదఁ దప్పింపఁ జాలదు. ఈశ్వరేచ్ఛ యెట్ల
యట్లు జరుగు.

> క. అమృతంబు విషప్రాయము
> కమలాక్షునికరుణ దొలఁగుకాలమునందున్
> గమలాక్షునికృప గలిగిన
> నమృతం బగు విషముసయితె మరనిముసమునన్.

(అని యిరువురు నిష్క్రమింతురు.)

మంత్రి—(తనలో) ఓయాశా! నీప్రభావము వర్ణనాదుస్సాధ్యము కదా

> మ. జనహింసల్ ప్రియఖేలనంబు లగు, వాంఛల్ హెచ్చు నీ వావహిం
> చినవేళన్ హృదయంబు తాయి యగు దాక్షిణ్యంబుచే ల్పెఁడెకన్
> మన సాక్రోధమహాగ్నికిం గొలిమి యై మండున్ విజృంభించి నం
> దనులున్ దండ్రులు నన్నదమ్ము లనుభేదం బుండ దింతేనియున్.

ఓభగవతీ! భక్తాభీష్టప్రదాయినీ! కాత్యాయనీ!

గీ. చంద్రహాసశోణితబిందుసమితి యనెడు
పూల మును నిన్ను నర్చింపఁ బూనియుండ
హంత లోనరించి రంతరాయముల నిపుడు
సేతు నిర్విఘ్నముగఁ బూజ చిత్తగింపు. 37

గీ. భాగురాయణచరిత్రప్రబంధమందు
ముగిసె మూఁడంకములకథ ముచ్చటొదవ
నాలుగవయంక మాడును నాసుతుఁడు
మాయాలను బన్ని చంద్రాస్త్రచయమునందు. 38

త్రి జరుగుదోషములోఁ జిక్కుడు ద్రవ్యంబు నుగ్రసేనుఁడు గాని, బంట్లుగాని
ండ నేను వేయికన్నులఁ గనిపెట్టుకొని యుండఁగలయు.

(అని నిష్క్రమించును.)

ఇది తృతీయాంకము.

చతురచంద్రహాసము

—:o:—

చతుర్థాంకము.

[అపుడు చంద్రహాసుఁడును చారాయణుఁడును కంచుకియుఁ బ్రవేశించుచున్న

చంద్ర—చారాయణా! పరిజన మాచెట్లక్రిందఁ బటకుటీరములలో యున్నది కదా! నేను క్షణకాల మీయుద్యానవనమున విహరించి పరిశ్రమ కొనియెద. ఇందు మనము ప్రవేశింపవచ్చునేమో వనపాలకుల నడుగుము.

చారా—కుమారా! అట్లే చేసెద. ఓయీ! వనపాలకా! ఈయు వన మెవ్వరిది? మే మిందుఁ బ్రవేశించి క్షణకాలము విశ్రమింపవచ్చునా? చున్నావు! ఇది యమాత్యభాగురాయణునితోఁటా! ఇందు యథేచ్ఛముగా విహరింపవచ్చునా! సరి సరి! మంచివాఁడవు! కుమారా! రమ్ము. వనము బ్రవే

చంద్ర—చారాయణా!

క. తనయింటికి నతిథులమగు
మనకును స్వాగత మొసంగ మలయానిలునిన్
వనలక్ష్మి పనుచుచున్నది
యనుపమసుగంధ మనెడునర్ఘ్యముతోడన్.

చారా—కుమారా! అందుచేత వనలక్ష్మి నీ కిప్పుడు దర్శనీయురాలు.

చంద్ర—అయ్యా! ఈవనరామణీయక మెంతచూచినఁ దనివిసనక యుం

సీ. ఎండ గన్పడకుండ నిలఁ గ్రమ్ముకొను చెట్లనీడలు వెడదపందిళ్ళు గాఁగఁ
జెలఁగి యిట్టటుఁ బాఱు చిలుకలబారులు పచ్చనితోరణప్రతతి గాఁగ
వనదేవతాదంతవైఖరిఁ దనరారుపూలు ముత్తియములప్రాలు గాఁగ
సకలజనానందసంధానకరము లౌ పరభృతస్వనములు పాట గాఁగఁ
బూదుమారంబు పైఁ జల్లు బుక్క గాఁగ
నవవసంతోత్సవంబున నతిశయిల్లి

యమలినద్విజసంతర్పణములు గలిగి
యౌవనము బొల్చుఁ బెండ్లివారిల్లుబోలె. 2

చారా—పెండ్లికొడుకుఁ బెండ్లికూఁతురు లేని పెండ్లివారిల్లు శోభిల్లదు గదా! నీపందిళ్ళనడుమ నిలిచిన నీవు పెండ్లికొడుకు వని తలంచెదను.

చంద్ర—కన్యాప్రదాతలు మనకొఱ కిక్కడ సిద్ధముగ లేరు.

చారా—అది నీ వెట్లు చెప్పఁగలవు. మహారాజసందర్శన మెట్లు పరిణమించునో?

చంద్ర—ముదిమిచే మతి చలించి యసందర్భములు పలుకుచున్నావు. ఇంక నీ లు కట్టిపెట్టి వనసౌందర్యముఁ జూడుము. ఈమహీజములు సకలాలంకారములు నయంగనల ట్లున్నవి. ఇదియెల్ల వసంతునిప్రభావము గదా!

. తనరాజ్యంబున నున్నవృక్షములు సైతంబుం గడుఁ శోభమై
దనరంగా వలె నంచు నెంచుచు వసంతక్ష్మాతలేంద్రుండు క్రొ
న్ననజొంపంబులతోఁ వినూతనలతాంతశ్రేణితోఁ బండ్లతోఁ
దనరం జేసె మహీరుహంబుల నిజౌదార్యంబు శ్లాఘ్యంబుగన్. 3

చారా—కుమారా! ఈపువుఁదోఁట నాకంటికి—

గీ. కుసుమదుండు వసంతుండు గురువు గాఁగఁ
చిలుకలును గండుఁగోయిలల్ శిష్యతతిగఁ
దన్మృదూక్తులు మదనవేదముగ నహహ
కామశాస్త్రకళాశాలగతిఁ దనర్చె.

చంద్రి—ఇది నాబుద్ధికి సిద్ధాశ్రమమువలెఁ దోఁచుచున్నది. ఎందుచేతనన,

. చలికిన్ వానకు నెండకున్ వెఱపు లేశం బేనియున్ లేక యా
కలముల్ దించు దిగంబరాకృతి నరణ్యావాసముం జేసి ని
చ్చలు నానందముతోడ మాధవపదాబ్జాతద్వయిం గొల్చుచుం
గలకాలంబును నీమహాంగములు వానప్రస్థుల ట్లుండుటన్. 5

చారా—కుమారా! ఈపులుఁగులు మిక్కిలియాత్మగౌరవముఁ గలజంతువులు ! ఎట్లన:—

మ. తలిదండ్రుల్ శ్రమ జెంది కూరిచినవిత్తం బిచ్చి పోకున్న లో
కుల యాచింపక బంధుసంతతికి ప్రేఁగుంగాక యెల్లప్డు రె
క్కలనే నమ్మక పొట్టపోసికొని పేద్కం బ్రొద్దులం బుచ్చెడున్
గలిమిం గ్రుళ్ళక లేమిఁ గుందక కడున్ సంతుష్టచిత్తంబులన్. 6

చంద్రి—చారాయణా! అంతేకాదు. పరోపకారార్థ మిదం శరీర మను మాట యీపులుఁగులయందు సార్థక మగుచున్నది. ఎట్లంటేని,

మ. తనగానామృతధారచే నరులకెంతె ప్రీతి గావించెదుఁ
తనమాంసం బిడి చంపుచున్న నరు మేనం గండలం బెంచెదుఁ
దనచర్మంబులఁ గోశ్య నద్భుతపదార్థవ్రాతముం గూర్చు శ్లా
ఘ్యము లీపుల్గులజీవితంబులు తదన్యంబు ల్గదుఁ వ్యర్థముల్.

చారా—కుమారా! ఎంతసేపు నీవిహంగముల నే మెచ్చెదవు గాని యీ కోకిలం జూడవేమి?

గీ. విరహిణీజనంబులమీఁద విచ్చలవిడి
యలరువిల్తుఁడు నెట్టి జుటల యూహాంకరించి
చెలుకుగడతుపాకులనుండి చిమ్మునట్టి
గుండ్లబా రన నీతేఁటిగుంపు లలరు.

చంద్ర—ఓయీ! ముసలివాఁడ వైనను శృంగారరసాసక్తి ని న్నింకను వీడ లేదు. ఇది నా కట్లు తోఁచుట లేదు. వసంతుని కతిథు లైనబ్రాహ్మణులవిధమున నా కంటి కివి యగపడుచున్నవి. చూడు—

మ. వెలయంగా మధుపద్విజాళికి లతాపీఠంబులం బెట్టి య
య్యలరుందేనియపానకంబు లిడి దాహం బంతయుం దీర్చి య
వ్వల లేదె మ్మొరకీవన విసరి సంభావించి వైశాఖపూ
జలు గావించు వసంతుఁ డెంతయు యశస్సంపాదనోత్సాహి యై.

చారా—కుమారా! పడుచువాఁడ వైన నీకు శ్రవణానందకరముగ నుండవలె నని వర్ణనము శృంగారరసప్రధానము జేసితిని గాని నాకో ఆకుఁ గాదు. ఈచమత్కారము జూడు—

గీ. పల్లవసమాగమంబున నల్ల మలరి
పీనుదోయికి మిక్కిలి విందు గాఁగ
పాడుకోయెల వెలయాండ్ర పాటలకును
శ్రుతు లొసఁగుచున్న వీతేంట్లు రుతులచేత.

చంద్ర—చారాయణా!

గీ. కడుపు నిండంగఁ బూఁదేనెకల్లు ద్రావి
క్రొత్తవార లున్నా రనుగొంత లేక

వదరుచున్నట్టి తుమ్మెదకదుపుఁ జూడు
చెనఁటిశ్రాగుఁబోతుల కెందు సిగ్గు గలదె. 11

చారా—ఇందుచేతనే మద్యపానము నిషిద్ధమైనది.

చంద్ర—చారాయణా! మార్గాయాసముచేత బడలియున్న నాయంగములు విశ్రాంతిఁ గోరుచున్నవి. కావున విశ్రమించుటకు నాకేదైనలతాగృహము జూపుము.

చారా—(ఇట్టిటుఁ జూచి) కుమార! అదె చూడుము. భానుకిరణదుర్భేద్యముగ నున్న యాలతాగృహము నిజపుష్పసౌరభంబులచేత నిన్నక్కడకుఁ బిలుచుచున్నది. అందు మెత్తనిపూసెజ్జకూడ గలదు. అందించుక నీవు విశ్రమింపుము. నేనును నీలోన రాక యమాత్యభాగురాయణునిపుత్రున కెఱిఁగించి వచ్చెద.

చంద్ర—అతీవచప్పరము మిక్కిలి రమణీయముగ నున్నది. పద వెళ్ళుదము.

(అని యిద్దఱు నిష్క్రమింతురు.)

[అంతట విషయయును సఖి యగు కాంచనమాలయుఁ బ్రవేశింతురు.)

విషయ—సఖీ! కాంచనమాల! నీమాటకు నే నేమిప్రత్యుత్తరము జెప్పఁ గలను? నా కేమిచేయుటకుం దోఁచకున్నది.

తే. గీ. తల్లిదండ్రులయానతి దాఁటఁ జాలఁ
దలిరువిల్తునిదాడికిఁ దాళఁజాల
నెమ్మనమ్మునఁ గోర్కెలు నిలుపఁజాల
సిగ్గువెంపున మీతోడఁ జెప్పఁజాల. 12

కాంచ—చెలీ! విషయా! నాకడ నీ కంతసిగ్గేలనమ్మా? చేటికలమనస్సు లంతఃపురాంగనలమనోరథములు దాఁచుకొనఁదగినబరిణలుకదా!

విషయ—సఖీ! ఎఱుఁగుదును. నీకడ నున్నచనవు నాకు మఱియెవ్వరికడను లేదు. నీ కెఱిఁగింపఁ గూడనివిషయములు నా కెవ్వియు లేవు. ఆఁడుబిడ్డలమీఁదఁ దండ్రి కెంతయధికార మున్నదో చూడు—

తే. గీ. కన్నెమన చెట్టు లున్నదో కన్గొనక యె
యిచ్చవచ్చువానికిఁ దండ్రి యీయవచ్చు;
అవుదాన మిచ్చెడునప్పు డమ్మనపుడు
దాని నడిగి యిచ్చునె యజమానుఁ డెందు. 13

కాంచ—చెలీ! నిన్నంతగారాముస బెంచినమీనాయనగారు నిన్నుఁ జెఱు పాయముగఁ జేయుదురా?

విమ.య—చేయు కేమి ! పాత్రాపాత్ర లెఱుంగక పవిత్రచరిత్రము లేని ... ణునకు గోదాన మిచ్చినట్లె యేదో స్వప్రయోజనము మనస్సులోఁ బెట్టుకొని న... సేనున కియ్యఁ దలంచుచున్నాఁడు. చండాలుని సమీపింప నొల్లనిభాండసుఁడట్ల... మన స్సుగ్రసేనునికడకుఁ బోవుచున్నది. మనస్సాన్నిధ్యము గలిగినపిమ్మటఁ గదా సాంగత్యము. కూటమునం దనురాగము ప్రధానము.

క. అనురాగం బనియెడు ల
క్షను సనవిల్తుఁ డనుస్వర్ణకారుం డదికిం
చునఁట వధూవరహృదయము
లను గదలీఫలయుగంబులాగునఁ జెలియా.

కాంచ—చెలీ ! నే నది యెఱుఁగకపోలేను. అనురాగము లేనివానిపై ... నిల్పు మని కన్య నడుగుట పల్లమునుండి మెరకకు నీటికాలువఁ ద్రవ్వుట.

విమ—ఓసీ ! యెఱిఁగి యెఱిఁగి యుగ్రసేనునిమీఁదఁ గూర్మి నిలుపు మ...ట్లుపదేశించితివే ?

కాంచ—మీనాయనగారు చెప్పుమన్నమాట జెప్పితిని. నీవు చెప్పినయ... మాయనతో మరలఁ జెప్పెదను.

విమ—నాయనగారు చెప్పవచ్చును. నే నేమని యుగ్రసేనుని వరింతు నే...

మ. ఎలప్రాయంబును జూచి మేల్పడుదునో యాతండు మేలాగొనం
బులప్రోవంచును జెట్టఁబట్టుదునొ రూపుం జూచి కామింతునో
కులముం గన్గొని వానిఁ జేరుదునొ నాకుఁ నచ్చుసల్లక్షణం
బులలో నెయ్యది యున్నదో యట నిజంబుం జెప్పవే నెచ్చెలీ.

కాంచ—కన్య క పేక్షణీయము లగులక్షణము లేమియు వానికడఁ గనం...

విమ—చెలీ ! ప్రపంచమున ననేకు లిట్లే తమబిడ్డలను ధనకాంక్షచేతను మోటచేతను బంధువులనిర్బంధముచేతను ననురూపవరాన్వేషణము సేయఁజాలక ... చేతను వరునకుఁ దగినకట్నములు గానుకలు నిచ్చుటకుఁ దగినసామర్థ్యము లేక ... చేతను,

సీ. పూఁటకు గతిలేనిపుట్టుపేదను నైన విద్దె యెఱుంగనిమొద్దు నైనఁ
బసరమెల్ల దూలినముసలిదయ్యము నైన నెన రోకించుక లేని నీచు నైనఁ
దలలు మార్చెడుజగద్వంచకాధము నైనఁ గులగౌరవము లేనికూళ నైన
వినయసంపద లేనివీఁటిఁడి నైనను బరమలుబ్ధుం డగుపాపి నైనఁ

బ్రాణమిత్రుఁ డంచుఁ బ్రాఁతచుట్ట మటంచుఁ
గట్టిపెట్టుచుందురి కన్నియలను
నెట్టివారి కైన హితము లోఁ దలఁపక
తల్లిదండ్రు లౌర ! దయ దొఱంగి. 16

కాంచ—అమ్మా ! యెవరో కొందఱు గాని యంత ఱట్లు చేయుదురా.

విమ—కొందఱు గాదు. అనేకులు చేయుదురు. నీ వన్నట్లు కొంద ఱయినను, తండ్రి యాకొందఱిలోఁ జేరినవాఁడు. చెలీ ! నిష్పక్షపాతమనస్సుతో నీ వొక్కమాట చెప్పవే. అతని మొగమైనఁ జూడ నొల్లనిదానను వానిపాణిగ్రహణ మెట్లు చేయుదునే ? అతనితో నెట్లు గాపురము సేయుదునే ? వాని చెట్టఁబట్టుట దున్నపోతు చెట్టఁబట్టుట గాదా ! చెలీ ! నాజనకుఁడు నిద్దురవోవుతఱి నన్ను నీట విడుచుట మేలు. విషము వెట్టి చంపుట నాకు మహోపకారము. ఒక్కసారి క్రూరఖడ్గముతోఁ గుత్తుక గోయుట మిక్కిలిప్రియము. ఓసీ ! నానిశ్చయము త్రికరణశుద్ధిగాఁ జెప్పుచున్నాను వినుము.

తే. గీ. పసపుబొం దని మెడ కొక్క పలుపుఁ జుట్టి
కా దనక యుగ్రసేనుఁడ స్తంబమునకుఁ
గలినుఁడై నన్ను మాయయ్య గట్టునేని
నదియె యురితాడు నా మెడ కంబుజాక్షి. 17

కాంచ—సఖీ ! అమంగళవచనములు నోట రానీయకుము. అమ్మా ! నీమనో ... యంతయు నే నెఱుఁగుదును. నిజముగా నీతండ్రి నీకు మహోపకారము చేయుచున్నాఁడు. ఈవిపత్సముద్రమునుండి నిన్నుదరిఁ జేర్పఁగల తెప్ప యేమున్నది? ఈవివాహముఁ జేసికొనక తప్పదేమో యని నేను భయపడుచున్నాను.

విమ—(కోపముతో) ఏమీ ! తప్పదా? నాకీ యాపదఁ గడువంబెట్టఁగల నెచ్చెలులు మువ్వు రున్నారు.

కాంచ—ఎవ రా నెచ్చెలులు ?

విమ—సఖీ ! మీరు గారు.

క. ఎన్నటికి దిక్కుమాలిన
కన్నెలపాలిఁటికిఁ గామగవు లామువురుఁ
మిన్నక విను చెప్పెద ని
ప్పున్నది నీరున్నది విసమున్నది నాకుఁ. 18

కాంచ—(చెవులు మూసికొని) సఖీ! అయంగళము ప్రతిహత మగు
సఖీ! ఆసన్నకల్యాణ మగు నీ విట్టిపలుకులు పలుకఁ దగదు. నీ కింతకష్టముగా
దని విను నేని నీతండ్రి తన మతము మార్చుకొనవచ్చును.

విష—ఓసీ! నాతండ్రిమనస్సు వజ్రము. నాబాష్పజలముల నది తడిసి
బడదు. ఇంక నాయాశ లడుగంటినవి. ఈరాచకులమునఁ బుట్టుటకంటె నే పేద
నయినఁ బుట్టిన నింతకన్న సుఖపడుదునుగదా! కొట్టుకొనకు నే నొకపక్షి నయి
నను సుఖింతును. ఆహాహా!

మ. పులుఁగుంగన్నెలు తొంటిపుట్టువున నేపున్నోంబులం జేసెనో
తలిదండ్రుల్ పెల వీయకుండఁ దమలో దాంపత్యముల్ గూర్చ్చ
చలగింవీవెలతూఁగుటుయ్యెలలపై నవ్వారిగా నూఁగుచుక్
గలకాలంబును గేరుచుక్ నగుచు నానందాబ్ధి నోలాడెడుక్.

కాంచ—సఖీ! రాచకన్నియలుమాత్రము తమతమయభీష్టములం బడయ

విష—వా రెంతయదృష్టవంతులో విదర్భరాజనందన యగురుక్మిణి నిజస
పశుపాలుం డని గోపాలదేవు నధిక్షేపించి శిశుపాలున కియ్యఁదలఁచినపుడు వా
ల్పము భగ్న మగునట్లు యదువంశజలధిచంద్రుం డగువాసుదేవు నే చెట్టఁబట్టినట్లు
వంతుం డగుబలదేవుఁడు తన్నుఁ బాండవమధ్యమున కీయక దుర్యోధనున కీయఁ
నపుడు వాసుదేవానుగ్రహంబునఁ దనమనోనాయకుఁ డైనయర్జునుని సుభద్ర పెండ్లి
నట్లు, నిజమనోరథంబుల సిద్ధి నొందించుకొనుటకుఁ దక్కనకన్యలకు సాధ్యమా
రవతారపురుషుల నాశ్రయించుటచే వారు కోరినకోర్కె లన్నియుఁ బండినవి. అ
నుంగాక వా రెవ్వరో యొక్క పురుషునిమీఁద వలపు నిలిపిరి. ఉగ్రసేనసాంగత్య
కక్కఱలే దనుచుంటిఁ గాని నే నింతవఱ కెవ్వరిపైన వలపు నిలుపలేదు. నీ
కొకనమస్కారము.

తే. గీ. అతివ యుగ్రసేనపిశాచ మావహించి
పీడ సేయకుండిన నాకుఁ బెండ్లి వలదు
బ్రహ్మచర్యవ్రతము బూని బ్రహ్మవిద్య
నభ్యసించి నే నాగార్గియట్టు లుందు.

కాంచ—చెలీ! నీ వింతకటకటంబడ నక్కఱ లేదు. నీయిష్టదేవత యైన
యని యనుగ్రహమున నీవలపులకుఁ దావల మగువరుఁడు లభింపకపోఁడు. అ
మొ్రక్కకొనుము.

విష—అనుదినమును ప్రమొ్రక్కుచు నేయుంటిని. ఇప్పుడు మఱియొకసారి మొ

కడుపార నేదేవిఁ గాంచి కొండలరాజు వేల్పులఁగమిలోన వినుతికెక్కె
చెలువార నేదేవి చేయిబట్టి ముక్కంటి యొకయింటివాఁ డయియుండఁగలిగె
చనువొప్ప నేదేవి చంద్రార్ధకోటీరునరమేను జీలిచి యాక్రమించె
సెనరొప్ప నేదేవి నిర్జరావళిఁ బ్రోవ మహిషదానవు నాజి మట్టుపెట్టె
ఆ. వె. నళినగర్భురాణి నారాయణునిరాణి
యూడిగంబు సేయునువిద లెవతె
కట్టి యాదిశక్తి నఖిలజగన్మాత
నభిమతార్థసిద్ధి కాశ్రయింతు. 21

కాంచ—సఖీ! నీవు భగవతి యగు కాత్యాయని నతురపుష్పములతోఁ బూజిం గాన నామె సంప్రీత యయి నీ కనురూపవరుని నచిరకాలంబునఁ గూర్చు. నీ ఖేదము కొంత శమించుట కీపువ్వుఁదోఁటలో నిటు నటు దిరుగుదము రమ్మ.

విమ—సఖీ! యీవిహారములు జనకుఁడు నామనంబునఁ గావించినప్రహారముల నపనయింపఁ జాలవు. అయినం గొండొక ప్రొద్దుపుచ్చుటకు నీవెంట వచ్చెదము. (అని యిద్దఱు నడచుచున్నారు.)

కాంచ—కల్యాణీ! వసంతమహారాజుపరిపాలనము మిక్కిలి ప్రశంసనీయము! ఇంతకుమున్ను వనభూములు బరిపాలించినశిశిరభూపాలుఁడు భూరుహప్రత మిక్కిలియాకలపాటు గావించి మోడుపఱచి యందు నివసించుద్విజావళి కన్నము లేఁ జేసి బహుళార్తిఁ గావించెను. ఈవసంతభూపాలుఁడో వనభూములు సకలసమృద్ధములై ద్విజులకలకలనాదములు గలిగి శోభావంతములై యుండునట్లు జేసెను. దేశాంతరముల కరిగినద్విజశ్రేణి మరల వచ్చి యిందుఁ గాపురముండెను.

విమ—కాంచనమాలా! ఈవసంతమహారాజు పరిపాలనమున నున్న యీద్విజ కెంతస్వాతంత్ర్య మున్నదో చూడు—

మ. అరి వెట్టం బనిలేదు స్వార్జితము కా నర్థంబులన్ లంచ మె
వ్వరి కీ నక్కఱలేదు, మంత్రులమహాద్వారంబులన్ నిల్వ న
క్కఱలే, దెయ్యది తోఁచునో యదియె పల్క న్వచ్చుఁ, బోవచ్చు నె
వ్వరితోఁ జెప్పక యిష్టమౌకడకు నీ స్వాతంత్ర్య మెం దున్నదే. 22

కాంచ—ఇట్టిస్వేచ్ఛ యేభూములలోను లేదు.

విమ—సఖీ! నాతోఁటలో నున్నపులుఁగుల కున్నపాటిసుఖమయిన నాకుఁ గలుగక నాతండ్రి చంద్రహాసముతో నాగొంతుఁ గోయఁ దలఁచుకొన్నాఁడే.

కాంచ—చెలీ! ఆచంద్రహాసమే నీకుఁ బూలదండ యగుఁగాక!

[అంతట లతాగృహమునఁ బండుకొని చంద్రహాసుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

విష—సఖీ! సఖీ! అటు చూ డటు చూడు. అపువ్వుటీరమునఁ బండుకొ
వా రెవరె?

కాంచ—(చూచి) కల్యాణి! యెవరో క్రొత్తవార ట్లున్నారు.

విష—దాపునకుఁబోయి మేలుకొనియున్నారో నిద్రించియున్నారో చూచి

కాంచ—(పోయి చూచివచ్చి) సఖీ! గుఱ్ఱువట్టి గాఢనిద్ర బోవుచున్నా
అతఁ డపూర్వపురుషుఁడు. మనయూరు గాదు. మనదేశము గాదు.

విష—బ్రాహ్మణుఁడా, తదితరవర్ణస్థుఁడా?

కాంచ—రూపరేఖావిలాసములం బోల్చి చూడ నతఁడు క్షత్రియకుమారు
తోఁచుచున్నాఁడు.

విష—ప్రక్క నెవరైన నున్నారా?

కాంచ—ఎవ్వరు లేరు. సఖీ! ఈప్రశ్నలవసరములో నన్ను దడుప
నీవు స్వయముగా వచ్చి యతనిం జూడుము.

విష—సఖీ! పరపురుషసందర్శన మెట్లు చేయుదునే?

కాంచ—నిదురించుచున్నప్పుడు చేయవచ్చును. అయినను జూచినపిమ్మట
పురుషుఁడు గాకపోవచ్చును.

విష—భావగర్భితము లయిన నీమాటలు గట్టిపెట్టి నన్నటకుఁ గొనిపొమ్ము

కాంచ—సఖీ! నిన్ను నే గొనిపో నక్కఱలేదు. నీయాత్రమే నిన్న
దోడ్కొనిపోవును. (అని యిద్దఱు లతాగృహము సమీపింతురు.)

విష—(చూచి) సఖీ!

తే. గీ. జనకుఁ డవతారముల నెత్తి జగతిఁ దిరిగె
నేటి కవతారములు దాల్చి యేనుఁగూడ
వసుధఁ జరియింపరా దని పంతగించి
మనుజుఁ డై వచ్చినట్టి మన్మథుఁ డితండు.

కాంచ—చెలీ! నిజమె. సహధర్మచారిణి యయినరతీదేవియు నతనితోఁ
మహీమండలమున నవతరించి యుండుటం జేసి యామెను వెదకికొనుచు నతఁ డిందు
యుండవచ్చును.

విష—రతీదేవి యెం దున్నది?

కాంచ—ఎందున్నదో యెవ్వ రెఱుఁగుదురు. ఇం దుండవచ్చును.

విమ.—(చిఱునవ్వుతో) చాలు! నీపరిహాసములు.

కాంచ—పరిహాసము గాదమ్మా! నేను నిజమే చెప్పితిని. మన్మథుఁ డున్న చోట నే రతి యుండును.

విమ.—సఖీ! ఈపురుషరత్న మేవంశఖనియందు జనియించెనో కడుసార వంతం గని యేతల్లిదండ్రులు ధన్యు లయిరో యితనికి నివాసస్థానమై యేభూమి పుణ్యభూమి యయ్యెనో యీతనినామధేయముం దాల్చి యేవర్ణము లక్షరము లయ్యెనో తెలియ లేదుగదా!

తే. గీ. దానిపున్నెంబె పున్నెంబు, దానిచక్కఁ
దనమె చక్కఁదనము, దానితనువె తనువు,
దానిజన్మంబె జన్మంబు, వీనిఁ గూడి
యఖిలభోగంబు లేయింతి యనుభవించు. 24

మఱియు—

తే. గీ. అడవిఁ గాచినవెన్నెల యౌవనంబు
పదటఁ గలిపినపన్నీరు భాగ్యరేఖ
శూన్యగృహగతదీపంబు సోయగంబు
ఈనృపాలనందను వరియింపకున్న. 25

కాంచ—నామధేయాదు లీయనను లేపి కనుగొందమా?

విమ.—సఖీ! నిద్రాభంగము చేయరాదు. ఈయనవైఖరిఁ జూడ నధికపరిశ్రమ ముచే బడలినట్లు గనఁబడుచున్నాఁడు.

కాంచ—అట్లయిన నీయనవృత్తాంతము మన మెఱుఁగు టెట్లు?

విమ.—ఆయనంత టాయన మేల్కాంచువఱకు క్షణకాల మిచ్చట నిలిచి యాలాపసముద్రమున నోలలాడుదము.

కాంచ—ఆసముద్రతరంగములలోఁ బడి నీ వెక్కడికి గొట్టుకొనిపోవుదువో యని భయపడుచున్నాను.

విమ.—నే నెక్కడికిఁ గొట్టుకొనిపోను. ఇక్కడనే యుందును.

కాంచ—ఔనౌను. ప్రేమ యను జిగురుచే నీపాదము లీస్థానమున తంటుకొని యున్నాడిరాకున్నవి. కాదు కాదు. ఎవఁడో యశరీరుఁ డైనవిలుకాఁడు తనబాణపరంపరచేఁ గదలకుండ నిన్నరికట్టి యుండఁబోలు!

విమ.—సఖి! నీయిష్టమువచ్చినట్లు నన్నుఁటకు నీకు సమయము దొరకినది.

కాంచ—భగవతి యైనకాత్యాయని వెంటనే నీప్రార్థనము సఫలము చేసినది.

విమ.—సఖీ ! యిల్లలుకఁగానె పండుగ గాలేదు. నావంటిమందభాగ్యు
కంతయదృష్టము పట్టునా ?

శా. ఈరాజన్యుని కేలు పట్టుటకు ము న్నేకన్య సద్భక్తిమై
నారాధించెనో స్వర్ణపుష్పములతో నాయద్రిరాట్కన్యకకా
గారుణ్యామృతవృష్టిలం గురిసి యాకాత్యాయనీదేవి యే
నారీరత్న మనోరథాంకురముల న్వర్ధిల్లఁ గాఁ జేయునో.

కాంచ—కాత్యాయనీదేవికి నీయందు సంపూర్ణానుగ్రహ ముండుటచేత
మనసుకు నచ్చునట్టియనుకూలవరునిఁ జేయిబట్టుకొని తీసికొనివచ్చినట్లు నీయొలదో
దీసికొనివచ్చి, మనసారఁ జూచి యానందింపు మని నీకన్నులముందఱఁ బడవై
దేవి చేయవలసినపని యైనది. ఇఁక నీ పనియె కొఱఁత.

విమ.—నాపని యేమున్నది ?

కాంచ—నీగుణములచేత నితనిని బంధించి వశంవదుని జేసికొనుటే.

విమ.—ఓసీ ! నీనోరు విశృంఖలమై వదరుచున్నది.

కాంచ—అది కాలప్రభావము. మున్ను మూఁక లయినకోయిలలు వసంత
వాచాలతఁ జూపవా ?

విమ.—సఖీ! చూడుచూడు. నిద్రలో నతఁడు మందహాసము చేయుచున్నా

కాంచ—కలలో నీవంటిరసికురా లెవ్వతెయో సరసోక్తులచే నతని న
యుండును.

విమ.—నీపరిహాసము పారము మీఱినది.

కాంచ—నీమోహము వెల్లివిరిసినప్పుడు నాపరిహాసము పారము మీఱ

విమ.—ఓసీ ! ఆయన యొత్తగిల్లుచున్నాఁడు. మెలఁకువ వచ్చునేమో
లకుఁ బోదము రా.

కాంచ—మెలఁకువ రాలేదు.

విమ.—ఓసీ ! ఒత్తగిల్లినప్పుడు ప్రక్కలోనుండి యేదో క్రిందఁబడినది.
చిన భూర్జపత్రమువలె నున్నది చూడు.

కాంత—ఔను ! అడుగులచప్పుడు గాకుండ బొటనవ్రేళ్ళమీఁద నడచి
భూర్జపత్రముం దీసికొనివత్తునా ?

విమ.—అది యేదో జాబై యుండవచ్చును. ఒకరిజాబు కరు చూడఁ గా

కాంచ—మన మాయనరహస్యములు దెలిసికోవద్దు. ఈయన యెవ్వరో
కొందము.

విష.—అట్లయినఁ దీసికొనిరమ్ము.

కాంచ.—(మెల్లగా నడచి భూర్జపత్రముం దెచ్చి) ఇదిగో నమ్మా! ఇది యేదో వ్రాతవలె నున్నది.

విష.—(పుచ్చుకొని చూచి) ఔనే! ఇది మాతండ్రివ్రాతవలె నున్నదే. ఈ లేఖ మాయన్నయైన మదనునికి వ్రాయఁబడినది. కాని, యీ నవమన్మథుఁ డేల యీ లేఖావాహకుఁడు గావలెనో?

కాంచ.—విషయముఁ జదువుము.

విష.—ఇదిగో చదువుచున్నాను—

శ్రీరస్తు చిరంజీవి యగు మదనుని మీ జనకుఁడు భాగురాయణుఁడు చిరాయురారోగ్యములు గల్గునటు లాశీర్వదించి వ్రాయునది :—

సీ. ఈతండు పోలిందుఁ డింద్రదత్తసుతుండు చంద్రహాసుం డని జగతిఁ బరఁగు

కాంచ.—ఓహో! పులిందరా జగు నింద్రదత్తునికుమారుఁడా యితఁడు!

విష.—(తనలో) హృదయమా! నీ కిపుడు కొంతయాశ కలిగినదా?

కాంచ.—తరువాతఁ జదువవమ్మా!

విష.—

ఇతఁడు సద్గుణరాశి యితఁడు విద్యలప్రోవు స్తవనీయ మీతనిశౌర్యశక్తి
చిరకాల మీతఁడు జీవించియుండెనా యరిగాపులను జేసి యఖిలనృపులఁ
గుంతలరాజ్యంబుఁ గొఱలేక పాలించు నేవిధంబున నైన నీనృపుండు

తే. గీ. మనకమిత్రుఁడు గావున మదన! నీవు
ఏను లేనని సందియం బింతపడక
యెట్లు సేయుదు నని భయం బింతపడక
విషము నీతని కియ్యవే వేగ్రతోడ. 27

కాంచ.—(ఆశ్చర్యముతో) ఇది యేమిటమ్మా! విషయ మతిదారుణముగా నున్నది.

విష.—సఖీ! తండ్రిగారిపూర్వవృత్తాంత మెఱిఁగినవారి కిది యాశ్చర్యము గలిగింపదు. తండ్రిగారే కాదు. రాజకార్యపరతంత్రులమాటలు ముఖ్యమలే యివి. వారికి—

తే. గీ. లేవు పాపపుణ్యంబులు లేదు జాలి
లేవు నియమముల్ దైవంబు లేదు సుమ్ము
లేదు లవమైన లోకాపవాదభీతి
పురుషకారంబె నైన మీపూరుషులకు. 28

తే. గీ. ప్రాణములు దాల్చుజాళువాపసిఁడిబొమ్మ
మేను గైకొన్న క్రొక్కారు మెఱుపుదీఁగ
మూర్తిఁ దాల్చినమరునిసమ్మోహనాస్త్ర
మగును గాని యీయెలనాఁగ యతివ యగునె.

తే. గీ. అలరుతూపులు మెత్తని వగుటఁ జేసి
కార్యభరముల పైఁ బనిసేయఁ జాల వనుచుఁ
గ్రొత్తయలుఁగుల సార్జింపఁ గోరి మారుఁ
డలరుఁబోఁడివాల్చూపుల నాశ్రయించె.

వీ రిరువురు నేవో ముచ్చటలు చెప్పుకొనుచున్నారు నేను ప్రక్కను ని[...] వారిసంభాషణముంబట్టి యీయామె యెవ్వరో తెలిసికొనియెద.

విష—సఖీ! నామనసు నాయొద్ద లేదే. నే నెట్లు పూవులు గోయఁగల[నే]

కాంచ—ఔను! నీతల మనశ్శూన్యమై చిలుక లేనిపంజరము ట్లున్నది.

చంద్ర—(తనలో) ఈమెమనస్సు పరాయత్తమగుట కేమికారణము చెప్ప[...]

విష—నీ వన్నట్లు నామనఃకీర మామదవతీమందారముపై వాలినది.

చంద్ర—ఆహాహా! మదవతీమందారుఁడై యీమెమనస్సు నాకర్షించిన య[...] ధన్యుఁ డెవఁడో!

కాంచ—పాఱిపోయినచిలుక వెండియుఁ బంజరముఁ జేరుటరిది.

విష—చెలీ! నామన స్సెప్పుడు కుదుటఁబడునో తెలియదు. అమాత్యభా[గు]రాయణునిబిడ్డనైన నే నింతమనోవ్యథఁ బొందవలసివచ్చు నని కలలో నైనఁ దలంపలే[...]

చంద్ర—(తనలో) ఏమీ! యీమె యమాత్యభాగురాయణుని పుత్రికా[!] మనస్సా! ఇది నీ కందనిఫలము. ఆశపడకుము. ఓభగవానుఁడ! కామదేవ!

తే. గీ. దుర్లభపదార్థములమీఁదఁ ద్రోచి మనసు
గార్యసిద్ధి సత్వరముగఁ గలుగనీక
ప్రజల బాధించి సంతోషపడెదు, లేఁడు
పుడమి నినుఁబోలు నెఱజాణ పుష్పబాణ.

కాంచ—సఖీ! నీసోదరుఁడు మదనుఁడు నీమనోరథసిద్ధి చేయును. విచా[ర] పడకుము.

[అంతట మదనుఁడు చారాయణసమేతుఁడై ప్రవేశించుచున్నాఁడు.]

కాంచ—సఖీ! అదిగో నీసోదరుఁడు వచ్చుచున్నాఁడు.

విష—ఓసీ! ఇతఁ డేమిచేయునో యీపొదరింటిచాటున నుండి విందము రా[...]

(అని యట్లు చేయుదురు.)

మద—ఆర్య! చారాయణ! ఏఁడీ చంద్రహాసుఁడు?

చారా—అయ్యా! మొదట నీలతాగృహంబునఁ బవ్వళించెను. ఇప్పు డిందు లేఁడు. అదిగో! యాపొన్నచెట్టునీడను నిలిచియున్నాఁడు.

మద—(చూచి తనలో)

తే. గీ. కుసుమబాణున కరయ సగోత్రుఁ డితఁడు
చందమామకుఁ జేరువజ్ఞాతి యితఁడు
సుందరుఁ డగువసంతునిచుట్టమి తఁడు
కానిచో నిట్టియందంబు గలదె యొందు. 35

చారా—కుమార! చంద్రహాస! ఇతఁడే యమాత్యభాగురాయణునిపుత్రుఁడు మదనుఁడు. నీరాక విని వచ్చియున్నవాఁడు.

చంద్ర—మదన! నీ సందర్శనమున ధన్యుఁడ నైతిని. ఈయుద్యానవనమున నాటఁబడినమనస్నేహబీజ మచిరకాలమున మహావృక్షమై ఫలించుఁగాక!

మద—చంద్రహాస! వసంతసన్నిధానమున నాటినయాబీజము మహావృక్షము గాఁ బరిణమింపక పోదు.

తే. గీ. మనసు కలసినమిత్రులు మనజనకులు
రెండు మేనులు వారికి, హృదయ మొకటె
వారిబిడ్డలకు మనకు వారిమైత్రి
సహజముగ సంక్రమించుట సఖుల మనఘ. 36

చంద్ర—అందుచేతనే నీజనకుఁడు నాజనకు నొడంబఱచి నన్ను నీయొద్దకుఁ బుత్తెంచె.

మద—పుత్తెంచుటకుఁ గారణ మేమి?

చంద్ర—నీజనకుఁడు స్వయముగా వ్రాసినయీలేఖయే కారణము దెలుపును.

(అని జాబిచ్చును.)

మద—(జాబు నందికొని చదువుకొని) ఓహో! సంతోషము. సంతోషము. మాతండ్రి తనవివేకమునకు దీర్ఘదర్శిత్వమునకుఁ దగినట్లు చేసినాఁడు. చంద్రహాస!

తే. గీ. అన్యపూరుషుం డనుకొన నాప్తుఁ డైతి
పరుడ వనుకొనఁ బోరానిబంధు వైతి
యతిథి వనుకొన మాయింటియల్లుఁ డైతి
మాట లేటికి గారాబుమఱఁది వైతి. 37

చంద్ర—(ఆశ్చర్యముతో) మదన ! నీమాటలు నా కర్థము గాకున్నవి.

మద—ఈజాబు మాతండ్రి నీకు వినిపింపలేదా ?

చంద్ర—లేదు.

మద—అట్లయిన విను. (అని జాబు చదువును.)

చంద్ర—(విని) ఆహా ! ఇందులకా యమాత్యభాగురాయణుఁడు మిక్కిలి గూఢముగా నన్నిటకుఁ బంపినది. మహాత్ముల ప్రారంభములు ఫలానుమేయములు గదా ! మదన ! ధన్యుఁడ నైతిని.

శా. నావంశంబు పవిత్రమైనయది ధన్యంబయ్యె నాజన్మముఀ
నావిజ్ఞానము నాదుబాహుబలముఀ నాశౌర్యధైర్యంబులుఀ
మీవియ్యంబున వన్నె కెక్కెనవి నూ మీతండ్రికారుణ్యపా
రావారంబునఁ దేల్చినాఁడు ననుఁ బ్రారంభించి యీకార్యముఀ 38

మద—అయ్యా ! అట్లు కాదు. మేమే ధన్యుల మైతిమి. ఏలయన,

తే. గీ. జాతిరత్నంబు స్వర్ణభూషణముఁ జేరఁ
జిగురువిల్తుఁడు సంకల్పసిద్ధుఁ డగును
తమ్మిచూలిపూనిక తుదఁదాఁకు నింకఁ
గామ్యమైనట్టి మీసమాగమముచేత. 39

రమ్ము మాగృహంబునకుఁ బోదము. దైవజ్ఞులఁ బిలిపించి సుముహూర్తము నిర్ణయించి నేఁడో రేపో వివాహము జేసెద.

చంద్ర—నాతలిదండ్రులు లైన రావలదా ?

చార—అయ్యా ! జననీజనకు లీయనవివాహము గన్నులపండువుగాఁ జూడ నువ్విళ్ళూరుచున్నారు.

మద—అంతవఱ కాఁగుటకు వీలు లేదు. అమాత్యభాగురాయణుఁడు చండశాసనుఁడు.

తే. గీ. సూర్యచంద్రులగతులట్లు నూటి దప్ప
కుండ నతనియానతి సెల్లు మండలమునఁ
దద్గతులు దప్పనేడ నుపద్రవములై న
యట్లె యతనియానతి మీఱ నాపద లగు.

చంద్ర—విధినియోగమునకట్లె చతురాస్యుఁ డైనమీతండ్రినియోగమునకుఁ బద్ధుఁడను. (తనలో) అహాహా ! నేను బెబ్బులిగుహాకో మసకపుపాముపుట్టకో బోవుచున్నానని నిష్కారణముగా మాతండ్రి భయపడెను.

తే. గీ. భాగురాయణామాత్యుండు పయికి మిగులఁ
గఠినుఁ డయ్యును లోఁ గనికరము గలఁడు
స్వాదుజలమును గుంజు లోపల వహించి
పైకిఁ గఠిన మగు టెంకాయపగిది గాఁగ. 41

భాగ్యములు దైవాధీనములు గాని మనుష్యాయత్తములు గావు.

మ. అనుకూలం బగు నేని దైవము నరుం డంభోధిలో నున్న కా
ననమధ్యంబున నున్న శీతనగశృంగం బెక్కి కూర్చున్న నె
వ్వనియత్నంబులు లేకయే స్వయముగాఁ బ్రాపించు నెన్నేనిశో
భనముల్, పౌరుష మంతయుం జెడును దైవప్రాతికూల్యంబునన్. 42

(అని మదన, చంద్రహాస చారాయణులు నిష్క్రమించుచున్నారు.)

కాంచ—సఖీ! మనోరథవృక్షము పూలు పూఁచినది. నేఁడో రేపో ఫలించును.

విష—చెలీ! నిజమే గాని నాజనకునిదుస్తంత్రము లనియెడుఁ గొడ్డలివేట్లున నీ మనోరథవృక్షము కూలకుండవలయును గదా! అన్నిటికిని నాభారము శ్రీకాత్యాయనీదేవి దే.

(అని యిద్దఱు నిష్క్రమింతురు.)

ఇది చతుర్థాంకము.

చతురచంద్రహాసము

:o:

పంచమాంకము.

[అప్పుడు భాగురాయణుండు ప్రవేశించుచున్నాఁడు.]

భాగు—(తనలో) దేశకాలపాత్రము లెఱిఁగి నడపునట్టి ప్రౌఢ యుండవలయును గాని యౌషధములకుఁ బనికిరానిమూలిక లేదు ; కొఱగానిమనుష్యుఁడు లేఁడు.

క. చీఁపురుకట్టల కైవడి
కాపురుషుల నైనఁ దా నొకానొక వేళం
జేపట్టవలయుఁ జూచి తన
వ్యాపారము దీరుకఱకుఁ బ్రాజ్ఞుఁడు ధృతితోన్.

ఇందుచేతనే గదా యుగ్రసేనుం జేపట్టి కార్యసాధనము జేసికొంటిని. నాప్రయోగించిన రెండుమాత్రలతో వాఁడు తొంటిజాడ్యముఁబాసి నాకు గులామై నాచేతిబంటై నే నెందువైచిన నందుఁ బడుచున్నాఁడు. వానిసాయమున నింద్రదత్తుని బంధించితిని. ఇఁక నిచ్చట—

ఉ. కాటికిఁ బ్రాఁతకా పగును గా విసముం దిని చంద్రహాసుఁ డీ
పాటికి, నాకుమారుఁడు నృపాలుని మెప్పును గాంచియుండు నీ
పాటికి, నుగ్రసేను చెయి బట్టఁగ నానుత సమ్మతించు నీ
పాటికి, నింక మామదనుపా లగు రాజ్యము, మాట లేటికిన్.

మదనుఁడు నేను వ్రాసిన లెఖంగునఁ జేసి యుండునా ! ఏల చేయఁడు ? వాఁడు మాత్రము మనుష్యుఁడు కాఁడా ? వసుంధరాపరిపాలనకాంక్షయు రాజపుత్రికాసమాగమకుతూహలంబును జీర్ణవృక్షమువంటి నాకే యుబలాటముఁ గలిగించుచుండ వానికాశలు బుట్టింపవా ? నామనస్సు లెటుల నట్లుండునో తెలిసికొనుటకై మొదట వాఁ డడ్డదిడ్డముగా వాదించియుండును. పిదప స్వలాభ మపేక్షించి నాయుపదేశము తన

శుభావహ మని యెంతెఁగియుండును. ఇదిగో! నాగృహము. ప్రవాసదుఃఖితునకు స్వగృహాదర్శనము సకలశ్రమాపనోదము. ఏమిది! నాయిల్లు కలకలలాడుచుఁ గల్యాణ నిలయమై యున్నది. ఈమామిడాకుతోరణము లేమి! ఈయలంకారము లేమి! ఈ పందిళ్లేమి! హృదయమా! నీ వేమివార్త విందునోకదా! ఏమివార్త యని సంశయింప నేల? మామదనునివిద్యావినయసౌందర్యాదినిరుపమానగుణంబుల నెద మెచ్చి కుంతలేంద్రుఁడు తనకూఁతుం జంపకమాల వాని కిచ్చి వివాహము చేసియుండును. నే నూర లేనప్పు డంతతొందరపడి యతఁ డేలచేయును? ఏమో! రాజు శతవృద్ధు. ఆసన్నమరణుఁడు. నేను వచ్చువఱకుఁ దాను జీవించుట కష్ట మని యట్లు చేయఁగూడదా? అట్లే కానియెడల నాయింట నీకల్యాణలక్షణము లేల యుండవలెను? దీనికిఁ గారణ మరయుటకు నాహృదయము తత్తఱపడుచున్నది. ఓరీ! ఎవఁడురా యక్కడ? ఏఁడీ! మదనుఁ డేఁడీ? మదనుఁ డేఁడీ?

[సేవకుఁడు ప్రవేశించి]

సేవ—దేవా! ఈగదిలో నున్నాఁడు. ఇటు దయచేయుఁడు. ఇటు దయ చేయుఁడు.

భాగు—(గదిలోఁ బ్రవేశించి) మదన! మదన! నేను వ్రాసినచొప్పునఁ గార్య నిర్వాహకము చేసితివా లేదా?

మద—(లేచి) తండ్రీ! నమస్కారము. మీరు వ్రాసినచొప్పననే తూ చా తప్ప కుండఁ జేసితిని.

భాగు—బాగు మదనా! బాగు! పితృవాక్యపరిపాలకుఁడ వగుని కభ్యుద యము గల్గుఁగాక! నాయభీష్టప్రకారము నీవు చేయుటంజేసి యిప్పుడు నాహృదయ శల్య మూడిపోయినది. మనసు ప్రశాంత మైనది. మదనా! నీ వట్లు చేయుటకు సాహసింప వనుకొంటిని

మద—తండ్రీ! నీయాజ్ఞ నుల్లంఘింతునా?

భాగు—వత్స! కుమారుఁడవన్న నీవే కుమారుఁడవు. పితృవాక్యపరిపాలనంబున రఘురాముఁడు భృగురాముఁడు నీకుం జాలరు.

మద—పితృవాక్యపరిపాలనము పుత్త్రులకు విధిగదా!

భాగు—కుమార! ఈతోరణములేల కట్టఁబడినవి? ఈపందిళ్లేల నిర్మింపఁబడి నవి? గృహమున కీయలంకార మేలచేయించితివి?

మద—తండ్రీ! వివాహమునకు గృహాలంకారము చేయుట సముదాచారము గదా!

భాగు—ఏమీ! వివాహమైనదా? అహా! నే ననుకొన్నట్లే సంపూర్ణమైన యదృష్టము నాకుఁ బట్టినది. కుంతలరాజ్యలక్ష్మి మనయధీనమైనదా? రాజు చిట్టచివరకుఁ జంపకమాలికను నీకే యిచ్చి వివాహము జేసెనా? నేను సన్నిధిని లేనందులకు విచార వించుకయును లేదు. కుమారా! నన్ను గాఢాలింగనము జేసికొనుము. నా మదనుఁడు కుంతలమహారాజయ్యెఁగా! ఎంతపుణ్య మెంతిపుణ్యము!

మద—(తనలో) ఏమిది! ఈయన మిక్కిలి యసందర్భముగ మాటలాడుచున్నాఁడు. (ప్రకాశముగ) తండ్రీ! నీపలుకులు నా కర్థ మగుట లేదు. రాజు చంపకమాల నిచ్చి నాకు వివాహము చేసెనని నీ కెవ్వరు చెప్పిరి? నేను కుంతలరా జగుటేమి? నిన్నఁగతాళి సేయుటకుఁ గిట్టనివా రెవ్వరైన నీతో నిట్లు చెప్పిరాయేమి?

భాగు—(ఆశ్చర్యముతో) ఏమి! నీవు రాజపుత్రికాపాణిగ్రహణము చేయలేదా? ఆ ట్లయిన వివాహమునకు గృహాలంకారము చేయించితి నంటివి. ఎవరి వివాహము?

మద—తండ్రీ! ఎఱిఁగి యెఱిఁగి నన్ను మఱల నడుగ నేల? నీ వెవరివివాహము సేయుమని వ్రాసితివో వారివివాహమే.

భాగు—నే నెవరివివాహము చేయుమని వ్రాసితిని?

మద—విషయకు వివాహము చేయవలసిన దని.

భాగు—ఎవరి కిచ్చి వివాహము చేయుమని వ్రాసితిని?

మద—చంద్రహాసునకిచ్చి.

భాగు—(మిక్కిలి యాశ్చర్యముతో) ఎట్టెట్లు! మనవిషయను—చంద్రహాసున కిచ్చి వివాహము సేయుమని నేను నీకు వ్రాసితినా? అది నాజా బగునా? వివాహమైనదా?

మద—(ఆశ్చర్యముతో) అయ్యో! ఏమి యీమాయ? మీచేతులతో మీ రట్లు వ్రాసి యిప్పుడు లేదనుటకు నేను కారణ మూహింపఁజాలకున్నాను. వివాహమైనది. ఇదిగో మీరు వ్రాసినలేఖ?

భాగు—నీ వపార్థము చేసికొని యకార్యముఁ జేసితివి. (అని లేఖ జదువుకొని తనలో) హా! ఏమి? ఇది నాయక్షరము? ఇది నావ్రాతయె? ఈచంద్రహాసవాత కుని విషప్రయోగముజేసి కడతేర్పు మని నేను విస్పష్టముగా వ్రాసియుండ విషయ నితని కిమ్మని యిం దుండుటకుఁ గారణ మేమి! లిఖించునప్పుడు నాహస్తము కంపించి యుండునా? నాహస్తమేమి, కంపించుటేమి? ఉక్కుకంబమువలె నిశ్చలమై యుండు

…ని యది కంపించునా? అప్పుడు నామది చలించియుండునా? నామతియేమి …ంచు టేమి?

క. చలియింపవచ్చు మేరువు,
చలియింపగవచ్చు శీతశైలము, మిన్నున్
జలియింపవచ్చు, నామతి
చలియింపదు చిక్కు లెన్ని సంభవమైనన్. 3

ఒకవేళ మనంబునఁ దోఁచినకల్పన మంతయుఁ దా వ్రాయఁ దలఁచినపద్యము …ఁ బొందుపఱుపలేనిదుష్కవియట్లు, మనోనిర్మితమైనయాకృతిఁ జిత్తరువున లిఖింప …యసమర్థశిల్పియట్లు, నాతలంచినవిషయము నేను లిఖింపలేకపోయితినా? నే నట్టి …సమర్థుఁడనా? నన్ను నేఁ గొనియాడుకొనుట దుర్వినయం బగును గాని మందప్రజ్ఞా …మలినమనస్కులై భావివర్తమానస్థితిపరిజ్ఞానశూన్యులై స్వామికార్యనిర్వహణప్రవీ …యం దసమర్థులై యెందుకుంగొఱగాక యుండెడునధమమంత్రులకంటె వాఁడనా …? కాను. ముమ్మాటికిఁ గాను. ఐన నిట్టిపొరబా టేల రావలయు? ఇది నా …రబాటు గాదు. నామనశ్చాంచల్యము గాదు. నాహస్తకంపనము గాదు. ఈచంద్ర …హాసఘాతకుఁడె మార్గమధ్యమున నేను వ్రాసినజాబు విప్పి చూచి యది తన కపాయ …దముగా నుండుటంజేసి యిట్లు దిద్దియుండవచ్చు. ఏమేమీ! కుంతలరాజ్యభారధురం …ధరుఁడై రాజనీతివిశేషతృణీకృతదేవదానవగురుండై షష్టిహాయనానుభవసంపన్నుఁడై …మండల మంతయు గడగడ వడఁకించి మూర్ధాభిషిక్తులగు కువలయాధీశుల గులాము …గఁ జేసి, యవనీపతి నాచేతికీలుబొమ్మగా నామనస్సే యతనిమనస్సుగా నానోర …తనినోరుగా దిగంతదంతిదంతవిశ్రాంతయశస్కుండనైన నేను నేఁటికాలమున, మొట్ట …వట దిక్కులేక నాయెంగిలికూడుం దిని బ్రతికినయీచంద్రహాసహతకునిచేత నీచిన్ని …గుచేత—నీనిర్భాగ్యునిచేత—నడిమిసిరిచేఁ ద్రుళ్ళిపడుచున్న యీనరపశువుచేత— …వంచింపఁబడుదునా?

తే. గీ. ఏడుసంద్రముల్ గడచినయీఁతగాఁడు
పిల్లకాలువలోఁ బడి చెల్లినట్లు
నింతబ్రతుకు బ్రతికి తుద కితనిచేత
నేను వంచింపఁబడుదు నే దీనుఁడట్లు. 4

మద—తండ్రీ! ఈజాబు నీవు వ్రాసినదేనా?

భాగు—ఆహా! నేను వ్రాసినదే.

మద—అట్లయిన నేను చేసినయకార్య మేమి? చేసికొన్న యపార్థ మేమి?

భాగు—(తనలో) దురాత్ముఁ డైనచంద్రహాసహతకుని వంచనముచేత వివా
హైనది. ప్రాణపీడన మగుటకు మాఱుగా నితనికేఁ బాణిపీడన మయినది. దీనికిం ద
ప్రతిక్రియ గావించెద. అంతవఱకు నే నేవో మాయమాటలు చెప్పి యీవివాహ
కసహ్య మని వీరు తలంపకుండునట్లు నాటకపాత్రమువలె నపారప్రేమ నభినయిం
చంద్రహాసునిం జెఱిచెద.

మద—తండ్రీ! ఇందు నా దోస మేమో చూపవైతివి.

భాగు—కుమార! ఇందు నీదోసము లేదు. ఇది నాదోసమే. ఎట్లంటేని, మ
విషయను జంద్రహాసున కిమ్మని యింద్రదత్తుఁడు నన్ను బహువిధములఁ బ్రార్థించె
చిరమిత్రుల మైనమే మిరువురము ప్రియమార విం దారగించి మద్యపానము జేసితిమి.
సమయమున నా చేతి నిందప్రిదత్తుఁ డీజాబు వ్రాయించెను. అట్లే కాకున్న వరుఁ డెం
గుణవంతుఁ డైనను సంబంధ మెంతశ్లాఘ్య మైనను నేను లేనప్పుడు వివాహము సేయ
మని వ్రాయుదునా? ఒడ లెఱుంగనిశివ ముండునా?

మద—ఐన నేమి! కాలుజాఱి మెత్తనిపానుపుమీఁదఁ బడిన ట్లయినది. చంద్ర
హాసునివంటివరుఁడు వేయిసంవత్సరములు తపస్సుచేసినను మనకు దొరకఁడు. కావు
మన మిందు విచారింపవలసినది లేదు.

భాగు—ఔను! అతఁ డెల్లవిధముల మనవిషయ కపేక్షణీయుఁ డైన వరుఁడు

మద—తండ్రీ! నీయాశీర్వాదముఁ బడయుటకై వధూవరులఁ దోడ్కొని వచ్చె

(నిష్క్రమించును.)

భాగు—(తనలో) ఆహా! ఎంతదుస్థాలము సంప్రాప్త మైనది! ఎవనిపీనుఁగును
నేఁ గన్నులారఁ జూచి సంతసింపఁ దలఁచితినో వాఁడు మదపుటేనుఁగువలె స్వేచ్ఛగా
విహరించుచున్నాఁడు. మీఁదుమిక్కిలి యాదురాత్ముఁడు నాకూఁతు నే వివాహమా
దానికే గాక నాకుఁగూడ మగఁడై యున్నవాఁడు. వీఁడు కుంతలరాజు కంటఁబడు నే
నాయాశ లడుగంటిపోవా?

ఉ. ఆచిఱుపాయ మాచెలువ మాసెఱజాణతనంబు నానయం
బా చిఱునవ్వు లావినయ మాగుణసంపద లావిలాసముల్
జూచినయంతఁ గిమ్మనక క్షోణితలేందుఁ డీఁడు ముద్దుకూఁతునీ
నీచున కీయకున్నె యవనీతల మంతయు వీఁడె యేలఁడే?

ఏమీ! నాఁటిజ్యోతిష్కులమాట నిజమగునా యేమి? అట్లేలయగును! నేను జీవిం
యుండఁగా వీఁడు కుంతలరాజ్య మేలఁగలఁడా? ఓ యాశావిహంగమ!

మ. ఎలమిన్ నాదుమనంబు నీగుణులపై నెక్కించుకొంచున్ మహీ
తల మాకాశము భూనభోంతరముఁ బాతాళంబునుం ద్రిప్పి కుం
తలసామ్రాజ్యము నాకుఁ దక్కనను చున్ ధైర్యంబు గల్గించి కో
ర్కెలు భగ్నంబుగఁ గూలఁ ద్రోయుదువె యారీతిన్ దురిన్ గ్రూరతన్. 6

యాశ! ప్రారంభముల కెల్ల నీవే మూలకారణము.

శా. ఆశాపాశమె దేహజీవులను నెయ్యంబెచ్చ బంధించు నా
యాశానామనదీజలంబుల నరుం డశాంతిమున్ గ్రోలు నా
యాశావర్షముచే మనోరథసుసస్యంబుల్ ప్రవర్ధిల్లు నా
యాశల్ వీడుట గొట్టివారి కయినన్ బ్రాణంబులన్ వీడుటల్. 7

యదృష్ట దేవతా! ఇంతకాలము నన్ననుగ్రహించి యిప్పుడు నీవు నన్ను విడుతువె.

సీ. మంత్రి నయ్యును మహీమండలం బంతయుఁ బాలించితిని సార్వభౌముఁడట్ల
సామంతనరపతుల్ సర్వకాలమ్మున నొల్గిచి నాయిలుగాచు కుక్కలైరి
మధుకైటభారాతిమహిషీలలామంబు శ్రీసతి నాయింటిదాసి యయ్యె
దిగ్దంతిహస్తముల్ స్థిరయశోలతికలు ప్రాఁకుకంబంబులై పరిఢవిల్లె

తే. గీ. పలుకుబడియెంత సుఖమెంత భాగ్యమెంత
విమలయశమెంత యసమానవిభవమెంత
నీయనుగ్రహచంద్రికల్ గాయునాఁడు
నాఁటికృప నిల్వ నాపయి నేఁటికయిన. 8

ఓ ధైర్యలక్ష్మీ!

తే. గీ. పిల్లికికండ నామెయినుండి వెలికివైచి
భయమహాజ్వరమున గుండె వడఁకకుండఁ
గాఁగిలింపుము నన్నొక్కగడియసేపు
పిదప నెంతెంతపనులు సేయుదునో చూడు. 9

కావు కావుమని యేడ్చుపసిపాప లగు మేనల్లురను నిజతీక్ష్ణకరవాలంబున కెరజేయునప్పుడు కంసునిహృదయంబునందును, జనకప్రేరణంబున మాతృసంహారణపరాయణుం డైనప్పుడు భార్గవరాముహృదయంబునందును, మాతృప్రేరణంబున జనకుం డగుదీర్ఘతమునిఁ గాలు సేతులు గట్టి గంగలోఁ బడద్రోయునప్పుడు వానికొడుకుల డెందములయందును, మేనమామ యగుకంసు హింపించునప్పుడు వాసుదేవుని చిత్తంబునందును, కేధైర్య మేయుత్సాహము నెలకొని యుండెనో యాధైర్య మాయుత్సాహము నాహృదయమున

తెలకొని యుండుఁగాక ! ఓహింసా ! ఓక్రోధమా ! ఓమహిషాసురమర్దనీ ! క్రూ
శీలము లగునోభూతములార ! ఓభేతాళుఁడ ! ఓపిశాచములార ! ఓరాక్షసులా
మీ రిప్పుడు న న్నావహించియుండి దయాదాక్షిణ్యములు నాహృదయమునుండి తు
వైచి నాచేత సాహసంబులు జేయింపుఁడు. చంద్రహాసుని సంహరింపవలె. నా
ముపసంహరింపవలె. కాని పాపము విషయ కిట్టియవస్థ కలుగు నని నే నెన్నఁ
దలంపలేదు.

ఉ. మూఁడుదినంబులే న్మగనిపొత్తు ఘటిల్లకమున్నె చిన్నిపూఁ
బోఁడికిఁ దీరఁగాఁ దగినముచ్చట దీరకమున్నె యెంతయుణ్
వేడుకఁ గంకణాలయిన విప్పకమున్నె హారిద్రవస్త్రముల్
వీడకమున్నె బిడ్డ ప్రజ విస్మయమొంద వితంతు వయ్యెడుణ్.

ఆవైధవ్యము చేతులార నేనే తెచ్చిపెట్టుచుంటి నని నామన స్సించుక సంశయిం
చున్నది. మనసా ! సంశయింపకు. మెత్తబడకు. ఈడుజోడు సరిపోయిన దని కూ
టులు గొలిచి మంచిముహూర్తములు పెట్టి సకలజగజ్జననయనాభిరామముగాఁ జేసి
వివాహములలో నెందఱుకన్యకలు వితంతువు లగుటలేదు. అందఱిలో నిది యొకరితె
దుఃఖ మెల్లకాల మొక్కమచ్చున నుండదు. మొదటినాఁటిదుఃఖము రెండవనాఁ డు
ండదు. రెండవనాఁటిదుఃఖము మూఁడవనాఁ డుండదు. కొంతకాల మేఁడ్చి యుడి
యూరకుండును. వయస్సు గడచినకొలఁది చచ్చినచుట్టములు మఱవఁ బడుదురు.

తే. గీ. నేలఁ ద్రవ్వినగోతులం గాలవశత
నాఁడునాఁటికి మెలమెల్లఁ బూడునట్లు
తీవ్రదుఃఖసంజనితమనోవ్రణములు
మానుచుండును గాలక్రమంబుచేత.

మానుఁగాక మానకపోవుఁగాక ! ఆమెనిమిత్తమై నాప్రారంభము మానుకొందునా
భర్తృవియోగదుఃఖమున నీమె మృతినొందు నేమొ. మృతినొందిన నేమి ? ఏదైనరోగము
వచ్చి యీమె యిప్పుడు చచ్చిన నేమి చేయుదును ?

తే. గీ. చంద్రహాసహతకుఁ గూడి సధవ యగుచు
నెల్లకాలంబు నన్ను హింసించుకంటె
విధవ యగు టెంతొ మేలు తద్విరహమునను
మేను దొరఁగిన మిక్కిలి మేలు నాకు.

ఓరీ ! ఎవఁడురా, అక్కడ?

[మందరుఁడు ప్రవేశించి]

మంద—దేవా! ఆజ్ఞాపింపుఁడు.

భాగు—మందర! కాళికాలయరక్షకులైనభీమభైరవులఁ దోడ్కొని రమ్ము. అక్కడఁ గొన్ని పూజలు చేయింపవలయు.

మంద—దేవా! వా రిప్పుడే యీదారిని బోవుచున్నారు. పిలిచికొని వచ్చెద. (అని నిష్క్రమించి భీమభైరవులతో మరలఁ బ్రవేశించి) దేవా! వీరె భీమభైరవులు. నేను పోయి ద్వారమునొద్ద నిలిచెద.

(అని నిష్క్రమించును.)

భీమభైరవులు—దండాలు దేవరా!

భాగు—ఓరీ! భీమ! ఓరీ! భైరవ! అతిరహస్యమైనకార్య మొకటి మీరు చేయవలయు. నామాటలు మీమనస్సులలోఁ బాఁతువడి యుండవలయునే గాని యెన్నటికిని బైకి రాఁగూడదు.

భీముఁడు—దేవరా! చాటుగాఁజంపఁబడినవానిశవమును భూమిలోఁ బూడ్చిపెట్టినట్లు మీమాట మామనస్సులలోఁ బూడ్చిపెట్టుదుము.

భాగు—ఈరాత్రి మీరు ఖడ్గపాణులై కాళికాలయమున నక్కియుండి యెవఁడు దేవికి నమస్కారము చేసి యామె నర్చించునో వాని నచ్చటనె తెగనఱుకవలయు. ఇట్లు చేయుదురేని మీకు లక్షవరహాలధన మిచ్చెద.

భీము—చిత్తము. దేవరా! తప్పక చేసెదను.

భైరవ—లక్షవరాలే! దేవర! నిజముగా లక్షవరా లిచ్చెదరా?

భాగు—సందియ మెందుకురా! నీ కా సొమ్మియ్యకున్న మామదనుం జంపుకొన్నట్లే.

భీముఁడు—భైరవా! అయ్యగారినోటిమాట వరాలమూట. అనుమానము లేదు.

భాగు—ఓరీ! శిరస్సు శరీరమునుండి వేఱగునట్లు నఱుకవలయు. పని సగము సగము చేయరాదు.

భీము—దేవరా! అమ్మవారికి బలియిచ్చుగొఱ్ఱెపోతును నఱికినట్లు నఱికెదను. రేపుప్రొద్దున గుడికిఁ బోయి నాయేటుసొగసు మీరే మెచ్చవలె.

భాగు—సరే! కాని, గుడికి వచ్చినవాఁడు గొప్పవాఁడని తక్కువవాఁడని సంశయింపక సంహరింపవలెనుసుఁడీ!

భైర—దేవరా! అనుమానింపము. మీకొడుకు వచ్చినను సరె. బుఱ్ఱ కొబ్బరిపుచ్చెకవలె పగులఁగొట్టెదము.

భీము—తప్పురా. తప్పు. తప్పు. అలాటిమాట లనకు.

భాగు—ఛీ! త్రాగుబోతులారా! అమంగళములు బలుకకుఁడు.

భైర—దేవరా! బుద్ధి. బుద్ధి. పొరబాటు పొరబాటు.

భాగు—ఓరీ! మీ రింకపొండు. ఓరీ! ఈపని మీరు సేయకున్న ను నీమ... లు బైలుపుచ్చినను మీచర్మ మొలిపించి నెత్తురు ముక్కలు చెక్కలు నాకునట్లు కో... సేయించెద.

భీమ భైరవులు—దేవరా! మీపురిబావ మొఱుఁగమా! అలాగే చేయుదుము.

(అని నిష్క్రమింతురు.)

భాగు—(తనలో) ఈపని వీరు నిర్వర్తించినయెడల లక్షువరహాలు తప్పక ... చ్చెద. కాళికి వేయిగొఱియలను నాయొద్దున్న పోతులను బలియిచ్చెద. జంతువుల నెత్తు... లో నామె కభిషేకము జేసెద.

[అంతట మదనుఁడు చంద్రహాసుని విషయను దోడ్కొని ప్రవేశించును.]

చంద్రహా—కల్యాణీ! తండ్రిని జూడఁబోవునప్పుడు నీ కింతభయ మేల?

మదన—మాయయ్య లోకు లందఱికన్నను మాకును భయపేతువే. మాయయ్య యెద్ద నా కెంతచనవున్నదో యంతభయ మున్నది.

విషయ—మాయన్న మాట నిజము. (తనలో) నాప్రాణేశ్వరునికి విషప్రయోగ... ము చేసి చంపవలసిన దని వ్రాసినమాతండ్రి యిప్పుడీయన కేమియపకారము చేయునో యని మిక్కిలిభయ మగుచున్నది. భగవతీ! కాత్యాయనీ! నీచరణమే శరణము.

భాగు—(తనలో) అదె! నూతనవధూవరులు వచ్చుచున్నారు. అబ్బ! వీ... నెట్లు చూతును? ఎట్లు పీడింతును? అబ్బ! ఈచంద్రహాసహతకుని జూచినతోడనే నుఁగుం జూచినట్లు నా కేవ గలుగుచున్నది. ఈతనిదర్శనము నా కసహ్యముగా నున్న ది. శరీర మాపాదమస్తకము నగ్ని సోకినట్లు మండుచున్నది. వీఁడు నాపాలిఁటి య ముఁడై నాచేత భూలోకనరక మనుభవింపఁ జేయుచున్నవాఁడు. అయినను నీయు... యు దిగ్రమింగి నిస్తరంగసముద్రముకరతె నే నగుపడవలెను.

మదను—తండ్రీ! వీరె వధూవరులు వచ్చియున్నవారు.

భాగు—కుమారా! చూచుచున్నాను. ఆనందాతిశయమునఁ బలుకలేకున్నాను.

చంద్ర—మామా! (అని యభివాదము చేయుచున్నాఁడు.)

భాగు—(తనలో) శీఘ్రమేవ మరణప్రాప్తిరస్తు. (ప్రకాశముగ) ఈప్సితార్థసి రస్తు!

విష—తండ్రీ! నమస్కారము.

భాగు—(తనలో) శీఘ్రమేవ వైధవ్యప్రాప్తిరస్తు? (ప్రకాశముగ) కల్యాణమస్తు!

చంద్ర—మహాత్మ! భాగురాయణ! నీసంకల్పము ప్రకారము కల్యాణమే చే రినది. జగత్కల్యాణసంధాయకుఁడైన పరమేశ్వరుని యనుగ్రహమున్న పక్షమున నే సం ల్పము సిద్ధింపదు!

భాగు—వత్స! ఆవిషయ మటుండనిమ్ము. వివాహితుఁడైన పురుషుఁడు కాళికి మస్కరించుట మావంశసాంప్రదాయము. కావున నీ వీసాయంకాలము కాళికాలయమున కేగి యాదేవి కభివాదము చేసిరమ్ము! దాన నీకు నిరంతరాభ్యుదయంబులు చిరాయు రామయంబులునగు. నాకు మదనుఁడొకకన్ను, చంద్రహాసుఁడొకకన్ను. రెండు న్నులుఁ జల్లఁగా నుండుటే నాకోరిక.

చంద్ర—అట్లే చేసెద. జగత్కుటుంబినీసేవ కుటుంబవృద్ధికరము.

భాగు—ఇంక నే నభ్యంతరమందిరమున కరిగెద. అమ్మాయి! నన్ను మీయ మ్మకడకుఁ దీసికొనిపొమ్ము.

విషయ—అయ్యా! ఇదె వచ్చుచున్నాను. (తనలో) ఈకాళికాభివాద మేమి మాయగునో యని భయము గలుగుచున్నది.

(అని విషయయును భాగురాయణుఁడును నిష్క్రమించుచున్నారు.)

చంద్ర—మదన! సాయంకాల మైనది. చూడు.—

ఉ. కాలభుజంగవక్త్రమును గప్పులకై వడిఁ జొచ్చి యీజగ
జ్జాలమునం జరాచరపదార్థము లన్నియు ముందువెన్క ని
ర్మూలము నొందు నిప్పుడు సరోరుహబాంధవుఁ డంతు వచ్చుటం
గూలు నతండు మృత్యువునకుం ఘను లల్పులు తుల్యులే గదా!

మద—చూచుచున్నాను. ప్రకృతియందలి వైచిత్ర్యముఁ గనిపెట్టితివా!

మ. సహజంబైనగుణంబె యంత్యమున విస్పష్టంబు గాఁగక మహా
మహులం డైనను దోఁచునంట కిపుడీమార్తాండుఁడే సాక్షి సూ
యహరారంభము వేళఁ గన్పడినయాయారుణ్యమే వీనియం
దహహా! గన్పడుచున్న దీచరమసంధ్యాకాలమం దేనియున్

చంద్ర—

తే. గీ. రాగమునయుండె యీతండు ప్రభవ మొందె
రాగమునె యీతండు మారణము నొందు
నట్టిచండగభస్తిని హంస యంచుఁ
బలుకు టిది పక్షపాతంబు పక్క గాదె.

మద—తే. గీ. అస్తమానోదయములఁ బ్రత్యహమునందు
నంతుమంతునిఁ దెలియఁగల్ల నరసి చూడ
జంతుసంతతికి మరణానంతరమున
జన్మ మగుచుండు నని తోఁచు స్వాంతమందు.

చంద్రి—మదన! సాయంకాలమైనదిగనుక నేనింక దేవీసమారాధనమునకరిగెద.

మద—క్షణకాల ముండుము. రాజదర్శనము జేసిపోవచ్చును.

చంద్రి—చంద్రోదయ మగునంతదాఁక వేచియుండిన నాలస్యముగాదా ?

[అప్పుడు గాలవుఁ డను బ్రాహ్మణుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మద—రాజపురోహితుఁడును సాంగవేదాధ్యయన సంపన్నుఁడు నగు గాలవు డేలొకో యిటు వచ్చుచున్నాఁడు.

గాలవు—(తనలో)ఇతఁడు జామాత యగు నేని మామహారాజు నిజముగాఁ జరితార్థుఁ డగును. కాని నూతనవధూపరిరంభణప్రీతుఁ డైన యీతఁడింతత్వరలో నస్మత్కాంతాసక్తుఁ డగునా ? ఎట్లయినం బ్రయత్నము కార్యము గదా !

చంద్ర—ఈతని మొగమున బ్రహ్మతేజ ముట్టిపడుచున్నది.

ఇద్దఱు—పుంభావ మొందిన నిగమచతుష్టయమునకు నమస్కరించుచున్నాము. ఈపీఠముమీఁద నాసీనులుగండు.

గాలవు—అభ్యుదయమస్తు! (అని కూర్చుండును.)

మద—మహాత్మా ! మీ రిందు విజయముచేయుటకుఁ గారణమేమి ?

గాలవ—మహారాజుగారు చంద్రహాసునిఁ దమసన్నిధికిఁ దోడ్కొని రమ్మని సెలవిచ్చిరి.

చంద్రి—అనుగ్రహింపఁబడితిని. కాని, నే నిప్పుడు కాళికాలయమున కరుగ వలయును.

గాల—రాజదర్శనానంతరమున నచ్చటి కరుగవచ్చును.

చంద్ర—అప్పటికి మిక్కిలిప్రొద్దు పోవును. మదన ! ఏమిచేయుదము ?

మదను—అయ్యా ! నీకు మారుగాఁ గాళికాలయమున కరిగి నేను దేవికి నమస్కరించి వచ్చెద. రాజాజ్ఞ యవిలంఘనీయము గావున నీవు తద్దర్శనార్థ మరుగుము.

గాల—అట్లు చేయుట సముచితము.

చంద్ర—మీతండ్రిగా రీపనియందు నన్నే నియోగించిరి. నీవరుగుటయు క్షమా

మద—ఈపని నొకరు చేసినను దోషము లేదు. నీవు పొమ్ము.

చంద్రి—మంచిది. (అందఱు నిష్క్రమింతురు.)

రెండవరంగము.

భాగురాయణమందిరము.

[అంతట భాగురాయణుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

భాగు—(తనలో)

తే. గీ. విద్దెములు చేసి పసిబిడ్డ విసుగు లేక
పడుచు లేచుచు నడక నేర్చెడుతెఱంగున
నరుఁడు పెక్కుతడవలఁ బన్నములు పడియు
యత్నములు చేసి కృతకృత్యుఁ డగుట హితము. 17

అందుచేత నే చంద్రహాసుఁడు తొలుదొల్త హంతలచేత విడువఁబడినను పిదప విషప్రయోగఖండము గడచి విషయాపాణిగ్రహణధన్యుఁ డైనను వానికి మృత్యువై నే నీప్రయత్నము చేయుచుంటిని. నే నొక్క పొరపాటు చేసితిని. చందనావతినుండి వీఁడు కుంతలమునకు వచ్చునప్పుడు మార్గమధ్యమున నామనుష్యులచేత వీనిం జంపించవలసినది. అయిన నిప్పు డేమాయె ?

క. నామానస మనిమొడిపెను
పాములపెట్టె గలుగ నుపాయములనుబల్
పాములకును గోర యున్నదె
యామూర్ఖునిఁ జంపలేవె యాసర్పంబుల్. 18

ఈబాలికుఁడు కడతేఱినయెడలఁ జందనావతియట్లు కుంతలంబును నాయధీనంబగు.

[అప్పు డొక సేవకుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

సేవకుఁడు—దేవా ! జయముజయము.

భాగు—ఓరీ ! వసంతక! చందనావతినుండి యెప్పుడు వచ్చితివి? అచటివృత్తాంతము లేమి ?

వసంత—దేవ ! ఏమిచెప్పుదును. మీరుచందనావతి విడచినతోడనే కట్లు విప్పుకొన్న వేఁటకుక్కలవలెఁ బురజనులు చుట్టుప్రక్కల నున్నపల్లియలజనంబులఁ దోడుచేసికొని స్వల్పవిజయమదోన్మత్తుఁ డైనయుగ్రసేనునిబట్టి చంపి యింద్రదత్తునిఁ జెఱవిడిపించిరి. బంధవిముక్తుఁ డైనయింద్రదత్తుఁడు దేవరవారిపాదముల కేలికకు విన్నవింప నొకటి రెండుదినములలో నిటవచ్చునఁట.

భాగు—(ఆశ్చర్యముతో) ఏమీ! ప్రజలు తిరుగఁబడిరా? మహావీరుఁడైనయు
గ్రసేనుని సంహరించిరా? ఇంద్రదత్తునకు బంధమోక్షణ మయ్యెనా? నేను లేకపోవు
టచేఁ గట్టతెగినచెఱువులోనినీళ్ళవలెఁ బ్రజలు విజృంభించిరి కాఁబోలు! అహా! ప్రజా
శక్తిముందర రాజబలము నిలువఁ జాలదు.

తే. గీ. గాలి కెగిరిపోయెడు వట్టిగడ్డిపోఁచ
లెల్ల వెంటి యై మత్తగజేంద్రు నయినఁ
గట్టఁగలయట్లుఁ బ్రజలెల్లఁ గలిసి రేని
ప్రబల రాట్శక్తి నైనఁ దిరస్కరింత్రు.

హా! యుగ్రసేన! నాకతమున నీకెంతదురవస్థ సంభవించినది? ఈతనిచావును నో విధముగా మేలె! వివశు పరాధీనులైనందుల కితఁడు బ్రతికియుండెనా నాపైఁ దప్పక పలుకును. ఇతనిసహాయ మపేక్షణీయమేగాని దానివలనసర మైనప్పు డుపాయాంతర ముండదా? ఇంద్రదత్తుఁడు రాజుతో నాపై నేరములు చెప్పునా? సరి! వీఁడా రాజదృష్టిలో నన్నల్పునిజేయువాఁడు! సరి! వసంతక! నీ విఁకపొమ్ము.

వసంత—చిత్తము దేవా!

(అని నిష్క్రమించును.)

భాగు—(తనలో) చంద్రహాసుఁడు గృహమందు లేఁడు. తప్పక యమాలయమునకే యరిగి యుండును. కాదు కాదు. యమాలయమున కరిగి యుండును. భీమభైరవు లీపాటికి వాని నంతకాలయమున కతిథిం జేసియుందురు.

[అంతట భీమభైరవులు ప్రవేశించుచున్నారు.]

ఇద్దరు—దేవా! జయము. జయము.

భాగు—కృతకృత్యులై వచ్చిరా లేదా?

భీముఁడు—మీయాజ్ఞ యెన్నఁడైన మోఘ మైనదా!

భైరవు—దేవరా! గొఱ్ఱెపోతును నఱికినట్లు నఱికినాము.

భాగు—(సంతోషముతో) నిశ్చయమేనా! నిశ్చయమేనా? దొంగముండకొడుకులు మీరు. కడుపుకక్కురితిచేత నించుక లంచము పుచ్చుకొని విడిచిరా?

భీము—లేదు. దేవరా! లేదు. ఏలినవారిపాదములతోడు. అతఁడెవరో చీఁకటిచాటున మేము చూడలేదు. అమ్మవారికి దండము పెట్టుటకు నేల సాగిలపడఁగానే యంతకుమున్నె గంబములచాటున నక్కియున్న మేము చివాలునఁ బోయి నఱికితిమి. చూడు దేవరా! మాబట్టలమీఁద నెత్తురు.

భాగు—(చూచి) బాగు! భీమ! బాగు మేలు భైరవా! మేలు; మీరు

నామిత్రులు. మీరు నాప్రాణమిత్రులు. మీఋణము దీర్చుకొనఁజాలను. చచ్చునప్పుడు వాఁడేమైనఁ బలికినాఁడా?

భీమ—మాట లేదు. మంతిలేదు దేవరా! పడుకున్నవాఁడు పడుకున్నట్టె కడతేఱెను.

భాగు—శహబాస్! భీమ! శహబాస్! లక్షవరహాలు గాక మీకిరువురకుఁ జెఱియొకగ్రామ మిచ్చెదను. రేపుదయము వచ్చి నన్ను జూడుఁడు.

భైర—దేవరా! కల్లునీళ్ళకీరాత్రి డబ్బులేదు.

భాగు—ఇదిగో! చెఱియొకవరహా యిచ్చుచున్నాను. పట్టుకపొండు.

ఇద్దఱు—చిత్తము దేవరా!

(అని నిష్క్రమింతురు.)

భాగు—(తనలో)

తే. గీ. ఇపుడు శాంతంబు నెలకొనె హృదయమందు
నిపుడు నాదుకోరిక ఫలియింపఁ గలిగె
నిపుడు నిష్కంటకంబయ్యె నీధరిత్రి
యిపుడు హృదయశల్యం బూడి యిలఁ బడియె.

అమ్మయ్య! ఇంతకాలమున కిప్పుడు స్వేచ్ఛగా నూపిరి పుచ్చుకొంటిని. ఇప్పటికి హృదయమునుండి మహాభారము దింపుకొనఁగల్గితిని. నేఁటికి వీనినెత్తురు కంటఁ జూచుభాగ్యము గల్గినది. "అన్నియు రాజచిహ్నములె" (యను మొదటియంకములోని పద్యము నిండాగర్భముగాఁజదివి) ఆజ్యోతిష్యు లిప్పు డెక్కడున్నారో? చంద్రహాసుఁడు పరలోకమును బాలించునని వారు తమమాటల కిప్పుడర్థము చెప్పుచుందురు గాఁబోలు! గ్రహచారములను మార్పఁగలిగినట్టియు బ్రహ్మవ్రాత దుడిచి వేయఁగలిగినట్టియు భాగురాయణమహామంత్రిప్రజ్ఞ వారెఱుఁగరు. ఓకుంతలరాజ్యలక్ష్మి! నీ విప్పు డెందరిదానవు? నీ కిష్టము లేకపోయినను నీకీల్జడఁబట్టి యీడ్చి నిన్ను మామదనునికౌఁగిటిలో బాఱవైచితినిసుమీ! వృద్ధరాజు రేపో నేఁడో చావకమానఁడు. కాలవశమున నతఁడు వేగము కడతేఱకున్న నెఱబొమ్మవోలె గద్దెయెక్కి దిగని యీముసలికొండ్రముచ్చును విషప్రయోగము చేతఁ గడతేర్చెద. ఇంక నాలస్యము చేయరాదు. పాపము! విషయమొగము నే నెట్లుచూతును! అది నాపయిఁబడి యేడ్చినప్పుడు నే నేమని యూరడింతును? దానితోఁ గలిసి నేనును నేడ్చెదను. చంద్రహాసఘాతకుని గూడఁబట్టి దాని కీయవస్థ ప్రాప్తించినది. మాలిన్యసంపర్కము గలబంగారము నైనను దగ్ధము కావలసినదే గదా! పాలతోఁ బాత్ర కాఁగవలయును. వడ్లతోఁ దట్టు రొండవలయును. కావున నీవిషయము విచారింపఁ గూడదు.

[తెరలోఁ గలకలము]

భాగు—(ఆలకించి) ఓరీ! యెవఁడురా యక్కడ. ఆకలకల మేమో తెలి కొనిరా?

[మందరుఁడు ప్రవేశించి]

మంద—దేవా! తెలిసికొని వచ్చితి. చంద్రహాసకుమారుఁడు మహారాజుగారి ప ట్టపుటేనుఁగుపై నెక్కి యూరేగుచు నిట వచ్చుచున్నాఁడు.

భాగు—(ఆశ్చర్యముతో) చంద్రహాసకుమారుఁడా! ఓరిమూర్ఖుఁడా! నీవు త్రా గితివా? పిశాచము సోకినదా? ఒడలెఱుఁగక ప్రేలుచున్నాఁడు.

మంద—(తెల్లబోయి) మహాప్రభూ! నేను సత్యమే తెలియఁజేసికొన్నాను.

భాగు—ఏనుఁగు నెక్కి వచ్చుచున్నాఁడా; పీనుఁగు నెక్కి వచ్చుచున్నాఁడా ఏనుఁగుమీఁదఁగాదు. చంద్రహాసుఁడు యమునిదొనుబోతుమీఁద నెక్కినాఁడనుము.

మంద—దేవరవారిమాటలు నా కర్థము గాకున్నవి.

భాగు—చంద్రహాసుఁడు దయ్యమై వచ్చినాఁడా? భూతమై వచ్చినాఁడా?

మంద—(తనలో) ఏమిది! యీయన యవ్యక్తముగా మాటాడుచున్నాఁడు మద్యపానము జేసియుండునా? (ప్రకాశముగ) దేవా! ఆయన నిజముగా నిట వచ్చు చున్నాడు. అదిగో! ఏనుఁగు దిగినాఁడు.

భాగు—(తనలో) ఏమియీయాశ్చర్యము! ఇపుడే వానిని జంపితి మని హంతలు చెప్పిరి. చచ్చినవారు పిశాచము లగుట కలదుగాని యింతత్వరలోనే పిశాచరూపము దాల్తురా? అయినను బిశాచములు నడిరేయిఁ దిరుగులాడునుగాని జాము రాత్రి గాకము నుపే యేనుఁగు నెక్కి రైలుదేఱునా?

తే. గీ. చంద్రహాసహతకుఁడు పిశాచమైన
నుగ్రతరము లౌ మారణహోమములను
మాంత్రికులచేతఁ జేయించి మద్గృహంబు
నిష్పిశాచంబు జేసెద నిముసమందు.

(అంతటఁ జంద్రహాసుఁడు ప్రవేశించుచున్నాఁడు.

భాగు—(చూచి) హా! యేమిది! వీఁడు నిజముగాఁ జంద్రహాసుఁడే. దురా త్ములైనభీరుభైరవులచేత నేను వంచింపఁబడితిని. దేవీసమారాధనమునకై కాళికాలయ మున కరిగినమందభాగ్యు నెవ్వరినో వారు నఱికియుందురు. హా! ఎంతకష్టము! నరహ త్య యైనది గాని మనోరథసిద్ధి కాలేదు. దైవము వీనిపట్ల సంపూర్ణముగా నున్నాఁడు.

చంద్ర—మహాత్మ! భాగురాయణ! నమస్కారము.

శా. నీయారంభము దైవయోగమహిమన్ నేఁడే తుదిం దాఁకెడన్
నీయాదేశముచేత వచ్చి మొదలన్ నీకూఁతుఁ జేపట్టితిన్
నాయందున్ గరుణించి కుంతలమహీనాథుండు కన్యామణిన్
స్వాయత్తంబగురాజ్యమున్ స్వయముగా నాకిచ్చె నిశ్చింతతోన్

భాగు—ఏమీ! కుంతలేంద్రుఁడు చంపకమాలను, రాజ్యమును నీ కిచ్చివైచెనా?

చంద్రి—నీయాశీర్వచనప్రభావమున నట్లే జరిగినది.

భాగు—(తనలో) హాతోస్మి హాతోస్మి. హా! యెంతపని జరిగినది! ఈదురాత్ముని యందు మామదనునికంటె నేమిగుణము లున్నవని రాజు కన్యకను, రాజ్యమును, వీనికి సమర్పించెను? ఛీ! రాజు బుద్ధిహీనవాఁడు. లక్ష్మి మతిలేనిది. గ్రుడ్డిముండ. ఈ చంద్రహాసహతకుఁడు రాజా? నేను వానికడ మంత్రినా? హేయవస్తువల్లె వీనిమొగము నాకు వమనహేతు వగుచున్నది. (ప్రకాశముగ) కుమార! సంతోషము. సంతోషము. కాని నీవు దేవాలయమున కేల యరుగలేదు. ఇప్పుడు పోదువా?

చంద్ర—మహాత్మ! మీయాజ్ఞోల్లంఘనము జేసినందులకు క్షమింపవలయును. మహారాజవసరముగా రమ్మని గాలవునిచే నాహ్వానము సేయుటచే నే నటుపోవలసివచ్చెను. నాబదులు మదనుఁడు దేవీసమారాధననిమిత్తము ఆలయమున కరిగెను.

భాగు—(తెల్లఁబోయి) ఏమీ! మదనుఁడే వెళ్ళెనా? మదనుఁడె? మదనుఁడె! నిశ్చయముగా మదనుఁడె! అతఁ డింకను రాలేదు. నేను బోయి యరసెద. నీవు లోపలికిఁ బొమ్ము.

చంద్ర—పరిచారకులను బంపి యతనిజాడ లరయవచ్చును. పెద్దలు మీ రేల శ్రమపడవలెను?

భాగు—కాదు కాదు. నావెంట నెవ్వరు రావలదు. నే నొక్కఁడనే పోయి దేవికి నమస్కరించి మదనుం దోడ్కొని వచ్చెద. (అందఱు నిష్క్రమించుచున్నారు.)

మూఁడవరంగము.

కాళికాలయము.

చచ్చిపడియున్న మదనుఁడు; భాగురాయణుఁడుఁ బ్రవేశించుచున్నారు.

భాగు—(కుమారునిశవముఁ జూచి) హా! కుమార! హా! అలోకసామాన్యరూపవిశేషనిర్జితమదన! హా! సకలసద్గుణరాశి! హా! అఖిలవిద్యాపారంగత! అన్నా! దురాశాగ్రస్తుఁడనై చేతులార నిన్ను జంపుకొంటిని. హా! ఎంతకష్టము. నీవంటి సుగుణాఢ్యుఁడు ప్రపంచమునఁ గలుగు టరిది. హా! మదన! కుంతలసామ్రాజ్యము నీ

దేశచ్ఛత్రముగాఁ బరిపాలింతు ననుకొంటి. రాజనందన యగు చంపమాలిక నీకు సహధర్మచారిణి యై యుండు ననుకొంటి. సామంతమహీనాథులు నిజకిరీటమాణిక్యదీధితుల నీ చరణరాజీవములకు నీరాజనం బొసంగఁ గనుపండువుగాఁ జూడవలె ననుకొంటి. నా కోరిక లన్నియు భగ్నము లైనవిరా తండ్రీ!

తే. గీ. అర్థమును గూర్చువాఁడ గోటానకోట్లు
పేటికల నీడ నున్నవి పెద్దమణులు
మేడలును బూవుఁదోఁటలు మిద్దెలున్న
ననుభవింపక పోయితే యవిరుమార!

ఇట్టికుమారరత్నము నా కేలదక్కు.

సీ. పరకాంతఁ దల్లిగా భావించు నిష్ఠముఁ డెవఁడన్న నిన్నె మున్నెన్నవలదు
సమలోష్ఠరజతకాంచనఁ దైవనిస్పృహుం డెవఁడన్న నిన్నె మున్నెన్నవలయు
నిత్యసత్యవ్రతనిరతుఁడౌ మహనీయుఁ డెవఁడన్న నిన్నె మున్నెన్నవలయు
మానినీపర్యాయమన్మథుం డగుధన్యుఁ డెవఁడన్న నిన్నె మున్నెన్నవలయుఁ

తే. గీ. చిన్నయన్న వయస్సునఁ జిన్నవయ్యు
నెల్లగుణములఁ బెద్దవై యొసఁగు నిన్ను
జెనటి నై చంపుకొంటిని జేతులార
నర్వి నావంటి మందభాగ్యుండు గలఁడె.

తండ్రీ! నిన్ను గుంతలసామ్రాజ్యపట్టభద్రునిం జేయఁదలఁచి

మ. అనృతంబు ల్వచియించినాఁడ నరహత్యల్ చేసినాఁడన్ జగ
జ్జనహింసల్ పొనరించినాఁడ మఱి రాజద్రోహముల్ సల్పినాఁ
డను నేఁ జేయని పాతకంబు లిఁక నుండంజాల నీధారుణిన్
గొనకుం ద్రోవమె గాని యొండొకటి నాకుం దక్కెనే యీకృషిన్. 25

దైవబలమే బలమనియు మానవయత్నము నిష్ప్రయోజన మనియు నిప్పుడు తెలిసినది.

ఉ. అనలము కాల్వ దాటని, మహాంబుధి ముగ్గఁడు వాఁడు, శస్త్రమా
తనిఁ గదిత నేయఁ జాల, దమృతం బగు ఘోరవిషంబు, దైవ మే
తనియెడ నిల్చునో యరయ దైవబలంబె బలంబుగాని యో
ర్వనికి నిరర్థిపౌరుషము! వ్యర్థము వ్యర్థము వ్యర్థ మిద్ధరన్. 26

తే. గీ. పౌరుషం బెంచ బంగారుపళ్ళెరంబు
కూడ దైవసహాయంబు గోడనుమ్మ;

పదియునాఱ్వన్నె బాఱువాపశ్చైమైన
గోడకోరుపు లేకున్నఁ గూలిపడదె. 27

తనకావించిన కార్యము సఫలమైనంత కాలము నరుఁడు తనయంత కార్యసాధకుఁడు ప్రజ్ఞావంతుఁడు ముజ్జగంబుల లేఁడని కట్టువిగి కార్యసిద్ధికై రహస్యంబున బహుపాతకంబులు చేయునుగాని,

తే. గీ. ఎంతచాటుగాఁ జేసినయేనిఁదుదకుఁ
బాపకర్మ మెన్నఁడో బయల్పడక పోదు;
అటకపై నైనఁ దూములో నైనఁ జచ్చి
నట్టిజంతువు కడు గొలు గొట్టకున్నె. 28

హా! మదన! మదన! నీవు లేనిసంసారము నిస్సారము. నీవు లేనిప్రపంచము మహారణ్యము. నీవు లేనిగృహము శ్మశానము. నీనిరుపమానసౌందర్యసందర్శనము జేయనియీకన్నులు కన్నులా? కుమారా! నాకు నీతోడిదేలోకము. ఇదే నేను నీతోడ వచ్చుచున్నాఁడను. ఓప్రాణమా! జీర్ణగేహము వదలిపోఁజాలని పేదమానిసియట్లు, ధనరాసి విడువఁజాలక యుండెడిలోభియట్లు, నీ వీపాడుదేహము నంటిపెట్టుకొని యుండకుము. మదనుఁడు నిన్ను మించినప్రాణము. ఈదేహమును విడువుము. నాకు నరకభయము లేదు. యమభయము లేదు. ఏలయన దురాత్ముఁడైనచంద్రహాసహాతకుఁడే నాపాలిఁటియముఁడు. వాఁడు పాలించుదేశమే నరకలోకము. ఈనరకలోకమున నుండుటకంటె నానరకలోకమున నుండుట నాకు సౌఖ్యకరము. చంద్రహాసహాతకునినీముఁగుఁ జూడనియీకన్ను లేల?

(అని కత్తితోఁ గన్నులు పొడుచుకొనును.)

చంద్రహాసహాతకునిమరణవార్త వినని యీశ్రవణములేల? చంద్రహాసహాతకునిఁ జంపుట కుపాయముఁ బన్నఁజాలనియీమనస్సేల? ఈశరస్సేల? ఓఘటమా! నీకు భిన్నమైపోవుకాలము వచ్చినది హా! హా! చంద్రహాసహాతకుని జంపకుండ నేను ముందు జావవలసినయోగము పట్టినదిగదా! ఓకాళీ! ఓభైరవీ!

మ. నిను నాపాలిటికల్పవృక్షమనుచుఁ జింతామణీరత్నమం
చును నన్నో మెను కామధేనువె యటంచుఁ నమ్మి సద్భక్తితో
నిను మెచ్చింపఁగఁ గానుకల్ బలులు మున్నీకిచ్చి యుంటింగదా
నను నీరీతిని నాశనంబొనరుపన్ న్యాయంబె కాత్యాయనీ! 29

ఛీ! దుర్దేవతారాధన మకార్యము. ఈపాడు దేవతలతో నాకింకఁబనియేమి?

ఈయవస్థలో నాకు మహోపకారము చేయఁగలదేవత యొకర్తె యున్నది. దానినే యాశ్రయించెద. భాగురాయణ చరిత్రాదృశ్యప్రబంధమం దిదె కడపటియంకము. తెరపడవలసిన యవసరము వచ్చినది.

తే. గీ. దుర్జయాశాకళత్రవివర్జితునక
దృష్టదేవతానుగ్రహభ్రష్టునకును
మృత్యువా! నీవె మిగిలినమిత్రి వింక
కౌఁగిలింపుము యిటు వచ్చి కరుణ నన్ను. ౬౦

(అనిపొడుచుకొని చచ్చుచున్నాఁడు.)

ఇది పంచమాంకము.

సర్వము సమాప్తము.

సవరణ. 77 పుట. 7 పంక్తి ‘మనకమితమిత్రుఁ’ ‘మనకమిత్రుఁ’